IslamHouse.com
مركز أصول
Osoul Center
www.osoulcenter.com
Rabwah

مختارات من السنة
مع تراجم الرواة والفوائد العلمية لثمانين حديثا

# 80 హదీసుల వివరణ మరియు హదీసు ఉల్లేఖకుల క్లుప్త పరిచయం



Telugu
تلغـــو

మూలం
డాక్టర్ ముహమ్మద్ ముర్తజా బిన్ ఆయేష్ ముహమ్మద్

అనువాదం
మొహమ్మద్ అసదుల్లా ఉమరి

పునర్విచారకులు
ముహమ్మద్ సాబిర్ , ముహమ్మద్ యూసుఫ్ పాషా

# مختارات من السنة

## مع تراجم الرواة والفوائد العلمية

## لثمانين حديثا


تأليف

الدكتور/ محمد مرتضى بن عائش

ترجمة

أسد الله محمد أمان الله


తెలుగు

Telugu

تلغو

ح جمعية الدعوة والإرشاد وتوعية الجاليات بالربوة ، ١٤٤٣ هـ

**فهرسة مكتبة الملك فهد الوطنية أثناء النشر**

عائش ، محمد مرتضى

مختارات من السنة مع تراجم الرواة والفوائد العلمية لثمانين حديثا باللغة التلغو. / محمد مرتضى عائش .- الرياض ، ١٤٤٣هـ

٨٤ ص، ١٤ سم x ٢١ سم

ردمك : ٩-٠٥-٨٣٦٦-٦٠٣-٩٧٨

١- الحديث الصحيح    ٢- الحديث - تراجم الرواة    أ.العنوان

**ديوي ٢٣٥    ١٤٤٣/٦٣٦٧**

**رقم الايداع: ١٤٤٣/٦٣٦٧**

**ردمك : ٩-٠٥-٨٣٦٦-٦٠٣-٩٧٨**

Osoul Center
www.osoulcenter.com

This book has been conceived, prepared and designed by the Usool International Centre. All photos used in the book belong to the Usool Centre. The Centre hereby permits all Sunni Muslims to reprint and publish the book in any method and format on condition that 1) acknowledgement of the Usool Centre is clearly stated on all editions; and 2) no alteration or amendment of the text is introduced without reference to the Usool Centre. In the case of reprinting this book, the Centre strongly recommends maintaining high quality.

+966 11 445 4900
+966 11 497 0126
P.O.BOX 29465 Riyadh 11457
osoul@rabwah.com
www.osoulcenter.com

بسم الله الرحمن الرحيم

# విషయ సూచిక



| | | |
|---|---|---|
| 1 | ఏక దైవారాధన స్వర్గానికి మౌలికమైన అర్హత. | 9 |
| 2 | సూరా బఖర చివరి రెండు ఆయతుల ప్రత్యేకత. | 10 |
| 3 | ప్రవక్త బోధనలను ఇతరులకు చేరవేసే వారి ప్రతిఫలం | 11 |
| 4 | "అల్లాహ్ మరియు ఫలానా వ్యక్తి - అల్లాహ్ ఆ తరువాత ఫలానా వ్యక్తి " మధ్య వ్యత్యాసం. | 12 |
| 5 | మనకు తెలియని కీడు నుండి శరణు – మనకు కలిగే అవకాశముండి మనకు తెలియని కీడు నుండి శరణు. | 12 |
| 6 | ప్రతిచిన్న విషయానికీ శాపనార్థాలు పెట్టె వారికి ఆ ఉన్నత స్థానం దొరకదు. | 13 |
| 7 | ఉన్నతమైన శీలవంతునికి దొరికే ప్రతిఫలం. | 14 |
| 8 | అతి అనర్థానికి దారి తీస్తుంది. | 15 |
| 9 | భోజనాంతరం ఈ దుఆ కూడా చదవవచ్చు. | 16 |
| 10 | దైవదూతలు మరియు అల్లాహ్ యొక్క దాసులకోసం ఎంచుకోబడ్డ అత్యుత్తమ వాఖ్యం. | 17 |
| 11 | వేరెవరో చెప్పిన మాటలను ప్రవక్త (స) వారు చెప్పినట్టుగా ఆపాదించడం . | 18 |
| 12 | ఇహపరలోకాల సాఫల్యతకు దుఆ. | 18 |
| 13 | ఈ భూమిపై అత్యంత ప్రియమైన ప్రాంతాలు మరియు ద్వేషించదగ్గ ప్రాంతాలు. | 19 |
| 14 | ప్రమాదకర వ్యాధుల నుండి శరణు వేడుకోవడం. | 20 |
| 15 | అరఫా రోజు ఉపవాసం యొక్క ప్రత్యేకత. | 21 |
| 16 | శుక్రవారపు రోజును ప్రత్యేకించుకుని ఉపవాసం ఉండకూడదు. | 22 |

| | | |
|---|---|---|
| 17 | బాధితుడు చేసే శాపనార్థం రద్దు చేయబడదు. | 23 |
| 18 | వీటిని సమాధులుగా మార్చకూడదు. | 24 |
| 19 | జీవుల బొమ్మల చిత్రీకరణ. | 25 |
| 20 | ఇవి చేయండి, స్వర్గానికి అర్హులు కండి. | 26 |
| 21 | అత్యుత్తమమైన స్తుతి మరియు అల్లాహ్ యొక్క స్వాభిమానం. | 26 |
| 22 | ఈ రెండు పరిస్థితులలో జోక్యం చేసుకోకూడదు. | 27 |
| 23 | ఈ మూడు లక్షణాలు అలాహ్'కు ప్రియమైనవి. | 28 |
| 24 | సూరా ముల్క్ యొక్క ప్రాధాన్యత. | 29 |
| 25 | ఇదొక్కటే మనలో ఇస్లాంను సజీవంగా ఉంచుతుంది. | 30 |
| 26 | రెండు నమాజులను కలిపి చదవడం. | 31 |
| 27 | జనులను సంతుష్ఠ పరచడానికి అల్లాహ్'ను ఆగ్రహం కలిగించడం. | 31 |
| 28 | అనుకోకుండా ఏమైనా చెడు జరిగితే దాని వెనువెంటనే మంచి పని చేయాలి. | 32 |
| 29 | రుకూ మరియు సజ్దాలో ఈ దుఆ కూడా చదవవచ్చు. | 33 |
| 30 | మస్జిద్ వైపు పయనం అనగా స్వర్గం వైపు పయనం. | 33 |
| 31 | తోటి ముస్లిము తన లావాదేవీ రద్దు కోరుకుంటుంటే సహకరించాలి. | 34 |
| 32 | తూకం వేసేటప్పుడు కుంచెం కొసరు కూడా వేయాలి. | 34 |
| 33 | ఒక విశ్వాసి మరో విశ్వాసి యొక్క పునాది రాయి వంటివాడు. | 35 |
| 34 | విపత్కర పరిస్థితులవైపు నెట్టివేసే పరిస్థితుల నుండి దూరంగా ఉండాలి. | 36 |
| 35 | సమావేశం అయిన తరువాత చదవవలసిన దుఆ. | 37 |

| | | |
|---|---|---|
| 36 | ఒక విశ్వాసి అవిశ్వాసికి అలాగే ఒక అవిశ్వాసి విశ్వాసికి వారసుడు కాజాలడు. | 38 |
| 37 | తషహ్హుద్ యొక్క దుఆలో ఈ నాలుగు విషయాలనుండి శరణు వేడుకోవడం ఉంది. | 39 |
| 38 | తమ సంకల్పాలను బట్టి జనులు తీర్పుదినాన లేపబడతారు. | 40 |
| 39 | రాత్రి పూట ఆ ప్రత్యేక ఘడియ పొందగలిగితే మీరు వేడుకున్నది ఆలకించబడుతుంది. | 40 |
| 40 | కష్టం ఎదురైనపుడు ప్రవక్త (స) నమాజు చదివేవారు. | 41 |
| 41 | వస్త్రాధరణలో తెలుపు రంగు ఎంపిక ఉత్తమం. | 42 |
| 42 | ఏమీ లేకుంటే ఒట్టి నీళ్ళతో కూడా ఉపవాసాన్ని విరమించవచ్చు. | 42 |
| 43 | సాష్టాంగం ఏడు అంగాలపై చేయబడుతుంది. | 43 |
| 44 | అల్లాహ్ యొక్క రెండు వేళ్ళ మధ్య జనుల యొక్క మనస్సులు ఉంటాయి. | 44 |
| 45 | రెండు సజ్దాల మధ్య ఇది కూడా చదవవచ్చు. | 44 |
| 46 | ప్రవక్త (స) వారు రాత్రి పూట నమాజులో రెండు సజ్దాల మధ్య ఇది చదివేవారు. | 45 |
| 47 | ప్రళయదిన సామీప్యాన్ని తెలియజేసే సంకేతాలు. | 45 |
| 48 | ప్రవక్త (స) పై దీవెనలు మరియు సలాము పంపడం. | 47 |
| 49 | ఏ పనికి ఏ చేయి వినియోగించాలి. | 48 |
| 50 | కేవలం అత్యాశతో జనాలనుండి అడిగే డబ్బు నిప్పు కణికలతో సమానం. | 49 |
| 51 | 'దుహా' నమాజు ఎన్ని రెకాతులు చదవాలి. | 49 |

| | | |
|---|---|---|
| 52 | నమాజు కోసం వజూ చేసేటప్పుడు పూర్తి ఆరాధనా భావంతో చేయాలి. | 50 |
| 53 | సహర్(ఉపవాసం కోసం) సమయంలో ఖర్జూరపు పండ్లు తినడం సున్నతు. | 50 |
| 54 | మనం చెప్పే 'ఆమీన్' దైవదూతల 'ఆమీన్'తో సరిపోలినప్పుడు దొరికే ప్రతిఫలం. | 51 |
| 55 | తన మాటలు, చేతలతో ఇతరులకు నష్టం కలిగించేవాడు ముస్లిము కాదు, ధన, ప్రాణాల నష్టం కలిగించేవాడు విశ్వాసి కాదు. | 52 |
| 56 | ఖురాను పారాయణం మరియు ఆరాధన లేని గృహము సమాధితో సమానము. | 52 |
| 57 | రుకూలో చదవవలసిన దుఆ దైవదూతల దుఆతో పోలినప్పుడు లభించే ప్రతిఫలం. | 53 |
| 58 | రమదాను మాసపు ప్రారంభము మరియు ముగింపు తేదీ. | 53 |
| 59 | ముందునుండి కూర్చుని ఉన్నవారే ఆ స్థలానికి అర్హులు. | 54 |
| 60 | మన కుటుంబము పై చేసే ఖర్చులో కూడా పుణ్యముంటుంది. | 54 |
| 61 | ఒకరి సహాయార్ధం చేసే కొద్దిపాటి ఖర్చు కూడా నరకాగ్ని నుండి దూరం చేస్తుంది. | 55 |
| 62 | ఉమ్రా మరియు హజ్జ్ యొక్క ప్రతిఫలం. | 57 |
| 63 | రమదాను మాసము ప్రారంభముతో ఈ మూడు మార్పులు సంభవిస్తాయి. | 57 |
| 64 | ఉపవాస సంకల్పం అనేది ఫజర్ సమయ ప్రారంభానికి ముందే ఉండాలి. | 58 |
| 65 | ఫజర్ నమాజులో ప్రవక్త (స) వారు ఎన్ని ఆయతులు చదివేవారు. | 60 |

| | | |
|---|---|---|
| 66 | ఈ గుర్తులను నిప్పు తాకదు. | 60 |
| 67 | ఈద్ నామజుకు వెళ్ళిరావడానికి భిన్న మార్గాలు ఎంచుకోవడం. | 61 |
| 68 | నమాజు యొక్క తాళంచెవి. | 61 |
| 69 | 'ఆషూరా' ఉపవాసపు ప్రతిఫలం. | 62 |
| 70 | మంచి పని ఎంత చిన్నదైనా దానిని తక్కువ చేసి చూడకూడదు. | 63 |
| 71 | సున్నతు నమాజులు ఇంట్లో చదవడం ఉత్తమం. | 63 |
| 72 | ఈ ప్రపంచంలో సూర్య కిరణాలు తాకే వాటన్నిటికన్నా విలువైనది ఇది. | 65 |
| 73 | ప్రళయం సంభవించే సమయంలో ఈ భూమి పై ఎటువంటి వ్యక్తులు ఉంటారు. | 65 |
| 74 | తోటి ముస్లిముకు సహాయము చేసే సమయంలో అల్లాహ్ కూడా అతని సహాయంలో ఉంటాడు. | 66 |
| 75 | విశాల ప్రాంతంలో చేసే సమావేశం ఉత్తమం. | 66 |
| 76 | రుకూ మరియు సజ్దాలో ప్రవక్త(స) ఇది కూడా చదివేవారు. | 67 |
| 77 | నిజమైన విశ్వాసమే గనక ఉంటే ఈ మూడు లక్షణాలు కలిగి ఉండాలి. | 68 |
| 78 | ఒక విశ్వాసి ఒకేచోట నుండి రెండు సార్లు మోసపోడు. | 69 |
| 79 | మేలుచేసిన వానికి చేసే అత్యుత్తమమైన ప్రశంస ఏమిటి. | 69 |
| 80 | ప్రవక్త(స) వారు రోజుకు ఎన్ని సార్లు క్షమాపణ కోరుకునేవారు. | 70 |



# తొలి పలుకులు

ఇస్లాం ఇహపరలోకాలలో శుభాలను కలిగించే ధర్మం, ఇది వ్యక్తిగత మరియు సామాజిక జీవితాలకు శుభప్రదమైన మార్గాలను చూపుతుంది, మానవ జీవితాల నుండి అధర్మాన్ని, అనైతికతను రూపు మాపుతుంది. ఈ రోజు ప్రపంచంలో మనిషి తన అవివేకం మరియు మూర్ఖత్వంతో కొనసాగిస్తున్న దుర్మార్గం, దుర్నీతి వల్ల ఈ ప్రపంచంలో వేగంగా శాంతి అనేది తరిగిపోతూ వస్తున్నది, దీనంతటికి కారణం మనిషి యొక్క ఆత్మకు సత్య ధర్మమైన ఇస్లాం యొక్క నిజమైన జ్ఞానం మరియు మార్గ దర్శకత్వం చెరక పోవడమే. అందుకని ఈ ధర్మ జ్ఞానాన్ని సోదర సోదరీమనులందరూ అంది పుచ్చుకోవాలని మరియు ఇతరులకు అందజేయాలని కోరుతున్నాము, ప్రవక్త మొహమ్మద్ (స) వారు మనకోసం మనమధ్య ఈ జ్ఞానాన్ని తీసుకొని వచ్చారు, వారి (స) ప్రవచనాలలో కొన్నింటిని ఎంపిక చేసి మీముందు ఉంచడం మా గౌరవంగా భావిస్తున్నాము, ఇవి మన కర్మలను, సంకల్పాలను మరింత పతిష్టపరుస్తాయి.

ప్రియమైన పాఠకులారా ! సున్నత్ అంటే ఏమిటి? ప్రవక్త మొహమ్మద్ (స) వారి హదీసునే సున్నత్ అంటారు. ప్రవక్త (స) వారి ప్రవచనాలు, క్రియలు మరియు విభిన్న ప్రరిస్తితుల ద్వారా అందిన సందేశాల సమ్మేళనాన్నే హదీసు అంటారు, సాధారణంగా మేము హదీసును కూడా సున్నత్ అని అంటుంటాము.

ఈ పుస్తకంలో తెలుప బడిన ప్రయోజనాలను ప్రముఖ ఇస్లామీయ విధ్వాంసులు ఇమామ్ షర్ఫుద్దీన్ యహ్యా బిన్ షర్ఫ్ నవవి (ఇమామ్ నవవి), హాఫిజ్ బిన్ హజర్ అల్ అస్కలాని (ఇబ్న్ హజర్), మరియు అల్లామా అల్ బస్సామ్ వారి పుస్తకాల నుండి కూడా తీసుకోబడ్డాయి. ఇస్లాంకు వీరు చేసిన సేవకు అల్లాహ్ వారికి ఘనమైన ప్రతిఫలం ఇవ్వుగాకా. ఆమీన్

ఈ పుస్తకం ద్వారా ఇస్లాం సందేశ ప్రచారం (దావా) మరియు ఇతర జ్ఞాన సంబంద విషయాలను కూడా తెలుసుకునే ప్రయత్నం జరిగింది. అల్లాహ్ వీటిని అంగీకరించు గాకా ఆమీన్ !

ఈ చిరు పుస్తకంలో పొందు పరచిన హదీసులలో సహీహైన్ (బుఖారి, ముస్లిం) లేదా ఈ రెండిటిలో ఏదో ఒక దాని నుంచి వచ్చిన హదీసుల యొక్క విశ్వసనీయత పై అందరి సమ్మతం ఉంది, అయితే మిగిలిన నాలుగు హదీసు పుస్తకాలు అనగా సునన్ అర్బా (అబూ దావూద్, తిర్మిజి, నసాయి మరియు ఇబ్న్ మాజా) నుంచి వచ్చిన హదీసుల ప్రామాణికత సమాచారాన్ని అల్లామా

నాసిరుద్దీన్ అల్బానీ వారి నుండి తీసుకోవడం జరిగింది. సునన్ తిర్మిజి విషయంలో ఇమామ్ తిర్మిజి వారి సమాచారాన్ని కూడా తీసుకోవడం జరిగింది ఎందుకటే వారు హదీసుల ప్రామాణికతకు సంబంధించి పరిజ్ఞానం మరియు సమర్థత కలిగిన వ్యక్తులలో ఒకరు కాబట్టి. అల్లాహ్ ఈ పుణ్య పురుషులపై తన కరుణా కటాక్షాలను కురిపించుగాకా! అమీన్ .

హదీసుల ఎంపికలో విశ్వాసాలు, ఇస్లామియా చట్టాలు(షరీఅత్) మరియు నైతిక అంశాలకు చెందిన వాటిని ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది, 1436 లో జరిగే పోటీలో అందరూ దీనినుండి ప్రయోజనం పొందాలనే ఉద్దేశంతో మా ఐదు పోటీ విభాగాల్లో కూడా ఈ హదీసులను చేర్చడం జరిగింది.

ఈ పుస్తకంతో అందరికి ప్రయోజనం చేకూరాలని, ఇది విజయం సాధించాలని అల్లాహ్ ను వేడుకుంటున్నాము.

గౌరవ నీయులైన షేక్ ఖాలిద్ బిన్ అలీ ఆబా ఖైల్ (రియాద్ లోని రాబ్వా 'మక్తబ్ దావా' యొక్క డైరెక్టర్) వారిని కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము, ఈ పనిలో వీరు మాకు అమూల్యమైన సలహాలను ఇచ్చి మాకు మార్గదర్శకం చేసారు.

అలాగే గౌరవనీయులైన నాసిర్ బిన్ ముహమ్మద్ అల్ హుమైష్ (మక్తబ్ జాలియాత్ లోని ఇస్లాం ప్రచార శాఖ డైరెక్టర్) వారిని కూడా మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము వీరి నిరంతర ప్రోత్సాహం మరియు చొరవ వల్ల ఈ పుస్తకం చాలా భాషలలో అనువాదం చేయబడింది, ఈ పోటీలు వీరి వల్లే నడుస్తున్నవి అంటే ఇందులో అతిశయోక్తి లేదు.

ఈ విషయంలో మాకు విలువైన సలహాలు ఇచ్చి ప్రోత్సహించిన వారందరికీ, ప్రత్యేకించి మా విభాగంలోనే మాతో పాటు పనిచేస్తున్న మా సహోద్యోగులందరికి హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము అలాగే మా ఆఫీస్ సెక్రెటరీ గౌరవనీయులైన అబ్దుల్ అజీజ్ మద్'ఊఫ్ మగ్రిబీ గారు ఇచ్చిన సహకారానికి కూడా మా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

ఈ మా సహోదరులందరికీ ఇస్లాం మరియు ముస్లిముల తరుపున ఇహపర లోకాల శుభాలు అందాలని అల్లాను వేడుకుంటున్నాము.

వ సల్లల్లాహు వసల్లమ అలా నబియ్యినా ముహమ్మదిన్ వ అలా ఆలిహీ వ అస్'హాబిహీ, వ అత్బాయిహీ, వల్'హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

దక్తూర్ ముహమ్మద్ మూర్తజా బిన్ ఆయెష్ ముహమ్మద్.

# 01

عَنْ عُثْمَانَ ﷺ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ مَاتَ وَهُوَ يَعْلَمُ أَنَّهُ لَا إِلَهَ إِلاَّ اللهُ دَخَلَ الْجَنَّةَ».

(صحيح مسلم، رقم الحديث ٤١ - (٢٦)).

ఉస్మాన్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: ఎవరైతే చనిపోయేటప్పుడు అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యదైవం లేదు అనే జ్ఞానాన్ని కలిగి ఉంటాడో అతను స్వర్గంలో ప్రవేశిస్తాడు. (సహీ ముస్లిం: హదీసు నెంబరు 41-(26)).

## ఈ హదీసు యొక్క ఉల్లేఖకులు:

ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రదియల్లాహు అన్'హు): వీరి పూర్తి పేరు ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ బిన్ అబిల్'ఆస్ అల్' కరషి, వీరు మక్కా నగరంలో ఆమ్'అల్'ఫీల్ (ఏనుగుల సంవత్సరం)కు ఏడు సంవత్సరాల తరువాత జన్మించారు.

(ఆమల్'ఫీల్ అనగా దైవగృహమైన కాబాను కూల్చివేయడానికి అబ్రహ్ అనే రాజు ఏనుగులతో కూడిన సైన్యంతో దాడి చేయడానికి వచ్చి చిన్న చిన్న పిచ్చుకల ద్వారా అల్లాహ్ ఇచ్చిన శిక్షకు అతడు మరియు అతడి పూర్తి సైన్యం నెలకొరిగింది, ఈ దాడి జరిగిన సంవత్సరాన్నే ఆమ్'అల్'ఫీల్ (ఏనుగుల సంవత్సరం) అంటారు).

ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లంవారు ప్రవక్త అయిన కొన్నాళ్లలోనే వీరు ఇస్లాం స్వీకరించారు, ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లంతరువాత ఉన్న నలుగురు ఖులాఫా- ఏ-రాషిదీన్'లో వీరు మూడవ వారు.

మొదటగా హబ్షా వైపు వలస వెళ్ళినవారిలో వీరు ఒకరు, ఆమె భార్య మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లంవారి కుమార్తె అయిన రుకయ్యా వారితో వీరు హబ్షాకు హిజ్రత్ చేశారు, వీరు ధనవంతులుగా ఉన్నారు, తన ధనంతో ఇస్లాంకు అన్నీ విధాలుగా సహాయాన్నందించారు, ఇస్లాం సైన్యం కోసం 950 ఒంటెలను, 50 గుర్రాలను, సమకూర్చారు. ముస్లిములు నీళ్ళ కొరతతో కటకట లాడుతున్నప్పుడు 'రోమా' అనే బావిని ఇరవైవేల దిర్'హంలకు కొని ఇచ్చారు.

ప్రవక్త వారి మసీదు అయిన మస్జిద్ ఏ నబవిను విస్తరించవలసి వచ్చినప్పుడు ఇరవై ఐదు వేల దిర్'హంలు దానం చేశారు, ఖలీఫా ఉమర్ (రదియల్లాహు అన్'హు) వారి మరణాంతరం హిజ్రీ శాఖం 23 నా ఖలీఫాగా నియమింపబడ్డారు, జమచేసి ఉన్న ఖురాన్ యొక్క కొత్త ప్రతులను వ్రాయించి పలుప్రాంతాలకు

వ్యాపింపజేశారు. వీరి హాయంలో ఆసియా మరియు ఆఫ్రికా దేశాలపై విజయం సాధించడం జరిగింది. వీరి ద్వారా మొత్తం 146 హదీసులు ఉల్లేఖించబడినవి.

హిజ్రీ శఖం 35లో తన 90వ లేదా 80వ ఏటా కొందరు ముష్కరులు చేసిన దాడిలో దైవమార్గంలో ప్రాణాలు కోల్పాయారు.

### ఈ హదీథు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఎటువంటి బహుదైవారాధన చేయకుండా మరణించే వరకూ ఏకదైవారాధన మీదే ఉంటే అటువంటి వ్యక్తికి స్వర్గం దక్కుతుంది.
2. ఒక విశ్వాసి తన జీవితంలోని అన్నీ సంధార్భాలలో ఏకదైవారాధన విశ్వాసాన్ని విడువకూడదు. తన ఆలోచనలలో, సంకల్పాలలో, మాటల్లో, చేతల్లో, అంతరంగా, బాహ్యంగా అన్నివిధాలుగా ఏకదైవారాధనా (తౌహీద్) విశ్వాసం పరిష్టంగా ఉంచుకోవాలి.
3. ఏకదైవారాధనను నష్టం కలిగించే వాటి నుండి ప్రతి ముస్లిము దూరంగా ఉండాలి.

## 02

عَنْ أَبِي مَسْعُودٍ ﷺ، قَالَ: قَالَ النَّبِيُّ ﷺ: «مَنْ قَرَأَ بِالْآيَتَيْنِ مِنْ آخِرِ سُورَةِ البَقَرَةِ فِي لَيْلَةٍ كَفَتَاهُ».

(صحيح البخاري، رقم الحديث ٥٠٠٩، وصحيح مسلم، رقم الحديث ٢٥٦ - (٨٠٨)، واللفظ للبخاري).

అబూ మస్'ఊడ్ వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు : సూరా బక్రాలోని చివరి రెండు ఆయతులను ఎవరైతే చదువుతాడో అతనికి అవి సరిపోతాయి (ఆ రాత్రికి). (సహీహ్ బుఖారి, హదీసు నెంబరు 5009, సహీహ్ ముస్లిం, హదీసు నెంబరు 256- (808) ఈ హదీసులోని వాఖ్యాలు బుఖారీకు చెందినవి).

### ఈ హదీసు యొక్క ఉల్లేఖకులు:

అబూ మస్ఊద్ ఉక్బ బిన్ అమ్ర్ అబూ మస్ఊద్ అల్ అన్సారి. 'ఉక్బయె సానియా'లో పాలుపంచుకున్న వారిలో అందరికన్నా పిన్న వయసు కలిగి ఉన్నారు, ఆ తరువాత అన్ని సందర్భాలలోనూ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి తోడుగా ఉన్నారు. తరువాత కాలంలో కూఫాలో స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. వీరి తరువాత సిఫ్ఫీన్ యుద్ధ సమయంలో అలీ రదియల్లాహు అన్'హు కూడా కూఫా చేరుకున్నారు. వీరు మొత్తం 102

హదీసులను ఉల్లేఖించి ఉన్నారు. హిజ్రీశకం 41 లో వీరు గతించారు. వీరు మరణించిన సంవత్సరం విషయంలో వేరే విధంగా కూడా చెప్పబడి వుంది.

### ఈ హదీథు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ప్రతి రోజూ రాత్రి సూరా బక్రా యొక్క ఈ రెండు ఆయతులు చదువుతుండడంవల్ల జీవితంలో శుభం కలగడంతో పాడు చెడు మరియు కీడు నుండి సురక్షితంగా ఉండగలరు.
2. ప్రతిరోజూ ఈ ఆయతులు చదివే వ్యక్తికి అల్ల పై విశ్వాసం పటిష్ఠమవుతుంది.
3. ప్రతి ముస్లిము ఈ రెండు ఆయతులను కంఠస్తం చేసుకుంటే చాలా మంచిది, ఎప్పుడైనా ఎక్కడైనా చదువుకోవచ్చు.

آمَنَ الرَّسُولُ بِمَا أُنْزِلَ إِلَيْهِ مِنْ رَبِّهِ وَالْمُؤْمِنُونَ----- (١-٢٨٥)

## 03

عَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ ﵁، عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «**نضَّرَ اللهُ امْرأً، سَمِعَ مِنَّا حَدِيْثاً؛ فَبَلَّغَهُ؛ فَرُبَّ مُبَلَّغٍ أَحْفَظُ مِنْ سَامِعٍ**». (سنن ابن ماجه، رقم الحديث ٢٣٢، وجامع الترمذي، رقم الحديث ٢٦٥٧، واللفظ لابن ماجه، قَالَ الإمام الترمذي عن هذا الحديث: حسن صحيح، وصححه الألباني).

అబ్దుల్లా బిన్ మస్'ఊద్ రదియల్లాహు అన్'హు వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: నా నుండి అందుకున్న హదీసును ఇతరులకు అందించే వ్యక్తి ముఖాన్ని అల్లా ప్రకాశవంతం చేయుగాకా! (ఎందుకనగా) నేర్చుకునేవాడు బహుశా నేర్పించేవాని కన్నా బాగా గుర్తుంచుకునే అవకాశం ఉంది. (సునన్ ఇబ్నె మాజా, హదీసు నెంబరు 232, జామే తిర్మిజీ, హదీసు నెంబరు 2657, ఈ హదీసులోని వాఖ్యలు ఇబ్నెమాజాలోనివి. ఇమామ్ తిర్మిజీ ఈ హదీసును హసన్, సహీహ్ అని తెలిపారు, నాసిరుద్దీన్ అల్బాని వారు దీనిని సహీహ్'గా నిర్ధారించారు)

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ప్రామాణిక, విశ్వసనీయ హదీసులను ప్రచారం చేసే వారికి ఇహపర లోకంలో అల్లా ఉన్నతమైన స్థానం ప్రసాదించడంతో పాటు తీర్పుదినాన స్వర్గంలో ప్రవేశింపజేస్తాడు.
2. సహీ హదీసుల విషయంలో సత్సంకల్పం మరియు విశ్వాసపాత్రంతో

వ్యవహరించేవారికి ఈ హదీసులో పేర్కొన్నట్లుగా ప్రవక్త వారి ఈ దుఆకు అర్హులై స్వర్గంలో ప్రవేశిస్తారు.

3. అన్ని రకాల వనరులు మరియు సాధనాలు వినియోగించి ప్రామాణిక హదీసులను అందరికీ వ్యాపింప జేయాలని ఈ హదీసులో ప్రోత్సహింపబడుతున్నది.

## 04

عَنْ حُذَيْفَةَ ﷺ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «**لَا تَقُوْلُوْا: مَا شَاءَ اللهُ وَشَاءَ فُلَانٌ؛ وَلٰكِنْ قُوْلُوْا: مَا شَاءَ اللهُ، ثُمَّ شَاءَ فُلَانٌ**». (سنن أبي داود، رقم الحديث ٤٩٨٠، وصححه الألباني).

హుజైఫా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: అల్లా మరియు ఫలానా వ్యక్తి తలచాడు అని చెప్పకండి, దానికి బదులుగా ఇలా అనండి: "అల్లా తలచాడు, ఆపై (తరువాత) ఫలానా వ్యక్తి తలచాడు". (సునన్ అబూదావూద్ , హదీసు నెంబరు 4980, అల్లామా నాసిరుద్దీన్ అల్బానీ వారు దీనిని సహీహ్'గా నిర్ధారించారు).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. బహుదైవారాధనా సంబంధమైన అన్నీ రకాల ప్రభావాలనుండి స్వచ్ఛమైన ఏకదైవారాధన విశ్వాసాన్ని కాపాడుకోవాలని నొక్కి చెప్పబడినది.
2. ఈ ప్రవచనంతో స్పష్టమయేదేమంటే అల్లా ఏకైకుడు మరియు ఎటువంటి అక్కర(అవసరం) లేనివాడు. అతని నామాలు, గుణగణాలు, ఆదేశాలు మరియు క్రియలలో వేరెవ్వరి జోక్యం లేదు.
3. అల్లా యొక్క ఏకత్వానికి విరుద్ధంగా వెళ్ళే ఏ పదాన్ని కూడా వినియోగించకూడదని దీనిలో స్పష్టపరచబడినది.

## 05

عَنْ عَائِشَةَ ﷺ، أَنَّهَا سُئِلَتْ عَمَّا كَانَ رَسُوْلُ اللهِ ﷺ يَدْعُوْ بِهِ اللهَ؛ قَالَتْ: كَانَ يَقُوْلُ: «**اللَّهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنْ شَرِّ مَا عَمِلْتُ، وَمِنْ شَرِّ مَا لَمْ أَعْمَلْ**». (صحيح مسلم، رقم الحديث ٦٦ – (٢٧١٦)).

ఆయెషా (రదియల్లాహు అన్'హా)వారి ఉల్లేఖనం: అల్లాతో ప్రవక్త సల్లల్లాహు

అలైహి వసల్లం వారి వేడుకోలు గురించి ఆమెను అడగడం జరిగింది. దానికి వారు (ఆయెషా (రదియల్లాహు అన్'హా) ఇలా సమాధానమిచ్చారు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు అల్లాతో ఇలా వేడుకునేవారు: "ఓ అల్లా నేను చేసిన క్రియల కీడునుండి మరియు నేను చేయని క్రియల కీడునుండి నేను నీ శరణు వేడుకుంటున్నాను". (సహీహ్ ముస్లిం, హదీసు నెంబరు 66-(2716)).

## ఈ హదీసు యొక్క ఉల్లేఖకులు:

ఉమ్ముల్ ముమినీన్ (విశ్వాసుల మాతృమూరి) అయిన ఆయెషా (రదియల్లాహు అన్'హా): ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లంవారి ఆప్తమిత్రులు, పురుషులలో ఇస్లాం స్వీకరించిన మొదటి వ్యక్తి, ఇస్లాం యొక్క మొదటి ఖలీఫా అయిన అబూ బక్ర్ (రదియల్లాహు అన్'హు) వారి కుమార్తె. మదీన హిజ్రత్'కు ముందే వీరిని ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లంపెళ్లాడారు, అందరికన్నా ఎక్కువగా ధార్మిక జ్ఞానం, వివేకం కలిగి ఉన్నారు, ధార్మిక విషయాలు వివరించేటప్పుడు దానికి సంబందించి మంచి పాయింట్స్ వివరించి చెప్పేవారు, పెద్ద పెద్ద సహాబీలు సైతం ఏమైనా ధర్మ సందేహాలు తలెత్తినప్పుడు ప్రశ్నలను వీరి వద్దకు పంపించేవారు, బీదవారి విషయంలో ఎంతో ఉదారంగా ఉండేవారు, దాన ధర్మాలు ఎక్కువగా చేసేవారు, ధాతృత్వ మనస్సు కలిగిఉండేవారు.

వీరి ద్వారా చాలా హదీసులు ఉల్లేఖించబడినవి, మొత్తం 2210 హదీసులు వీరి ద్వారా ఉల్లేఖించబడినవి, హిజ్రీ శఖం 57 లేదా 58 నా రమదాన్ 17, లేదా షవ్వాల్ 17న మంగళవారం రాత్రి మరణించారు, అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వీరి జనాజా నమాజు చదివించారు

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఒక ముస్లిము పాపాలనుండి దూరంగా ఉండాలి ఎందుకంటే పాపాలవల్ల మరిన్ని పాపాలు, చెడు కార్యాలు ఉత్పన్నమవుతాయి.
2. మనిషి చేసే పాపాల కీడు నుండి అల్లాహ్ యొక్క శరణు వేడుకోవాలని ఈ హదీసులో ప్రోత్సహింపబడినది.
3. ఈ లోకంలో సర్వసృష్టిరాసులకు అల్లాహ్ తప్ప మరే శరణు లేదని స్పష్టపరచబడినది.

# 06

عَنْ عَائِشَةَ ﷺ أُمِّ الْمُؤْمِنِيْنَ قَالَتْ: سَمِعْتُ رَسُوْلَ اللهِ ﷺ يَقُوْلُ: «إِنَّ الْمُؤْمِنَ لَيُدْرِكُ بِحُسْنِ خُلُقِهِ دَرَجَةَ الصَّائِمِ الْقَائِمِ». (سنن أبي داود، رقم الحديث ٤٧٩٨، وصححه الألباني).

ఆయెషా (రదియల్లాహు అన్'హా) వారి ఉల్లేఖనం: ఒక ఉపవాసి తన ఉపవాస సమయమంతా నుంచోని పూర్తిచేస్తే ఎంత ఉన్నత స్థాయిలో ఉండగలడో ఒక విశ్వాసి తన సత్'ప్రకర్తన ద్వారా ఆ ఉన్నత స్థితిలో ఉంటాడు. (సునన్ అబూ దావూద్,హదీసు నెంబరు 4798, నాసురుద్దీన్ అల్బాని వారు ఈ హదీసును సహీహ్'గా నిర్ధారించారు)

سبق ذكر الراوي في الحديث برقم ٥.

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. సత్ప్రవర్తనకు మరియు విశ్వాసానికి చాలా దగ్గర సంబంధం ఉంది, కావున ఒక ముస్లిము మనస్సులో విశ్వాసము ఎంత సౌందర్యంతో కూడుకొని ఉంటుందో అతని ప్రవర్తన కూడా అంతే సౌందర్యంతో ఉంటుంది. మనస్సులో విశ్వాసం బలహీనంగా ఉంటే అతని ప్రవర్తన కూడా బలహీనంగా, చేదుగా ఉంటుంది. కావున ఈ రెంటి సంబంధం విస్మరించలేనిది.
2. సత్ప్రవర్తన విషయంలో పటిష్ఠంగా ఉండాలని ఈ హదీసులో నొక్కి చెప్పబడినది.
3. సత్'ప్రవర్తన, విశ్వాసం మరియు సత్'క్రియలు సృష్టికర్త అయిన అల్లాకు దగ్గరవ్వడానికి మంచి సాధనాలు.

# 07

عَنْ أَبِي الدَّرْدَاءِ ﷺ يَقُوْلُ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَا يَكُوْنُ اللَّعَّانُوْنَ شُفَعَاءَ وَلَا شُهَدَاءَ يَوْمَ الْقِيَامَةِ». (صحيح مسلم، رقم الحديث ٨٥ – (٢٥٩٨)).

అబూ దర్'దా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: ఎక్కువగా శపిస్తూ ఉండేవారు తీర్పుదినాన సిఫార్సు చేసేవారుగా, సాక్షులుగా చేయబడరు. (సహీహ్ ముస్లిం , హదీసు నెంబరు 85 – (2598),)

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఈ హదీసు యొక్క వివరణలో కొందరు మోహద్దిసీన్(హదీసు పండితులు) ల వ్యాఖ్యాలు ఈ దిగువన ఇవ్వబడ్డాయి.
   - ఇలాంటి వారి సాక్ష్యం ఈ ప్రాపంచిక జీవితంలో చెల్లదు.
   - దైవ మార్గంలో షహీద్ అయ్యే అవకాశం కూడా ఇటువంటి వారికి దక్కదు.
   - కొందరు విశ్వాసుల సహోదరులు నరకానికి అర్హులైనప్పుడు ఈ విశ్వాసులు తమ సహోదరులకోసం ప్రళయ దినాన చేసే సిఫార్సు అంగీకరింపబడదు.
2. శాపనార్థాలు పెట్టడం, దుర్భాషలాడడం నుండి ఈ హదీసులో నివారింప బడినది, ఎందుకంటే ఇది సత్ప్రవర్తనకు పూర్తి విరుద్ధమైనది.
3. దైవధర్మమైన ఇస్లాం కరుణ, దయ, దైవభీతీ, పరస్పర సహాయ సహకారాలు మరియు సత్ప్రవర్తనలతో కూడుకున్నది, శాపనార్థాలు పెట్టడం, దుర్భాషలాడడం వంటి విషయాలకు మరియు ఇస్లాం'కు ఎటువంటి సంబంధం లేదు.

## 08

عَنْ أَنَسٍ ﷺ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «**مَا كَانَ الفُحْشُ فِيْ شَيْءٍ إِلاَّ شَانَهُ، وَمَا كَانَ الحَيَاءُ فِيْ شَيْءٍ إِلاَّ زَانَهُ**». (جامع الترمذي، رقم الحديث ١٩٧٤، و سنن ابن ماجه، رقم الحديث ٤١٨٥، واللفظ للترمذي، قَالَ الإمام الترمذي: هذا حديث حسن غريب، وصححه الألباني).

అబూ దర్'దా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: "దేనిలో అయితే అశ్లీలత ఉంటుందో ఖచ్చితంగా అది దానిని అసహ్యంగా మారుస్తుంది, దేనిలోనైతే సభ్యత, సిగ్గు ఉంటుందో ఖచ్చింతంగా అది దానిని అందంగా తీర్చిదిద్దుతుంది". (జామే తిర్మిజీ, హదీసు నెంబరు 1974, సునన్ ఇబ్నుమాజా, హదీసు నెంబరు, 4185, ఈ హదీసులోని పదాలు తిర్మిజీలోనివి, ఈ హదీసు గురించి ఇమాం తిర్మిజీ వారు హాసన్,సహీహ్ అని తెలిపారు. నాసిరుద్దీన్ అల్బాని వారు దీనిని సహీహ్'గా నిర్ధారించారు).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఇస్లాం ఎంతో ఔన్నత్యము మరియు సత్ప్రవర్తన కలిగిన ధర్మం, అందువల్లనే ఇటువంటి దుష్ప్రవర్తన నుండి దూరంగా ఉండాలని బోధించబడింది.
2. ఇస్లాం ప్రకారంగా సిగ్గూ, బిడియం అనేవి మేలిమి గుణాలు, ఒక నిజమైన ముస్లిము దీనిని తప్పకుండా కలిగి ఉండాలి.
3. ఈ సిగ్గు, బిడియం అనేది మనిషిని అల్లాకు విధేయతతో ఉండడం వైపు ప్రోత్సహిస్తుంది మరియు చెడు నుండి దూరంగా ఉంచుతుంది.

## 09

عَنْ أَبِيْ أَيُّوبَ الأَنْصَارِيِّ ﵁، قَالَ: كَانَ رَسُولُ اللهِ ﷺ إِذَا أَكَلَ أَوْ شَرِبَ قَالَ: «**الْحَمْدُ لِلَّهِ الَّذِيْ أَطْعَمَ وَسَقَى، وَسَوَّغَهُ، وَجَعَلَ لَهُ مَخْرَجا**». (سنن أبي داود، رقم الحديث ٣٨٥١، وصححه الألباني).

మాజ్ బిన్ అనస్ వారి తండ్రి ద్వారా ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: భోజనం ముగించిన పిదప (ఈ దుఆ) చదవండి. "అల్'హందు లిల్లాహిల్లాజీ అత్'అమనీ హాజా, వ రజఖనీహి, మిన్ గైరి హవ్'లిన్  మిన్నీ వాలా ఖువ్వతిన్" (సమస్త స్తోత్రములు నన్ను తినిపించిన అల్లాకు చెందును, నా ఏ విధమైన కృషి, ఎలాంటి శక్తి లేకుండానే ఆయన నాకు ప్రసాదించాడు). (సునన్ అబూ దావూద్, హదీసు నెంబరు 3/347, తిర్మిజీ హదీసు నెంబరు 4/288)

### ఈ హదీసు యొక్క ఉల్లేఖకులు:

అబూ అయూబ్ అన్సారీ (రదియల్లాహు అన్'హు): ఖాలిద్ బిన్ జైద్ బిన్ కలీబ్,  అబూ అయ్యూబ్ అన్సారీ రదియల్లాహు అన్'హు పేరుతో అందరికీ సుపరిచితులు, వీరు మదీనాలోని ప్రఖ్యాత తెగ ఖజ్రజ్ కు చెందినవారు, బద్ర్, ఉహద్ మరియు ఇతర ప్రఖ్యాత యుద్ధాలలో వీరు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా నడిచారు. గొప్ప సహనశీలులు, దైవమార్గంలో పరిశ్రమకు, పోరాటానికి ఎంతో ఇష్టపడేవారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు మక్కా నుండి మదీనా వలస వెళ్లినప్పుడు వీరి గృహంలోనే నివాసమున్నారు. మస్జిదె నబవి మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గృహ నిర్మాణం వరకు ప్రవక్తవారు వీరి వద్దనే బసచేశారు.

వీరి ద్వారా మొత్తం 155 హదీసులు ఉల్లేఖించబడినవి, యజీద్ బిన్ ముఆవియా వారి సమక్షంలో జరిగిన కుస్తుంతునియా(ఇస్తాంబుల్(టర్కీ)) యుద్ధం జరుగుతున్న సమయంలో వీరు మరణించారు, పిదప యజీద్' బిన్ ముఆవియా వారు వీరి జనాజా నమాజు చదివించారు,పిదప కుస్తుంతునియా యొక్క కోటలో ఖననం చేయబడ్డారు.

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. పరిశుభ్రమైన మరియు హలాల్ ఆహారం అల్లా యొక్క గొప్ప అనుగ్రహం మరియు వరం. కావున ప్రతి ముస్లిము అల్లా యొక్క ఇటువంటి సౌభాగ్యాలు మరియు అనుగ్రహాలపై అతనికి స్తుతులు మరియు కృతజ్ఞతలు తెలుపుకోవాలి.
2. అల్లా ప్రసాదించిన ఈ అనుగ్రహాల విలువను అనుభూతి చెందడం కూడా ఆరాధనలో భాగమే.
3. తన సృష్టికర్త మరియు పోషకుడైన ఆ అల్లహ్'ను గుర్తించడం, అతను ప్రసాదించిన అనుగ్రహాలపై కృతజ్ఞత తెలుపుకోవడం ప్రతి ముస్లిముకు తప్పనిసరి.

## 10

عَنْ أَبِيْ ذَرٍّ رضي الله عنه، أَنَّ رَسُوْلَ اللهِ ﷺ سُئِلَ: أَيُّ الْكَلَامِ أَفْضَلُ؟ قَالَ: «**مَا اصْطَفَى اللهُ لِمَلَائِكَتِهِ أَوْ لِعِبَادِهِ: سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ**». (صحيح مسلم، رقم الحديث ٨٤ - (٢٧٣١)).

అబూజర్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఇలా అడగడం జరిగింది : వాఖ్యాలలో ఏ వాఖ్యం ఉత్తమమైనది?(దానికి) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సమాధానమిచ్చారు: "అల్లా తన దైవదూతల కోసం లేదా తన దాసులకోసం (ఈ పదాలను) ఎంచుకున్నాడు(అవి) "సుబ్'హానల్లాహి వబిహందిహి" (అల్లాహ్ పరమపవిత్రుడు(అన్ని రకాల బలహీనతలకు అతీతుడు), సర్వ స్తుతులు ఆయనకే చెందుతాయి.) (సహీహ్ ముస్లిం, హదీసు నెంబరు 84-(2731)).

### ఈ హదీసు ఉల్లేఖకుని పరిచయం:

అబూజర్ జున్దుబ్ బిన్ జునాదాహ్ అల్ గిఫారీ రదియల్లాహు అన్'హు ప్రముఖ

సహాబీలలో ఒకరు, ఎంతో దయా గుణం కలిగిన వారు, తన దగ్గరున్న ధనాన్నంతా దానం చేసేసేవారు, మదీనాలో ముఫ్తీగా ఉండి ధర్మసందేహాలకు సమాధానాలు, ఫత్వాలు ఇచ్చేవారు. వీరి నుండి 281 హదీసులు ఉల్లేఖించబడి ఉన్నాయి.

షాం(అప్పట్లో సిరియా మరియు దాని చుట్టుపక్కల దేశాలు కలిపి ఒక దేశంగా ఉండేది) దేశానికి వలస వెళ్లి అక్కడ రబ్జా (మదీనా నుండి రియాద్'కు వచ్చే మార్గంలో వంద కిలో మీటర్ల తరువాత ఈ ప్రాంతం ఉంది)అనే ప్రదేశంలో నివాసమున్నారు. హిజ్రీ శఖం 31 లేదా 32 లో అక్కడే మరణించారు, అబ్దుల్లా బిన్ మసూద్ (రదియల్లాహు అన్'హు) వారు వీరి జనాజా నమాజు చదివారు.

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. "సుబ్'హానల్లాహి వబిహందిహి" ఈ వాక్యం ద్వారా అల్లాహ్ యొక్క పవిత్రత మరియు స్తుతి యొక్క ప్రాముఖ్యతను తెలుపబడినది.
2. దైవస్మరణలో మనస్సు ఎంతో సంతృప్తి మరియు మానసిక తృప్తిని పొందుతుంది.
3. ఎక్కువ దైవ స్మరణ ఈ వాక్యం ద్వారా చేయాలని ప్రోత్సహించబడినది.

## 11

عَنْ عَائِشَةَ ﵂ أَنَّ رَسُوْلَ اللهِ ﷺ قَالَ: «مَنْ عَمِلَ عَمَلاً لَيْسَ عَلَيْهِ أَمْرُنَا فَهُوَ رَدٌّ». (صحيح مسلم، رقم الحديث ١٨- (١٧١٨)، وصحيح البخاري، رقم الحديث ٢٦٩٧، واللفظ لمسلم).

ఆయెషా (రదియల్లాహు అన్'హా) వారి ఉల్లేఖనం: ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు: మేము ఆదేశించని వాటి(తమనుతాము కల్పించుకొన్న)పై ఎవరైతే అమలు చేస్తాడో అది తిరస్కరించబడుతుంది. (సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 18-(1718), సహీ బుఖారి హదీసు నెంబరు 2697, ఈ హదీసులోని పదాలు ముస్లింలోనివి).

سبق ذكر الراوي في الحديث برقم ٥.

### ఈ హదీథు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ధర్మంలో కొత్త పోకడలను సృష్టించడం అనేది మార్గభ్రష్టతకు దారి తీస్తుంది, ఇటువంటి వాటికి ఇస్లాం ధర్మంలో ఎటువంటి ఆస్కారం లేదు.

2. సృష్టికర్త అయిన అల్లాహ్ యొక్క ఖురాన్ మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి హదీసులపై పరిష్టంగా ఉండాలి, తమ ఇష్టానుసారంగా ధర్మంలో కొత్తపోకడలు తీసుకురాకుండా ఈ ఖురాన్ మరియు హదీసులో ఉన్నట్టుగానే అమలు చేయాలని ఈ హదీసు నొక్కి చెబుతున్నది.
3. ధర్మానికి సంబంధం లేని కొత్త పోకడలలో నిమగ్నమయి ఉండడం అనేది మార్గభ్రష్టత్వం తప్ప మరేమీకాదు.

# 12

عَنْ أَنَسٍ ﷺ قَالَ: كَانَ أَكْثَرُ دُعَاءِ النَّبِيِّ ﷺ: «**ربنا آتنا في الدنيا حسنة وفي الآخرة حسنة وقنا عذاب النار**». (صحيح البخاري، رقم الحديث ٦٣٨٩، وصحيح مسلم، رقم الحديث ٢٣- (٢٦٨٨)، واللفظ للبخاري).

అనస్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఈ దుఆ ఎక్కువగా చేస్తూ ఉండేవారు: "అల్లాహుమ్మ రబ్బనా ఆతినా ఫిద్దునియా హసనతన్' వఫిల్ ఆఖిరతి హాసంతాన్' వఖినా అజాబన్నార్" ("ప్రభూ మాకు ప్రపంచంలోనూ మేలును ప్రసాదించు, పరలోకంలో కూడా మేలును నొసగు, నరకాగ్ని నుండి మాకు విముక్తి నొసగు") (2-201). (సహీహ్ బుఖారి హదీసు నెంబరు 6389, సహీహ్ ముస్లిం హదీసు నెంబరు23-(2688), ఈ హదీసులోని వాఖ్యాలు బుఖారీలోనివి).

## హదీసును ఉల్లేఖించిన వారి పరిచయము:

అబూ హంజా అనస్ బిన్ మాలిక్ అల్ అన్సారి రదియల్లాహు అన్'హు: ఈ సహాబీ(రదియల్లాహు అన్'హు) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవకులుగా ఉండేవారు, హిజ్రీ శకం పూర్వం పది సంవత్సరాలకు మదీనా పట్టణంలో జన్మించారు, చిన్న వయస్సులోనే ఇస్లాం స్వీకరించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవకుడిగా వారు (సల్లల్లాహు అలైహి వసల్లం) గతించే వరకు పదేళ్ళపాటు ఆయన చెంతనే ఉన్నారు, ఆ తరువాత డమాస్కస్'కు వెళ్ళిపోయారు మరలా అక్కడనుంచి బస్రాలో నివాసమున్నారు. వీరు 2286 హదీసులను ఉల్లెఖించారు. నూరేళ్ళు దాటిన వయసులో బస్రాలో హిజ్రీ శకం 93 లో తన 120వ యేట మరణించారు.

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఇస్లాం ధర్మం ఇహపరలోకాలలో శాంతి, సౌభాగ్యాలను అందించే ధర్మం. సత్ప్రవర్తన, ధర్మ నియమాలు, విశ్వాసానికి సంబంధించి సరైన జ్ఞానం కలిగినవాడే దీని నుండి ప్రయోజనం పొందగలడు.
2. అన్ని రకాల శుభాలకు ఈ దుఆ వర్తిస్తుంది. ఇస్లాం ద్వారా నిషేధించిన అంశాల నుండి మరియు సందేహాస్పద విషయాలనుండి తమనుతాము కాపాడుకోవడానికి ఈ దుఆ ఎంతో ఉపయుక్తమైనది.

# 13

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ أَنَّ رَسُوْلَ اللهِ ﷺ قَالَ: «أَحَبُّ الْبِلَادِ إِلَى اللهِ مَسَاجِدُهَا، وَأَبْغَضُ الْبِلَادِ إِلَى اللهِ أَسْوَاقُهَا». (صحيح مسلم، رقم الحديث ٢٨٨ –(٦٧١)).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: "మసీదులు అల్లాకు అత్యంత ఇష్టమైన ప్రాంతాలు,(దానికి విరుద్ధంగా) బజార్లు అత్యంత అయిష్టమైన ప్రాంతాలు". (సహీహ్ ముస్లిం హదీసు నెంబరు: 288- (671)).

## హదీసును ఉల్లేఖించిన వారి పరిచయము:

ఈ హదీసును ఉల్లేఖించిన సహాబీ అసలు పేరు అబ్దుర్రహ్మాన్ బిన్ సఖ్ర్ అద్దౌసి అల్ యమానీ. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం. ఈ సహాబీని "పిల్లిగలవాడు" అని ముద్దు పేరుతో సంభోదించేవారు, ఎందుకంటే ఆయన (ర) ఎప్పుడు ఖాళీ దొరికినా తన పెంపుడు పిల్లితో ఆడుకుంటూ ఉండేవారు (అరబీ భాషలో పిల్లిని 'హిర్రహ్' అని కూడా అంటారు). వీరు (ర) గొర్రెలను కాచేవారు. ఖైబర్ యుధ్ధం గెలిచిన హిజ్రీ శకము 7 న ఇస్లాం స్వీకరించారు, తదనంతరం నాలుగు సంవత్సరాలు ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం వారి చెంతనే ఉన్నారు. వారు (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం) ఎక్కడుంటే ఆయన కూడా అక్కడే ఉండేవారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలను నేర్చుకోవడంలో అమితమైన ఆసక్తిని కలిగి ఉండేవారు, ఈ విధంగా ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం వారి నుండి చాలా హదీసులను కంఠస్థము చేసుకున్నారు, క్రమంగా ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం వారి అనుచరుల్లో అందరికంటే ఎక్కువగా హదీసుల ఉల్లేఖకునిగా ఎదిగిన పైనం ఆయనది. అత్యధికంగా 5374 ఉల్లేఖనాలు వీరి(ర)

పేరున ఉన్నాయి, దీనికి తోడూ మదీనా పట్టణంలోని పండితులలో ఒకరిగా పేరుగాంచారు, హిజ్రీ శకము 57 లో తనువు చాలించిన పిదప జన్నతుల్ బఖీలో ఖననం చేయబడ్డారు.

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. మసీదులనేవి దైవస్మరణ చేసే ప్రదేశాలు, ఈ దైవస్మరణలో ఐదు పూట్ల నమాజులు అత్యంత ముఖ్యమైనవి.
2. దైవ గృహాలైన మసీదులు ఎల్లప్పుడూ పరిశుభ్రతను మరియు సువాసనలు కలిగిఉండేటట్లు ఏర్పాట్లు చేసుకోవాలి.
3. సాధారణంగా బజారు అనేది మంచి ప్రదేశం కాదు, చాలా సంధార్భాలలో అక్కడ అనైతిక పనులు, మోసాలు, అబద్ధాలు వంటివి సర్వసాధారణంగా నడుస్తుంటాయి.

## 14

عَنْ أنس ﷺ أَنَّ النَّبِيَّ ﷺ كَانَ يَقُوْلُ: «اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْجُنُونِ، وَالْجُذَامِ، وَالْبَرَصِ، وَ **سَيِّئِ الأَسْقَامِ**». (سنن النسائي، رقم الحديث ٥٤٩٣، سنن أبي داود، رقم الحديث ١٥٥٤، واللفظ للنسائي، وصححه الألباني).

అనస్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా వేడుకొనేవారు: "పిచ్చి, కుష్టు, బొల్లి వంటి వ్యాధులతో పాటు ఇతర చెడ్డ వ్యాధుల నుండి ఓ అల్లాహ్ నేను నీ శరణు వేడుకుంటున్నాను" (సునన్ నసాయి, హదీసు నెంబరు 5493, సునన్ అబూదావూద్, హదీసు నెంబరు 1554, ఈ హదీసులోని పదాలు నసాయిలోనివి, అల్లామా నాసిరుద్దీన్ అల్బానీ వారు దీనిని సహీహ్'గా నిర్ధారించారు).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

వ్యాధుల నుండి అల్లా యొక్క శరణు వేడుకోవడం

1. మనిషి జీవితానికి ఎంతో నష్టం కలిగించే తీవ్రమైన వ్యాధులనుండి ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం వారు శరణు వెడుకున్నారు, వ్యాధుల నుండి కాపాడుకోవడానికి ఎల్లప్పుడూ మనం అల్లాహ్'ను శరణు వేడుకుంటూ ఉండాలి.

2. ఆరోగ్యం అనేది మహా భాగ్యం, దీనిని కాపాడుకోవడం ప్రతి ముస్లిం యొక్క బాధ్యత. ఎందుకంటే ఆరోగ్యాన్ని పోగొట్టుకుంటే మనిషి తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేడు, అల్లా మరియు దాసుల హక్కులను కాపాడుకోలేడు.
3. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం విషయంలో సృష్టికర్త అయిన అల్లా చేసిన నియమాలను గౌరవించాలి, ఆరోగ్య నియమాలను పాఠించాలి, వాటిని కాలరాసి జీవితాలకు నష్టం కలిగించుకోకూడదు.

# 15

**عَنْ أَبيْ قَتَادَةَ ﵁، أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «صِيَامُ يَوْمِ عَرفَةَ، إِنِّيْ أَحْتَسِبُ عَلَى اللَّهِ أَنْ يُكَفِّرَ السَّنَةَ الَّتِيْ قَبْلَهُ وَالسَّنَةَ الَّتِيْ بَعْدَه».** (جامع الترمذي، رقم الحديث ٧٤٩، وصحيح مسلم، جزء من رقم الحديث ١٩٦-(١١٦٢)، واللفظ للترمذي، وقَالَ الإمام الترمذي عن هذا الحديث: بأنه حديث حسن، وصححه الألباني).

అబూకతాదా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు: "అరఫా రోజు ఉపవాసానికి బదులుగా అల్లాహ్ గత ఒక సంవత్సరం మరియు వచ్చే ఒక సంవత్సరం రెండు సంవత్సరాల పాపాల్ని మన్నిస్తాడని నానమ్మకం".

(జామే తిర్మిజీ, హదీసు నెంబరు 749,సహీహ్ ముస్లిం 196-(1162), ఈ హదీసులోని పదాలు తిర్మిజీలోనివి,ఇమామ్ తిర్మిజీ ఈ హదీసు గురించి హసన్ అని తెలిపారు, ఇమామ్ నాసిరుద్దీన్ అల్బానీ వారు దీనిని సహీహ్'గా నిర్ధారించారు).

## ఈ హదీసు యొక్క ఉల్లేఖకులు :

అబూ కతాదా బిన్ రబీ అల్'అన్సారీ (రదియల్లాహు అన్'హు) వారు ప్రముఖ సహాబీలలో ఒకరు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ముస్లిములతో కలసి చాలా యుద్ధాలలో పాల్గొన్నారు, ప్రయాణ సందర్భంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ముఖ్య రక్షకులుగా ఉండేవారు.

ఒమర్ బిన్ ఖత్తాబ్ (రదియల్లాహు అన్'హు) వారు వీరిని ఫారస్ దేశంపై యుద్ధానికి వెళ్ళే సైన్యంలో పంపించారు, వీరు ఆ దేశ రాజును స్వయంగా తన చేతులతో అంతమొందించారు.

వీరు మరణించిన తారీకు విషయంలో విభిన్న వాఖ్యాలు ఉన్నాయి. హిజ్రీ శఖం 38 లో చనిపోయారని కొందరంటే హిజ్రీ 54 లో చనిపోయారని మరికొందరు అన్నారు.

### ఈ హదీథు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

అరఫా రోజు యొక్క ప్రాముఖ్యత

1. ఈ రోజున ఉపవాసముండాలని హజ్'లో పాల్గొననివారిని ప్రోత్సహించబడుతున్నది.
2. ఈ హదీసులో ప్రస్తావించిన పాపాలు అనగా చిన్న పాపాలు మాత్రమే. ఎందుకంటే పెద్ద పాపాలు ఎంతో ప్రశ్చాత్తాపంతో వేడుకుంటే తప్ప క్షమింపబడవు.
3. పుణ్యకార్యాలు అల్లా వద్ద మనిషి యొక్క స్థాయిని పెంచుతాయి.

## 16

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ قَالَ: سَمِعْتُ النَّبِيَّ ﷺ، يَقُولُ: «**لَا يَصُومُ أَحَدُكُمْ يَوْمَ الْجُمُعَةِ، إِلاَّ يَوْما قَبْلَهُ، أَوْ بَعْدَهُ**». (صحيح البخاري، رقم الحديث ١٩٨٥، وصحيح مسلم، رقم الحديث ١٤٧– (١١٤٤)، واللفظ للبخاري).

అబూ హురైరా రదియల్లాహు అన్'హు వారి ఉల్లేఖనం: ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: మీలో ఎవరూ కూడా శుక్రవారం రోజున ఉపవాసం ఉండకండి, (శుక్రవారానికి )ఒక రోజు ముందు లేదా తరువాత ఉండండి. (సహీహ్ బుఖారి హదీసు నెంబరు 1985, మరియు సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 147-(1144), ఈ హదీసులోని వాఖ్యలు బుఖారీలోనివి).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

కేవలం శుక్రవారం రోజు మాత్రమే ఉపవాసం ఉండడం సమంజసం కాదు.

1. అయ్యామే బీజ్ (పౌర్ణమి 13,14,15 న ఉండే ఉపవాసాలు) మరియు ఇతర నఫిల్(ఐచ్ఛిక) ఉపవాసాలు ఉంటున్న సమయంలో మధ్యలో శుక్రవారం వస్తుంటే తప్ప ప్రత్యేకించి శుక్రవారమే ఉపవాసం ఉండడాన్ని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు వారించారు.

2. జుమా రోజు దైవనామస్మరణం, ఆరాధన, వేడుకోలు చేసుకునే రోజు కాబట్టి ఈ రోజున ప్రత్యేకంగా ఉపవాసం ఉండకూడదు.
3. జుమా రోజున బయట కార్యక్రమాలను త్వరగా విరమించుకొని ఆరాధనకోసం మసీదుకు రావాలి.

# 17

عَنْ أَبِيْ هُرَيْرَةَ ﵁، قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «**ثَلاثُ دَعَوَاتٍ مُسْتَجَابَاتٌ لاَ شَكَّ فِيْهِنَّ : دَعْوَةُ الْمَظْلُوْمِ، وَدَعْوَةُ الْمُسَافِرِ، وَدَعْوَةُ الْوَالِدِ عَلَى وَلَدِهِ**». (جامع الترمذي، رقم الحديث ١٩٠٥، وسنن أبي داود، رقم الحديث ١٥٣٦، وسنن ابن ماجه، رقم الحديث ٣٨٦٢، واللفظ للترمذي، قَالَ الإمام الترمذي: هذا حديث حسن، وحسنه الألباني).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు: మూడు రకాల వేడుకోళ్ళు తప్పకుండా స్వీకరింపబడతాయి, అందులో ఎటువంటి అనుమానం లేదు(అవి): "పీడితుని శాపం(వేడుకోలు), ప్రయాణికుడి వేడుకోలు మరియు తండ్రి తన సంతానం కోసం చేసే వేడుకోలు". (జామె తిర్మిజీ, హదీసు నెంబరు 1905, మరియు సునన్ అబూ దావూద్, హదీసు నెంబరు1536. సునన్ ఇబ్నెమాజా, హదీసు నెంబరు,3862. ఈ హదీసులోని పదాలు తిర్మిజీలోనివి, ఇమామ్ తిర్మిజీ వారు ఈ హదీసు గురించి హసన్ అని తెలిపారు, అల్లామా నాసిరుద్దీన్ అల్బానీ వారు దీనిని సహీహ్'గా నిర్ధారించారు).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. పీడితుని ఆక్రందన(మజ్లూమ్'కి బద్దువా): పీడితుడు విశ్వాసి అయినా అవిశ్వాసి(కాఫిర్) అయినా సరే అల్లాహ్ అతని పక్షంలో ఉంటాడు, అతని ఆక్రందనను ఆలకిస్తాడు, స్వీకరిస్తాడు. అన్యాయంగా ఎవరిపైనా దౌర్జన్యాన్ని, అత్యాచారాన్ని అల్లా సహించడు.
2. ప్రయాణికుని వేడుకోలు: ప్రయాణికుని వేడుకోలును అల్లా స్వీకరిస్తాడు, కావున ప్రయాణంలో ఉన్నప్పుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అయితే ప్రయాణికుడు తన ప్రయాణంలో దైవాదేశాలను పాటించాలి, ధర్మవిరుద్ధ కార్యాలు చేయకూడదు, అప్పుడే అతని దుఆ స్వీకరించబడుతుంది. ఉమ్రా మరియు హజ్ లాంటి దైవమార్గంలో చేసే ప్రయాణంలో అల్లా మీ వేడుకోలును స్వీకరించే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది.

3. ఒక తండ్రి తన కుమారుని కోసం చేసే వేడుకోలు(దుఆ)ను అల్లా స్వీకరిస్తాడు. ఎందుకంటే తండ్రికి తన కుమారుడిపై ఉండే ప్రేమ, దయ, కరుణ కారణంగా మనస్సు లోతుల్లోనుండి ఆ దుఆ వస్తుంది కాబట్టి అల్లా దానిని స్వీకరిస్తాడు, ఇందులో మరో విషయమేమంటే ఏదైనా ప్రతికూల పరిస్థితుల్లో తండ్రి తన కొడుకుకు వ్యతిరేకంగా శాపనార్థాలు పెట్టకూడదు, ఎందుకంటే ఇలాంటివి తొందరగా స్వీకరింపబడే అవకాశం ఉంది.
4. తండ్రి వేడుకోలును అల్లా స్వీకరించినట్లే కుమారుని వేడుకోలును కూడా అల్లా స్వీకరిస్తాడు. కావున కుమారుడు కూడా తన తండ్రికోసం దుఆ చేయాలి.

# 18

عَنْ أَبِيْ هُرَيْرَةَ ﵁ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «لاَ تَجْعَلُوْا بُيُوْتَكُمْ قُبُوْرًا، وَلاَ تَجْعَلُوْا قَبْرِيْ عِيْدًا، وَصَلُّوْا عَلَيَّ؛ فَإِنَّ صَلاَتَكُمْ تَبْلُغُنِيْ حَيْثُ كُنْتُمْ». (سنن أبي داود، رقم الحديث ٢٠٤٢، وصححه الألباني).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: మీ ఇళ్లను సమాధులుగా మార్చకండి, నా సమాధి దగ్గర వేడుకలను, ఉత్సవాలను జరపకండి. (అయితే)నాకు దరూద్'(దీవెనలు) పంపండి, మీరెక్కడున్నా అది నా వద్దకు చేర్చబడుతుంది. (సునన్ అబూ దావూద్, హదీసు నెంబరు 2042, ఇమామ్ నాసిరుద్దీన్ అల్బానీ వారు దీనిని సహీహ్'గా నిర్ధారించారు).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఔన్నత్యంలో అతిశయోక్తికి పాల్పడకూడదు.
2. ఇంట్లో నఫిల్ నమాజులు, దైవస్మరణ, దుఆ మరియు ఖురాన్ పారాయణం వంటివి చేస్తుండాలి, ఇళ్ళు అనేవి ఆరాధనాపరంగా నిర్జీవ, నిర్మానుష్య శ్మశానాలుగా తలపించకూడదు.
3. ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సమాధి సందర్శనను ఒక వేడుకలా చేయడాన్ని నివారించబడింది, ఈ విషయంలో అజ్ఞానులు హద్దులు దాటడం అనేది ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలకు విరుద్ధమనడంలో ఎటువంటి అనుమానం లేదు.
4. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి సమాధిని లేదా ఇతరుల సమాధులను

దందర్శించడానికని ప్రత్యేకంగా ప్రయాణం కట్టి వెళ్లడాన్ని వారించబడింది, ఎందుకంటే ఇలా చేయడం కూడా సమాధిని వేడుక ప్రదేశంగా చేయడం కిందే వస్తుంది.

5. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై ప్రేమ, గౌరవం, అభిమానం నిండిన మనస్సుతో మనస్ఫూర్తిగా దరూద్(ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై దైవకారుణ్యం కురవాలని చేసే దుఆ) పంపించడం ప్రతి ముస్లిం యొక్క విధి.

## 19

عَنْ عَبْدِ اللَّهِ بن مسعود ﷺ قَالَ: سَمِعْتُ النَّبِيَّ ﷺ يَقُوْلُ: «إنَّ أشدَّ النَّاسِ عَذابًا عِنْدَ الله يَوْمَ الْقِيَامَةِ: اَلْمُصَوِّرُوْنَ». (صحيح البخاري، رقم الحديث ٥٩٥٠، وصحيح مسلم، رقم الحديث ٩٨ - (٢١٠٩)، واللفظ للبخاري).

అబ్దుల్లా ఇబ్న్ మస్’ఊద్ (రదియల్లాహు అన్’హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా చెప్పడాన్ని నేను ఆలకించాను: “చిత్రాలను మలచేవారు ప్రళయదినాన అత్యంత కఠిన శిక్షను అనుభవిస్తారు”. (సహీహ్ బుఖారి హదీసు నెంబరు 5950, మరియు సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 98-(2109), ఈ హదీసులోని పదాలు బుఖారీలోనివి).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

అనవసరంగా చిత్రీకరణ చేయడం నిషిద్ధం.

1. ప్రాణులను చిత్రీకరించడం ఇస్లాంలో నిషిద్ధమని ఈ హదీసు ద్వారా తెలుస్తున్నది.
2. ప్రాణుల చిత్రీకరణను ఈ హదీసులో తీవ్రంగా వారించబడింది, ఎందుకంటే ఇందులో అల్లా యొక్క సృష్టి యొక్క ప్రతిరూపం చేసినట్లవుతుంది, అంతే కాకుండా ఈ చిత్రాలే బహుదైవారాధన పుట్టుకకు కారకాలు కూడా అయ్యే అవకాశం ఉంది.
3. ఆరాధన కోసం చిత్రాలను, ప్రతిమలను తయారు చేసే వారికోసం మాత్రమే ఈ హదీసులో హెచ్చరించబడినదని కొందరి అభిప్రాయం. కానీ వీటికి దూరంగా ఉండడమే ఉత్తమం.

# 20

عَنْ أَبِيْ أُمَامَةَ الْبَاهِلِيِّ ﷺ، يَقُوْلُ: سَمِعْتُ رَسُوْلَ اللهِ ﷺ يَخْطُبُ فِيْ حَجَّةِ الْوَدَاعِ؛ فَقَالَ: «**اتَّقُوْا اللهَ رَبَّكُمْ، وَصَلُّوْا خَمْسَكُمْ، وَصُوْمُوْا شَهْرَكُمْ، وَأَدُّوْا زَكَاةَ أَمْوَالِكُمْ، وَأَطِيعُوْا ذَا أَمْرِكُمْ، تَدْخُلُوْا جَنَّةَ رَبِّكُمْ**». (جامع الترمذي، رقم الحديث ٦١٦، قَالَ الإمام الترمذي عن هذا الحديث: بأنه حسن صحيح، وصححه الألباني).

అబూ ఉమామా అల్'బాహిలీ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రసంగించేటప్పుడు నేను ఆలకించాను, వారు (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ఉపదేశించారు: "మీ ప్రభువుకు భయపడండి, మీ ఐదు పూట్ల నమాజులు ఆచరించండి, మీ (రమదాన్) నెలలో ఉపవాసాలు ఉండండి, మీ ధనం నుండి జకాతు (విధి దానం) ఇవ్వండి, (మీ పై నియమింపబడ్డ) మీ పైవారికి విధేయులుగా ఉండండి, (ఇలా చేయడం ద్వారా) మీరు స్వర్గంలో ప్రవేశిస్తారు". (జామే తిర్మిజీ, హదీసు నెంబరు 616 ఇమామ్ తిర్మిజీ వారు ఈ హదీసు గురించి హసన్, సహీహ్ అని తెలిపారు, నాసిరుద్దీన్ అల్బానీ వారు దీనిని సహీహ్'గా నిర్ధారించారు).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. దైవభీతి, అయిదుపూట్ల నమాజు, రమజాన్ ఉపవాసాలు, జకాత్ మరియు దైవవిధేయతలు స్వర్గంలో ప్రవేశించడానికి మార్గాలు మరియు కారకాలు.
2. అన్ని రకాల చెడులనుండి తమను తాము కాపాడుకుంటూ ధర్మం వైపు, సద్'కార్యాల వైపు కొనసాగడాన్ని తక్వా(దైవ భీతి)అంటారు.
3. ముస్లిం ఉమ్మత్ పై నియమితులైన ఖలీఫాలు, రాజులు, ధర్మనిష్ఠ కలిగిన ఇస్లామీయ పండితులకు (ఉలమా- ఏ-సాలిహీన్) విధేయులుగా ఉండాలి.

# 21

عَنْ عَبْدِاللهِ بْنِ مَسْعُوْدٍ ﷺ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: **لَيْسَ أَحَدٌ أَحَبَّ إِلَيْهِ الْمَدْحُ مِنَ اللهِ، مِنْ أَجْلِ ذٰلِكَ مَدَحَ نَفْسَهُ، وَلَيْسَ أَحَدٌ أَغْيَرَ مِنْ اللهِ، مِنْ أَجْلِ ذٰلِكَ حَرَّمَ الْفَوَاحِشَ**». (صحيح مسلم، رقم الحديث ٣٢- (٢٧٦٠)، وصحيح البخاري، رقم الحديث ٥٢٢٠، واللفظ لمسلم).

"అల్లాకు అతని స్తుతిని మించి ఇష్టమైనది మరేదీ లేదు, ఈ కారణంగానే అల్లా

తనకుతానే స్థుతించుకున్నాడు, అల్లా కన్నా ఎక్కువ స్వాభిమానం కలవారెవరూ లేరూ అందువల్లనే హేయమైన పనులను అతడు నిషేదించాడు". (సహీహ్ ముస్లిం , హదీసు నెంబరు 32-(2760), సహీహ్ బుఖారీ హదీసు నెంబరు 5220, ఈ హదీసులోని పదాలు ముస్లిం లోనివి)

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. విధేయత, ఆరాధన, స్మరణను ఇష్టపడినట్లే అల్లాహ్ తనను స్థుతించడాన్ని, కృతజ్ఞతలు తెలుపుకోవడాన్ని కూడా ఇష్టపడతాడు, అందువల్ల ఒక విశ్వాసి విధేయత, ఆరాధనలతో పాటు అల్లాను ఎక్కువగా స్థుతించాలి దీనివల్ల సృష్టికర్తతో సంబంధము మరింత బలపడి జీవితం మరింత శుభప్రదంగా మారుతుంది.
2. మన స్థుతి వల్ల అల్లాకు ఎటువంటి లాభం జరగదు, మనకే దాని ప్రయోజనం చేకూరుతుంది, అతని సంతుష్టతతో జీవితం ఎల్లవేళలా సన్మార్గంలో నడుస్తుంది.

## 22

عَنْ عَبْدِ اللهِ بْنِ عُمَرَ ﵄ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «**لاَ يَبِعْ بَعْضُكُمْ عَلَى بَيْعِ بَعْضٍ، وَلاَ يَخْطُبْ بَعْضُكُمْ عَلَى خِطْبَةِ بَعْضٍ**». (صحيح مسلم، رقم الحديث ٤٩ -(١٤١٢))، وصحيح البخاري، رقم الحديث ٥١٤٢، واللفظ لمسلم).

అబ్దుల్లా బిన్ ఉమర్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు, ఒక వ్యక్తి మరో వ్యక్తితో ఏమైనా అమ్మక లావాదేవీ జరుపుతున్నపుడు అదే చోట మరో వ్యక్తి అదే విషయంలో మరో లావాదేవీ జరుపకూడదు. అలాగే ఒక వ్యక్తి ఒకచోట పెళ్లి సంబంధం పంపి ఉన్నప్పుడు (ఆ వ్యవహారం నడుస్తున్నపుడు) ఆదేచోట మరొకరు పెళ్లిసంబందం పంపకూడదు. (సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 49-(1412), సహీహ్ బుఖారి హదీసు నెంబరు5142, హదీసులోని వాఖ్యలు ముస్లింలోనివి).

ప్రముఖ సహాబీ అబ్దుల్లా బిన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రదియల్లాహు అన్హు: వీరు తండ్రితో పాటు చిన్నతనంలోనే ఇస్లాం స్వీకరించారు, హిజ్రత్ సమయంలో తన తండ్రి కంటే ముందు మదీనా వలస వెళ్ళారు, మొదటగా ఖందక్ యుద్ధంలో పాల్గొన్నారు, ఆ తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పాల్గొన్న ప్రతి

యుద్ధంలోనూ వారితో పాటు ఉన్నారు, అలాగే ఈజిప్టు, షాం(మధ్య ప్రాచ్య దేశాలు), ఇరాక్, బస్రా, ఫారస్ (ఇరాన్) లాంటి పెద్ద పెద్ద ఇస్లాం దండయాత్రలలో పాల్గొన్నారు. వ్యక్తిగతంగా ఎంతో ధైర్య సాహసాలు కలిగి ఉండేవారు అలాగే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల్లో మంచి ధర్మజ్ఞానం కలిగిన వ్యక్తిగా మరియు విద్వాంసుడిగా కూడా మంచి స్థానం కలిగి ఉండేవారు. వీరి ద్వారా 2630 హదీసులు ఉల్లేఖించ బడ్డాయి. ఆరాధనలలో, భక్తిలో ఆదర్శులుగా చెప్పబడేవారు తన 86 వ ఏట హిజ్రీ సఖం 73 లో మరణించారు.

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యాపార లావాదేవి జరుగుతున్నప్పుడు మధ్యలో మరోవ్యక్తి అదే లావాదేవీలో జోక్యం చేసుకోకూడదు.
2. ఒక వ్యక్తి ఒక చోట పెళ్లి సంబంధం పంపినప్పుడు అదే చోట మరో వ్యక్తి పెళ్లి సంబంధం పంపడం నిషిద్ధం, ప్రత్యేకించి ఆ సంబంధం కుదురిపోయినప్పుడు.
3. సమాజంలోని వ్యక్తుల మధ్య అసూయ, ద్వేషం రాగలిగే ద్వారాలన్నీ ఇస్లాం మూసివేస్తుంది, ఈ సంస్కారాన్ని ఇస్లాం తనను అనుసరించే వారికి నేర్పుతుంది.

# 23

عَنْ سَعْدِ بْنِ أَبِيْ وَقَّاصٍ ﷛، قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ ﷺ يَقُوْلُ: «إِنَّ اللهَ يُحِبُّ الْعَبْدَ التَّقِيَّ، الْغَنِيَّ، الْخَفِيَّ». (صحيح مسلم، رقم الحديث ١١- (٢٩٦٥)).

సాద్ బిన్ అబీ వక్కాస్ రదియల్లాహు అన్'హు వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిస్తున్నప్పుడు నేను ఆలకించాను: "సజ్జనత, ఆత్మసంతృప్తి, ఏకాంతంలో దైవారాధనను కోరుకునే వ్యక్తి అంటే అల్లాకు చాలా ఇష్టం" (సహీహ్ ముస్లిం, హదీసు నెంబరు 11-(2965)).

## ఈ హదీసు ఉల్లేఖకుని క్లుప్త పరిచయం:

అబూ ఇస్'హాక్ సాద్ బిన్ అబూ వక్కాస్ (రదియల్లాహు అన్'హు): వీరు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి మదీనాకు వలస(హిజ్రత్)కు 23 సంవత్సరాల ముందు మక్కాలో జన్మించారు, మొట్టమొదటగా ఇస్లాం స్వీకరించిన వారిలో వీరు కూడా ఒకరు, బ్రతికుండగానే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా

స్వర్గ శుభవార్త అందుకున్న పది మందిలో వీరుకూడా ఒకరు. ఖలీఫా ఉమర్ (రదియల్లాహు అన్'హు) వారు తన మరణానికి ముందు తన తదుపరి ఖలీఫా కోసం ప్రతిపాదించిన ఆరుగురి పేర్లలో వీరి పెరుకూడా ఒకటి

మదీనాకు వలస వెళ్ళిన తరువారు వీరు బద్ర్ మరియు ఇతర యుద్ధాలలో పాల్గొన్నారు, వీరు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి తల్లి గారి బాబాయి(సొంత బాబాయి కాదు) కుమారులలో ఒకరు. అందుకని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని మామయ్యగారూ అని పిలిచేవారు. వీరు ఎంతో ధైర్య సాహసాలు కలిగి ఉండేవారు, గుర్రపు సవారీలో చాలా నేర్పరి. ఉమర్ రదియల్లాహు అన్'హు వారి హాయంలో గొప్ప ఆలోచనాపరుడిగా పేరుగాంచారు, అలాగే కూఫా ప్రాంతం యొక్క గవర్నర్'గా కూడా సేవలందించారు. తరువాతి కాలంలో రేకెత్తిన కల్లోలాలనుండి వీరు దూరంగా ఉన్నారు

మొత్తం 270 హదీసులు వీరి ద్వారా ఉల్లేఖించబడినవి

మదీనాకు ఏడు మైళ్ళ దూరంలో ఉన్న అకీక్ అనే ప్రాంతంలో హిజ్రీ శకం 55 లో గతించారు, వారి భౌతిక కాయాన్ని మదీనా తీసుకువచ్చి అప్పటి మదీనా గవర్నర్ మార్వాన్' బిన్ హకమ్ జనాజా నమాజు చదివించి బకీగర్కద్ లో ఖననం చేయబడ్డారు, మూహాజిరీన్'లలో చనిపోయినవారిలో వీరు చిట్టచివరివారు.

### ఈ హదీథు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. దైవభీతి, సజ్జనత కలిగిన వ్యక్తిని అల్లా ఎల్లవేళలా ఇష్టపడతాడు, 'తకీ' అనగా బహుదైవారాధన మరియు ఇతర అన్నిరకాల చెడులనుండి తననుతాను కాపాడుకుంటూ సన్మార్గంపై నడిచేవాడు.
2. దైవాదేశాలకు వ్యతిరేకంగా ఉండే ఆస్కారమున్న అనుమానాస్పద పనులనుండి, పాపాల నుండి దూరంగా ఉండాలి.
3. తనకున్నంతలో ఆత్మసంతృప్తితో, కృతజ్ఞతా భావంతో బ్రతకాలి, అత్యవసర పరిస్థితి తప్ప తొందరపడి ఇతరుల ముందు చేయి చాపకుండా సహనంతో, మరింత కష్టపడుతూ స్వాభిమానంతో ముందుకు సాగాలి.

## 24

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ، عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «إِنَّ سُورَةً فِي الْقُرْآنِ ثَلَاثُونَ آيَةً، شَفَعَتْ لِصَاحِبِهَا؛ حَتَّى

غُفِرَ لَهُ، ﴿تَبَٰرَكَ ٱلَّذِى بِيَدِهِ ٱلۡمُلۡكُ﴾ [الملك: ١]. (سنن ابن ماجه، رقم الحديث ٣٧٨٦، و سنن أبي داود، رقم الحديث ١٤٠٠، وجامع الترمذي، رقم الحديث ٢٨٩١، واللفظ لابن ماجه، قَالَ الإمام الترمذي عن هذا الحديث: بأنه حديث حسن، وصححه الألباني).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: ఖురానులో ముప్పై ఆయతులు గల ఒక సూరా ఉంది, అది తన పారాయణం చేసే వ్యక్తిని పూర్తిగా క్షమించబడే దాకా అల్లా వద్ద సిఫార్సు చేస్తుంది. (అనగా సూరా ముల్క్). ﴿تَبَارَكَ الَّذِي بِيَدِهِ الْمُلْكُ﴾. (సునన్ ఇబ్న్ మాజా హదీసు నెంబరు 3786, సునన్ అబూదావూద్ హదీసు నెంబరు 1400, జామే తిర్మిజీ హదీసు నెంబరు 2891, ఈ హదీసులోని వాఖ్యాలు ఇబ్నెమాజాలోనివి. ఇమామ్ తిర్మిజీ ఈ హదీసు గురించి హసన్ అని తెలిపారు, నాసిరుద్దీన్ అల్బాని వారు దీనిని సహీహ్'గా నిర్ధారించారు).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

సూరా ముల్క్ యొక్క ప్రాముఖ్యత

1. ఈ హదీసులో సూరా ముల్క్ యొక్క కొన్ని ప్రాముఖ్యతలను తెలుపబడింది.
2. ఎవరైతే దీనిని పఠిస్తారో మరియు దాని ప్రకారం అమలు చేస్తారో ప్రళయదినాన ఈ సూరా వారికోసం అల్లా వద్ద సిఫార్సు చేస్తుంది.

# 25

عَنْ بُرَيْدَةِ بْنِ الحُصَيْبِ الأَسْلَمِيِّ ﷺ، قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «**الْعَهْدُ الَّذِي بَيْنَنَا وَبَيْنَهُمْ: الصَّلَاةُ؛ فَمَنْ تَرَكَهَا؛ فَقَدْ كَفَرَ**». (جامع الترمذي، رقم الحديث ٢٦٢١، وسنن ابن ماجه، رقم الحديث ١٠٧٩، قال الإمام الترمذي عن هذا الحديث: بأنه حسن صحيح غريب، وصححه الألباني).

బురైదా బిన్'హుసైబ్ అస్సుల్లమీ వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: వారికీ(అవిశ్వాసులు) మనకు మధ్య ఉన్న వ్యత్యాసం కేవలం 'నమాజు' మాత్రమే. ఎవరైతే దీనిని వదిలేశాడో అతను అవిశ్వాసానికి గురైనట్లే. (జామే తిర్మిజీ హదీసు నెంబరు: 2621, సునన్ ఇబ్నెమాజాలో హదీసు నెంబరు 1079, ఈ హదీసు గురించి ఇమామ్ తిర్మిజీ వారు హసన్, సహీహ్, గరీబ్ అని తెలిపారు. షేక్ అల్బాని వారు ఈ హదీసును సహీహ్'గా నిర్ధారించారు).

### ఈ హదీథు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ముస్లిం మరియు ముస్లిమేతరుని మధ్య వ్యత్యాసం సమాజు మాత్రమేనని ఇస్లాం చెబుతున్నది.
2. నమాజు విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యంగా ఉండకూడదని ఈ హదీసు తెలుపుతున్నది.
3. నమాజు అనేది దైవ ధర్మమైన ఇస్లాంకు ఆత్మ వంటిది, దానిని వీడితే ఒక మనిషికి ఇస్లాంతో ఎటువంటి సంబంధమనేదే మిగలదు.

## 26

**عَنْ مُعَاذٍ ﵁ قَالَ: خَرَجْنَا مَعَ رَسُوْلِ اللهِ ﷺ فِيْ غَزْوَةِ تَبُوْكَ؛ فَكَانَ يُصَلِّي الظُّهْرَ وَالْعَصْرَ جَمِيْعًا، وَالْمَغْرِبَ وَالْعِشَاءَ جَمِيْعًا** . (صحيح مسلم، رقم الحديث ٥٢- (٧٠٦)).

మాజ్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: మేము ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో తబూక్ యుద్ధానికి బయలుదేరాము, అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు జొహ్ర్, అసర్ నమాజులను కలిపి చదివేవారు మరియు మగ్రిబ్, ఇషా నమాజులను కూడా కలిపి చదివేవారు. (సహీహ్ ముస్లిం, హదీసు నెంబరు 52-(706).

### ఈ హదీథు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఇస్లాం అర్థంచేసుకోవడానికి, అమలు చేయడానికి చాలా తేలికైన ధర్మం, మనం మోయగలిగే భారాన్ని మాత్రమే అల్లాహ్ ధర్మపరంగా మనపై మోపాడు.
2. దూర ప్రయాణం ఎల్లప్పుడూ కష్టతరం ఉంటుంది కాబట్టి జుహ్ర్-అసర్ మరియు మగ్రిబ్-ఇషా నమాజులను కలిపి చదువుకునే సౌలభ్యం ఇస్లాం ఇస్తోంది.
3. ఈ అనుమతి కేవలం ప్రయాణంలో మాత్రమే, స్థానికంగా ఉన్నప్పుడు కాదు.

# 27

عَنْ عَائِشَةَ ﵂، قَالَتْ: سَمِعْتُ رَسُوْلَ اللَّهِ ﷺ يَقُوْلُ: «**مَنِ الْتَمَسَ رِضَا اللَّهِ بِسَخَطِ النَّاسِ كَفَاهُ اللَّهُ مُؤْنَةَ النَّاسِ، وَمَنِ الْتَمَسَ رِضَا النَّاسِ بِسَخَطِ اللَّهِ؛ وَكَلَهُ اللَّهُ إِلَى النَّاسِ**». (جامع الترمذي، رقم الحديث ٢٤١٤، سكت الإمام الترمذي هنا ولم يقل عن هذا الحديث شيئا، وصححه الألباني).

ఆయెషా (రదియల్లాహు అన్'హా) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించడాన్ని నేను ఆలకించాను: "ఎవరైతే మనుషుల ఆగ్రహం ద్వారా అల్లా యొక్క సంతుష్ఠతను కోరుకుంటాడో అతని జీవితానికి అల్లా సరిపోతాడు, ఎవరైతే అల్లా ఆగ్రహం ద్వారా జనుల సంతుష్ఠతను కోరుకుంటాడో అతన్ని అల్లాహ్' ఆ జనులకే అప్పగించేస్తాడు. (జామే తిర్మిజీ, హదీసు నెంబరు 2414, ఇమామ్ తిర్మిజీ వారు ఈ హదీసు గురించి ఎటువంటి వ్యాఖ్యానం చేయలేదు, షేక్ నాసిరుద్దీన్ అల్బాని వారు ఈ హదీసును సహీహ్'గా నిర్ధారించారు).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. సృష్టికర్త అయిన అల్లాపై దాసులకు ప్రాధాన్యం ఇవ్వకూడదు.
2. విధేయత మరియు ఆరాధన అనేది కేవలం అల్లాకు మాత్రమే ఉండాలి.
3. ఎల్లప్పుడూ సృష్టికర్తకు మాత్రమే లొంగాలి, ఆరాధించాలి అంతేతప్ప సృష్టిని ఆరాధించకూడదు.

# 28

عَنْ أَبِيْ ذر ﵁ قَالَ: قَالَ لِيْ رَسُوْلُ اللهِ ﷺ: «**اتَّقِ اللهَ حَيْثُمَا كُنْتَ، وَأَتْبِعِ السَّيِّئَةَ الحَسَنَةَ؛ تَمْحُهَا، وَخَالِقِ النَّاسَ بِخُلُقٍ حَسَنٍ**». (جامع الترمذي، رقم الحديث ١٩٨٧، قال الإمام الترمذي عن هذا الحديث بأنه: حسن صحيح، وحسنه الألباني).

అబూ జర్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు: నువ్వెక్కడున్నా అల్లాతో భయపడుతూ ఉండూ, నీ ద్వారా (ఏదైనా) తప్పు జరిగితే వెనువంటనే ఏదైనా సత్కార్యం చేయి మరియు జనుల పట్ల సత్'ప్రవర్తన కలిగి ఉండు. (జామే తిర్మిజీ హదీసు నెంబరు 1987, ఈ హదీసు గురించి ఇమామ్ తిర్మిజీ వారు హసన్, సహీహ్ అని తెలిపారు. అల్లామా నాసిరుద్దీన్ అల్బాని వారు దీనిని హసన్'గా నిర్ధారించారు).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. 'తక్వా' అనగా అన్నిరకాల చెడుల నుండి తనను తాను కాపాడుకుంటూ దైవాభీష్టానికి అనుగుణంగా జీవితం గడపడం. దీని ద్వారా మనిషి నరకాగ్ని నుండి తనను తాను కాపాడుకోగలుగుతాడు.
2. తోటి మానవులతో ఎల్లప్పుడూ సత్ప్రవర్తన కలిగి ఉండాలి, వారిని ఎన్నడూ బాధించకూడదు, అందరి పట్ల క్షమాగుణం కలిగి ఉండాలి, కష్ట సమయాలలో వారిని ఆదుకోవాలి.
3. సత్కార్యాలు పాపాలను తుడిచిపేస్తాయి, ఇది తన దాసులపై అల్లాహ్ చూపిన కరుణ.
4. ప్రాపంచిక, ధార్మిక అన్నీ విషయాలలో ఎల్లవేళలా సత్ప్రవర్తను కలిగి ఉండాలి.

## 29

عَنْ عَائِشَةَ ﵂ قَالَتْ: كَانَ النَّبِيُّ ﷺ يَقُوْلُ فِيْ رُكُوْعِهِ وَسُجُوْدِهِ: «**سُبْحَانَكَ اَللَّهُمَّ رَبَّنَا وَبِحَمْدِكَ، اَللَّهُمَّ اغْفِرْ لِيْ**». (صحيح البخاري، رقم الحديث ٧٩٤، وصحيح مسلم، رقم الحديث ٢١٧ - (٤٨٤)، واللفظ للبخاري).

ఆయెషా (రదియల్లాహు అన్'హా) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు రుకూ మరియు సాష్టాంగం (సజ్దా) లో ఈ దుఆ చదివేవారు: "సుబ్'హానక అల్లాహుమ్మ రబ్బనా వబిహందిక, అల్లాహుమ్మగ్'ఫిర్లీ" (ఓ మా ప్రభువా సర్వస్తుతులతో కూడుకున్న పరమ పవిత్రత(అన్నిరకాల బలహీనతల నుండి అతీతమైనవాడు)నీదే, ఓ అల్లా నన్ను క్షమించు). (సహీహ్ బుఖారీ హదీసు నెంబరు 794, మరియు సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 217-(484), ఈ హదీసులోని పదాలు బుఖారీ లోనివి).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఈ దుఆను రుకూ మరియు సజ్దా రెండుచోట్లా చదవవచ్చు.
2. ఈ సంధర్భంలో చదివే దుఆలు ఇవే కాకుండా వేరే కూడా ఉన్నాయి.

# 30

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ، عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «**مَنْ غَدَا إِلَى الْمَسْجِدِ وَرَاحَ، أَعَدَّ اللهُ لَهُ نُزُلَهُ مِنَ الْجَنَّةِ، كُلَّمَا غَدَا أَوْ رَاحَ**». (صحيح البخاري، رقم الحديث ٦٦٢، وصحيح مسلم، رقم الحديث ٢٨٥- (٦٦٩)، واللفظ للبخاري).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: ఎవరైతే పొద్దునా మరియు మద్యాహ్నం మసీదుకు వెళతాడో అతనికోసం అల్లా స్వర్గంలో గౌరవప్రదమైన, ఉన్నతమైన స్థానాన్ని మరియు ఆతిద్యాన్ని ఏర్పాటు చేస్తాడు. పొద్దునా, మాద్యాహ్నం అతను (మసీదుకు) వెళ్ళిన ప్రతీసారీ అల్లా ఈ ఏర్పాటు చేస్తాడు. (సహీహ్ బుఖారీ హదీసు నెంబరు 662, మరియు సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 285-(669), ఈ హదీసులోని వాఖ్యాలు బుఖారీలోనివి).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. సృష్టికర్త అయిన అల్లాహ్ ఆరాధన మరియు ధర్మం పై నడిచే విషయంలో మసీదులు అత్యంత కీలకమైనవి.
2. ప్రతి నమాజుకు సమయంలో ఈ దైవ గృహానికి వెళ్ళేవారికోసం అల్లాహ్ తన స్వర్గంలో ప్రత్యేక ఆతిద్యాన్ని సిద్ధపరుస్తాడు, ఇహపరలోకంలో మంచి సాఫల్యాన్ని ప్రసాదిస్తాడు.
3. దైవగృహాలైన మసీదులలో ఎల్లప్పుడూ నమాజులను స్థాపించాలి, పరిశుభ్రంగా ఉంచాలి, పరిశుభ్రతతో ప్రవేశించాలి, ఎల్లవేళలా దానిని గౌరవించాలి.

# 31

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ قَالَ: قَالَ رَسُولُ اللَّهِ ﷺ: «**مَنْ أَقَالَ مُسْلِمًا؛ أَقَالَهُ اللَّهُ عَثْرَتَهُ يَوْمَ الْقِيَامَةِ**». (سنن ابن ماجه، رقم الحديث ٢١٩٩، وسنن أبي داود، رقم الحديث ٣٤٦٠، واللفظ لابن ماجه، وصححه الألباني).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం; ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: ఎవరైనా ఒక ముస్లిము తన తోటి ముస్లిముతో

ఏదైనా లావాదేవిని (రద్దు చేయాల్సిన అవసరం ఏర్పడితే) రద్దును అంగీకరిస్తే ప్రళయ దినాన అల్లాహ్ అతని పాపాలు క్షమించివేస్తాడు. (సునన్ ఇబ్నె మాజా, హదీసు నెంబరు 2199. మరియు సునన్ అబూ దావూద్ హదీసు నెంబరు 3460, హదీసులోని పదాలు ఇబ్నె మాజా లోనివి, షేక్ అల్బానీ వారు ఈ హదీసును సహీహ్'గా నిర్ధారించారు).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఏదైనా వ్యాపార లేదా ఇతర లావాదేవిని రద్దు చేసుకోవడం ఉత్తమమైతే ఇరువురి ఇష్టంతో రద్దుచేసుకోవడానికి మొగ్గు చూపడం ఉత్తమం.
2. రద్దు చేసుకోవడంలోనే తోటి సోదరుని ప్రయోజనం ఉంటే దయతలచి అతని ఇబ్బందిని తొలగించాలి. అలా చేయడంవలన అల్లా కూడా ఇతని ఇబ్బందులను తొలగిస్తాడు.
3. ఉదాహరణకు ఒక వ్యక్తి మరోవ్యక్తితో ఏదైనా కొన్న తరువాత వ్యక్తిగత కారణాలవల్ల దానిని తిరిగి ఇచ్చేయ దలచుకుంటుంటే దానికి సహకరించాలి.

# 32

عَنْ جَابِرِ بْنِ عَبْدِ اللَّهِ ﵄ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ : «**إِذَا وَزَنْتُمْ فَأَرْجِحُوْا**». (سنن ابن ماجه، رقم الحديث ٢٢٢٢، وصححه الألباني).

జాబిర్ బిన్ అబ్దుల్లా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: "మీరు తూకం వేసేటప్పుడు కుంచెం ఎక్కువ (కొసరు) తూయండి". (సునన్ ఇబ్నె మాజా, హదీసు నెంబరు 2222, నాసిరుద్దీన్ అల్బానీ వారు ఈ హదీసును సహీహ్'గా నిర్ధారించారు).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. నిజమైన విశ్వాసి ఎల్లప్పుడూ న్యాయం, నిజాయితీ కలిగి ఉంటాడు. తూకమేసినప్పుడు కస్టమర్'కు కొసరుగా కొంచెం ఎక్కువగానే ఇవ్వాలి తప్ప తక్కువ ఇవ్వకూడదు, తక్కువ ఇవ్వడం అనేది నిజాయితీ, న్యాయానికి విరుద్ధం. కావాలని తూకంలో తగ్గించి వేయడమనేది మహా పాపంగా ఇస్లాం పరిగణిస్తుంది.
2. ఒక విశ్వాసి అయిన ముస్లిము ఎల్లప్పుడూ ఒకరికి లాభం కలిగించాలిగానీ నష్టం కలిగించకూడదు.

3. తూకంలో అపమార్గం తోక్కేవారు తీసుకునేటప్పుడు పూర్తిగా తీసుకుంటారు, కానీ ఇతరులకు ఇచ్చే సమయంలో వారి హక్కును తినేయడానికి ప్రయత్నిస్తారు. ఇలాంటి వారికి సృష్టికర్త అయిన అల్లాహ్ యొక్క శిక్ష ఎదురు చూస్తున్నది.

# 33

عَنْ أَبِي مُوسَى ﷺ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «**الْمُؤْمِنُ لِلْمُؤْمِنِ كَالْبُنْيَانِ يَشُدُّ بَعْضُهُ بَعْضاً**».

(صحيح البخاري، رقم الحديث ٢٤٤٦، وصحيح مسلم، رقم الحديث ٦٥ – (٢٥٨٥)، واللفظ لمسلم).

అబూ మూసా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: "ఒక విశ్వాసి వేరొక విశ్వాసికి పునాది రాయి వంటి వాడు, ఒక రాయి వేరొక రాయిని పతిష్ట పరుస్తూ ఉంటుంది". (సహీహ్ బుఖారీ, హదీసు నెంబరు 2446, మరియు సహీహ్ ముస్లిం, హదీసు నెంబరు 65-(2585), ఈ హదీసులోని పదాలు ముస్లింలోనివి).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఒకవిశ్వాసి ఎల్లప్పుడూ తన తోటివారికి అన్నిరకాలుగా సహకరించడానికి సిద్ధంగా ఉండాలి, కరుణ, దయ కలిగి ఉండాలి, ఒకరినొకరు కష్టాల్లో ఆదుకోవాలి, అలాగే ఎవరైనా చెడు మార్గంలో వెళుతుంటే ప్రేమతో నచ్చజెప్పి సరైన మార్గంలో తీసుకురావడానికి ప్రయత్నించాలి.
2. పునాది రాళ్ళు కట్టడాన్ని నిలబెట్టడానికి ఎలా ఒకదానికొకటి కలసిగట్టుగా ఉంటాయో అలాగే విశ్వాసులండరూ ఒకరినొకరు కలగలసి ఉండాలి, దానివల్ల అల్లాహ్ ఇహపర లోకాల్లో ఎన్నో ప్రయోజనాలు, శుభాలు కలుగజేస్తాడు.

# 34

عَنِ الْمِقْدَادِ بْنِ الْأَسْوَدِ ﷺ، قَالَ أَيْمُ اللهِ لَقَدْ سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «**إِنَّ السَّعِيدَ لَمَنْ جُنِّبَ الْفِتَنَ، إِنَّ السَّعِيدَ لَمَنْ جُنِّبَ الْفِتَنُ، إِنَّ السَّعِيدَ لَمَنْ جُنِّبَ الْفِتَنُ، وَلَمَنْ ابْتُلِيَ؛ فَصَبَرَ فَوَاهًا**». (سنن أبي داود، رقم الحديث ٤٢٦٣، وصححه الألباني).

మిక్'దాద్ బిన్ అస్వద్ (రదీయల్లాహు అన్'హు) వారి ఉల్లేకణం: దైవ ప్రమాణంగా

చెబుతున్నాను, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించడం నేను విన్నాను : "కఠినమైన వివాదాస్పద అంశాల (కఠిన పరీక్షల) నుండి దూరంగా ఉండే వ్యక్తి నిశ్చయంగా భాగ్యవంతుడు, కఠినమైన వివాదాస్పద అంశాల (కఠిన పరీక్షల) నుండి దూరంగా ఉండే వ్యక్తి నిశ్చయంగా భాగ్యవంతుడు, కఠినమైన వివాదాస్పద అంశాల (కఠిన పరీక్షల) నుండి దూరంగా ఉండే వ్యక్తి నిశ్చయంగా భాగ్యవంతుడు, అయితే (దురదృష్టవశాత్తూ )ఎవరైనా ఇలాంటి బాధాకరమైన పరిస్థితుల్లో చిక్కుకుంటే వాటిని సహనంతో ఎదుర్కునేవాడు ఎంతో ఉత్తమమైనవాడు. (సునన్ అబూ దావూద్, హదీసు నెంబరు 4263, షేక్ అల్బానీ రహిమహుల్లాహ్ ఈ హదీసును సహీహ్'గా నిర్ధారించారు).

## ఈ హదీథు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. కఠినమైన వివాదాస్పద అంశాలు(ఫిత్నా), కల్లోలాలు, ఉపద్రవాల నుండి దూరంగా ఉండే వ్యక్తి నిశ్చయంగా అదృష్టవంతుడు.
2. ఇస్లాం కరుణ, శాంతి కలిగిన ధర్మం, అందువల్లనే ఇటువంటి విపత్కర విషయాలనుండి దూరంగా ఉండడం ఉత్తమమని బోధిస్తోంది.

   దీని గురించి అల్లాహ్ ఇలా ఉపదేశిస్తున్నాడు: "ఏ ఉపద్రవమైతే మీలోని దుర్మార్గులకు మాత్రమే పరిమితం కాకుండా (సాధారణంగా సమాజంలోని వారందరినీ) కబళిస్తుందో దాని బారి నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోండి, అల్లా చాలా కఠినంగా శిక్షించేవాడన్న సంగతిని తెలుసుకోండి". (8-25).
3. ఎవరైనా అనుకోకుండా ఇటువంటి వాటిలో చిక్కుకుంటే అయినంతమేరా సత్కార్యాలు చేస్తూ, దైవారాధనలో గడుపుతూ సహనం వహించాలి.

## 35

عَنْ أَبِيْ هُرَيْرَةَ ﵁، قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «مَنْ جَلَسَ فِيْ مَجْلِسٍ؛ فَكَثُرَ فِيْهِ لَغَطُهُ؛ فَقَالَ قَبْلَ أَنْ يَقُوْمَ مِنْ مَجْلِسِهِ ذَلِكَ: سُبْحَانَكَ اللَّهُمّ وَبِحَمْدِكَ أَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ أَنْتَ أَسْتَغْفِرُكَ وَأَتُوْبُ إِلَيْكَ، إِلاَّ غُفِرَ لَهُ مَا كَانَ فِيْ مَجْلِسِهِ ذَلِكَ». (جامع الترمذي، رقم الحديث ٣٤٣٣، قال الإمام الترمذي عن هذا الحديث: بأنه حسن صحيح غريب، وصححه الألباني).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ఉపదేశించారు: నలుగురు కలసి కూర్చుని మాట్లాడుకునే

సంధర్భంలో అనవసరమైన మాటలు ఎక్కువైపోయినప్పుడు అక్కడనుండి లేచి వెళ్ళేముందు ఈ దుఆ చదవండి: "సుబ్'హానక అల్లాహుమ్మ వబిహందిక అష్'హదు అన్'లాయిలాహా ఇల్లా అంత అస్తగ్'ఫిరుక వ అతూబు ఇలైక". (సర్వస్థుతులతో కూడిన పరమ పవిత్రత(అన్ని రకాల బలహీనతల నుండి అతీతమైనవాడు)నీదే, నీవు తప్ప వేరే ఆరాధ్య దైవం లేదని నేను సాక్ష్యమిస్తున్నాను, నిన్నే క్షమాపణ వేడుకుంటున్నాను మరియు నీ ముందు వగచుతూ ప్రాశ్చాత్తాపం చెందుతున్నాను).

(ఈ దుఆ ద్వారా) మాటలలో జరిగిన పాపాలు తప్పకుండా క్షమింపబడతాయి. (జామే తిర్మిజీ, హదీసు నెంబరు 3433, ఇమామ్ తిర్మిజీ వారు ఈ హదీసును హసన్, సహీహ్, గరీబ్'గా పేర్కొన్నారు. అల్లామా నాసిరుద్దీన్ అల్బాని వారు దీనిని సహీహ్'గా నిర్ధారించారు).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఒక విశ్వాసి ఏ మాత్రం ఖాళీ సమయం దొరికినా అన్నీ సందర్భాలలో దైవస్మరణ చేస్తుండాలి.
2. మాటల దరిమిలా అనుకోకుండా ఏమైనా చెడు మాటలు దొర్లితే ఈ దుఆ ద్వారా ఆ పాపాలు క్షమించబడతాయి, అయితే కావాలని చెడు మాట్లాడుకుంటూ చివరిలో ఈ దుఆ చదివితే సరిపోతదనుకుంటే మాత్రం అది పొరపాటే, ఇలాంటివి అల్లాకు ఆగ్రహం కలిగిస్తాయి, ఏదైనా శిక్షకు కూడా గురవ్వవచ్చు.

# 36

عَنْ أُسَامَةَ بن زيدٍ رَضِيَ اللهُ عَنْهُمَا، أنَّ النَّبِيَّ ﷺ قَالَ: «لاَ يَرِثُ الْمُسْلِمُ الْكَافِرَ، وَلاَ الْكَافِرُ الْمُسْلِمَ». (صحيح البخاري، رقم الحديث ٦٧٦٤، وصحيح مسلم، رقم الحديث ١ - (١٦١٤)، واللفظ للبخاري).

ఉసామా బిన్ జైద్ (ర) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు "ఒక ముస్లిము ఒక అవిశ్వాసికి మరియు ఒక అవిశ్వాసి ఒక ముస్లిముకి వారసుడు కాజాలదు". (సహీహ్ బుఖారి హదీసు నెంబరు 6764, సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 1-(1614), ఈ హదీసులోని పదాలు బుఖారీలోనివి).

## హదీసి ఉల్లేఖకుని క్లుప్త పరిచయం:

ఉసామా బిన్ జైద్(రదియల్లాహు అన్'హు): వీరు ఎంతో ధైర్య సాహసాలు కలిగి, ఎంతో వివేకమూ తెలివి తేటలు కలిగి ఉండడంతో పాటు ఎంతో దైవ

భీతి కలిగిన వ్యక్తిగా ఉన్నారు. అందరూ వీరిని ఎంతో ఇష్టపడేవారు, ఇంతో తక్కువ వయస్సులోనే ఎన్నో సుగుణాలతో తన వ్యక్తిత్వాన్ని మలచుకున్నారు. ఇటువంటి ఎన్నో అధ్భూతమైన లక్షణాల కారణంగా తక్కువ వయస్సు అయినా కూడా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు వీరిని యుద్ధంలో సైన్యాధిపతిగా నియమించారు, అప్పుడు వారి వయస్సు కేవలం 20 సంవత్సరాలు. ఆ సమయంలో మంచి అనుభవం కలిగిన, పెద్దపెద్ద వారున్నా కూడా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు వీరినే ఎంచుకున్నారు. ఈ సైన్యం బయలుదేరక ముందే మహా ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు తుదిశ్వాస విడిచారు, ఆ తరువాత ఖలీఫా అబూబక్ర్ సిద్దీక్ (రదియల్లాహు అన్'హు) వారు వీరిని అదే స్థాయిలో యుద్ధానికి పంపారు, ఆ సమయంలో ఉసామా బిన్ జైద్ వారు తనకు తోడుగా ఉమర్ (రదియల్లాహు అన్'హు) వారిని తీసుకెళ్లడానికి ఖలీఫా అబూబక్ర్ వారిని అనుమతి అడిగారు. ఉసామా బిన్ జైద్ వారి నాయకత్వంలో వెళ్ళిన ఈ సైన్యం సురక్షితంగా తిరిగివచ్చింది

ఖలీఫా ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్' రదియల్లాహు అన్'హు హత్యకు గురైన తరువాత రేకెత్తిన కల్లోలాల నుండి వీరు దూరంగా ఉనారు, ఆ సమయంలో డెమస్కాస్ ప్రాంతానికి దగ్గరలోని ఒక ప్రాంతంలో నివాసం ఉన్నారు, ఆ తరువాత మరలా మదీనా తిరిగివచ్చారు. తన 61 వ ఏటా హిజ్రీ శఖం 54 లో మదీనా దగ్గరలోని జర్ఫ్ అనే పాంతంలో మరణించారు, మదీనాలో ఖననం చేయబడ్డారు.

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఒక ముస్లిము ఒక అవిశ్వాసికి(కాఫిర్) అలాగే ఒక అవిశ్వాసి ఒక ముస్లిముకు వారసుడు కాజాలడు, ఆస్తి పంచక ముందే అతను ఇస్లాం స్వీకరించినా స్వీకరించక పోయినా సరే. ఇదే ఆదేశం ముర్'తద్(ధర్మాన్ని వీడి వెళ్ళిపోయినవాడు)కు కూడా వర్తిస్తుంది. ధర్మ పండితుల మెజారిటీ వర్గం దీనినే ధృవీకరిస్తోంది.
2. ఈ విషయంలో పండితులలో భిన్న ఆలోచనలు కూడా ఉన్నాయి, ఒక ముస్లిము కాఫిర్'కు వారసులవ్వవచ్చు కానీ ఒక కాఫిర్' ముస్లిముకు వారసుడు కాలేడని కొందరి అభిప్రాయం. అంటే ఆస్తి పంచకముందే ఎవరైనా ఇస్లాం స్వీకరిస్తే ఆ ఆస్తికి అతడు అర్హుడవుతాడు లేకుంటే లేదు.
3. వారసత్వం, ఆస్తి పంపకానికి సంబందించి అన్ని విషయాలను ఇస్లాం చాలా స్పష్టంగా విశదపరచింది, ఈ విషయంలో ఎక్కడా కూడా ఎటువంటి గందరగోళం కనిపించదు, ఇలాంటి స్పష్టత మరే మతంలో కనిపించదు.

# 37

عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «إِذَا تَشَهَّدَ أَحَدُكُمْ؛ فَلْيَسْتَعِذْ بِاللهِ مِنْ أَرْبَعٍ، يَقُوْلُ: اَللَّهُمَّ إِنِّي أَعُوْذُ بِكَ مِنْ عَذَابِ جَهَنَّمَ، وَمِنْ عَذَابِ الْقَبْرِ، وَمِنْ فِتْنَةِ الْمَحْيَا وَالْمَمَاتِ، وَمِنْ شَرِّ فِتْنَةِ الْمَسِيحِ الدَّجَّالِ». (صحيح مسلم، رقم الحديث ١٢٨– (٥٨٨)، وصحيح البخاري، رقم الحديث ١٣٧٧، واللفظ لمسلم).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: మీరు (నమాజులోని) తషహ్హుద్ స్థితిలో ఉన్నప్పుడు ఈ నాలుగు విషయాల నుండి అల్లాను శరణు వెడుకోండి: " అల్లాహుమ్మ ఇన్నీ అఊజుబిక మిన్ అజాబి జహన్నం, వమిన్ అజాబిల్ ఖబ్రి, వమిన్ ఫిత్నాతిల్ మహ్'యా వల్ మమాతి, వమిన్ షర్రి ఫిత్నతిల్ మసీహిద్దజ్జాల్ " (ఓ అల్లాహ్! నేను నీ శరణు వేడుతున్నాను నరకయాతన నుండి మరియు సమాధి యాతన నుండి, శరణువేడుకుంటున్నాను జీవన్మరణాల కీడు నుండి మరియు మసీహ్ దజ్జాల్ ఉపద్రవం నుండి). (సహీహ్ ముస్లిం , హదీసు నెంబరు128-(588), సహీహ్ బుఖారీ, హదీసు నెంబరు 1377, ఈ హదీసులోని వాఖ్యాలు ముస్లిం లోనివి).

## ఈ హదీథు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఈ నాలుగు విషయాలలో అల్లాహ్ యొక్క శరణు వేడుకోవడంలో అల్లాహ్ ముందు దాసుని యొక్క దాస్యం మరియు వినయవినమ్రతలు వ్యక్తమవుతున్నాయి.

2. ఈ దుఆ నమాజు యొక్క చివరి తషహ్హుద్' లో చదవాలి.

3. ఈ హదీసు ద్వారా మసీహ్'దజ్జాల్ ఉనికి ఆధారం లభిస్తుంది. మానవ చరిత్రలోనే అత్యంత కఠిన పరీక్షను, ఉపద్రవాన్ని ఇతని ద్వారా మనుషులు ఎదుర్కొంటారు. కల్లోలాలను సృష్టించే సామర్ధ్యం అల్లాహ్ ద్వారా ఇతడికి లభించి ఉంటుంది.

4. ఇక్కడ సమాధి అంటే 'బర్'జక్ అనబడే లోకంలో ఆత్మ ఉండే ప్రదేశం, మరణం మరియు ప్రళయం సంభవించడానికి మధ్యలో ఉండే స్థితిని బర్'జక్ అంటారు. సమాధి శిక్ష అంటే ఆ బర్'జక్'లో జరిగే శిక్ష. సజ్జనులు ఇదే బర్'జక్'లో సుఖంగా ఉంటారు.

# 38

عَنْ جَابِرٍ ﵁ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «**يُحْشَرُ النَّاسُ عَلَى نِيَّاتِهِمْ**». (سنن ابن ماجه، رقم الحديث ٤٢٣٠، وصححه الألباني، وصحيح مسلم، جزء من رقم الحديث ٨٣ – (٢٨٧٨)، واللفظ لابن ماجه).

జాబిర్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు: (ప్రళయ దినాన) జనులు వారి వారి సంకల్పాలకు తగ్గట్టుగా లేపబడతారు". (సునన్ ఇబ్న్ మాజా, హదీసు నెంబరు 4230, షేక్ అల్బాని దీనిని సహీహ్'గా నిర్ధారించారు. సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 83-(2878), ఈ హదీసులోని పదాలు ఇబ్నెమాజాలోనివి).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఈ హదీసు ద్వారా ఇస్లాం'లో నియ్యత్(సంకల్పం) యొక్క ప్రాముఖ్యత తెలుస్తోంది, సృష్టి కర్త అయిన అల్లాహ్ యొక్క ధర్మం పై అమలు చేయడం అంతా ఈ మనో సంకల్పం పైనే ఆధారపడి ఉంది.
2. ఏదైనా చేయడానికి సంకల్పించడాన్ని 'నియ్యత్' అంటారు.
3. క్రియల సంబంధిత సత్సంకల్పం గురించి ఖురాన్'లో పలుచోట్ల ప్రస్తావించబడింది, అనగా కేవలం 'అల్లాహ్ కోసం', 'ఆఖిరత్ కోసం', 'అల్లాహ్ యొక్క సంతుష్టత కోసం' చేయడం అనే పదాలు ఉపయోగించబడ్డాయి.

# 39

عَنْ جَابِرٍ ﵁، أَنَّ رَسُوْلَ اللهِ ﷺ قَالَ: «**إِنَّ مِنَ اللَّيْلِ سَاعَةً، لَا يُوَافِقُهَا عَبْدٌ مُسْلِمٌ، يَسْأَلُ اللهَ خَيْرًا، إِلَّا أَعْطَاهُ إِيَّاهُ**». (صحيح مسلم، رقم الحديث ١٦٧ – (٧٥٧)).

జాబిర్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు : "(ప్రతి) రాత్రి ఒక శుభ గడియ ఉంటుంది, ఎవరైతే దానిని అందుకుంటారో దానిలో వేడుకున్న ప్రతి మంచి విషయం వారికి తప్పకుండా దక్కుతుంది". (సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 167 – (757)).

ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

### రాత్రిపూట వేడుకోలు(దుఆ) చేయడం పై ప్రోత్సాహం:

1. రాత్రిపూట దుఆ స్వీకరింపబడే శుభఘడియ పొందడానికి రాత్రిళ్ళు దుఆ చేయాలని ఈ హదీసు ప్రోత్సహిస్తోంది.
2. దాసుడు రాత్రిపూట ఎక్కువ భాగం ఆరాధనలో గడపడానికి ప్రతి రాత్రి ఉండే ఈ గడియను అల్లా రహస్యంగా ఉంచాడు.
3. రాత్రి యొక్క చివరి భాగం నుండి ఫజర్ వరకు మరియు ఆ తరువాత దాసుడు వేడుకోలులో గడపాలి, క్షమాపనలు కోరాలి(ఇస్తిగ్ఫార్), ఈ విషయంలో రాత్రి యొక్క మొదటి భాగం కన్నా చివరి భాగం ఉత్తమమైనది.

## 40

عَنْ حُذَيْفَةَ ﷺ قَالَ: **كَانَ النَّبِيُّ ﷺ إِذَا حَزَبَهُ أَمْرٌ صَلَّى**. (سنن أبي داود، رقم الحديث ١٣١٩، وحسنه الألباني).

హుజైఫా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఏదైనా కష్టం ఎదురైనప్పుడు నమాజు చదివేవారు. (సునన్ అబూ దావూద్, హదీసు నెంబరు 1319, షేక్ అల్బాని వారు ఈ హదీసును హసన్'గా నిర్ధారించారు).

### ఈ హదీసు  యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఏదైనా  కష్టం ఎదురైనపుడు నమాజు చదవడం ద్వారా అల్లాహ్ ను సహాయం అర్థించాలి.
2. అల్లా తన గ్రంధమైన  ఖురాన్'లో ఇలా సెలవిచ్చాడు "మీరు ఓర్పు ద్వారా, నమాజు ద్వారా సహాయం అర్థించండి" (1-45)
3. జీవితంలోని పరీక్షా కాలంలో, కష్ట కాలంలో నమాజు ద్వారా శక్తిని పొందాలని ఇస్లాం చెబుతుంది. ఇలాంటి సమయాలలో మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇదే చేసేవారు

## 41

عَنْ عَبْدِاللهِ بْنِ عَبَّاسٍ ﷺ قَالَ: قَالَ رَسُولُ اللَّهِ ﷺ: «الْبَسُوا مِنْ ثِيَابِكُمْ الْبَيَاضَ؛ فَإِنَّهَا مِنْ

**خَيْرِ ثِيَابِكُمْ، وَكَفِّنُوْا فِيْهَا مَوْتَاكُمْ**». (جامع الترمذي، رقم الحديث ٩٩٤، وسنن أبي داود، رقم الحديث ٣٨٧٨، وسنن ابن ماجه، رقم الحديث ١٤٧٢، وقال الإمام الترمذي عن هذا الحديث بأنه: حسن صحيح، واللفظ للترمذي، وصححه الألباني).

అబ్దుల్లా బిన్ అబ్బాస్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు:" మీ దుస్తులలో తెల్లవాటిని ఎంచుకోండి, దుస్తులలో ఇవి ఉత్తమమైనవి. చనిపోయిన వారిని ఈ తెల్లటి వస్త్రాలలో పాతిపెట్టండి". (జామే తిర్మిజీ, హదీసు నెంబరు 994, సునన్ అబూదావూద్, హదీసు నెంబరు 3878, సునన్ ఇబ్నె మాజా హదీసు నెంబరు 1472, ఈ హదీసు ఇమామ్ తిర్మిజీ వారు హసన్, సహీహ్,గా పేర్కొన్నారు. ఈ హదీసులోని పదాలు తిర్మిజీలోనివి. అల్లామా నాసిరుద్దీన్ అల్బాని వారు ఈ హదీసును సహీహ్'గా నిర్ధారించారు).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. తెల్లదుస్తులను ధరించడం, ఎవరైనా చనిపోతే తెల్లటి వస్త్రం తొడగడం ఉత్తమం అని ఈ హదీసు ద్వారా తెలుస్తున్నది.
2. తెల్లటి దుస్తులు పరిశుభ్రమగా, అందంగా కనిపిస్తాయి. ఏదైనా మురికి తగిలితే వెంటనే దానిని శుభ్రపరాచాల్సి వస్తుంది తద్వారా మురికి నుండి దూరంగా ఉండడం తేలికవుతుంది.
3. ఈ తెల్ల దుస్తులు ధరించడం అనేది ఆడా మగా అందరి కోసం చెప్పబడింది, ఇరువురిలో ఒక్కరికే ప్రత్యేకించబడలేదు.

# 42

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ ﷺ، يَقُوْلُ: «**كَانَ رَسُولُ اللهِ ﷺ يُفْطِرُ عَلَى رُطَبَاتٍ قَبْلَ أَنْ يُصَلِّيَ؛ فَإِنْ لَمْ تَكُنْ رُطَبَاتٌ؛ فَعَلَى تَمَرَاتٍ؛ فَإِنْ لَمْ تَكُنْ؛ حَسَا حَسَوَاتٍ مِنْ مَاءٍ**». (سنن أبي داود، رقم الحديث ٢٣٥٦، وجامع الترمذي، رقم الحديث ٦٩٦، قال الإمام الترمذي عن هذا الحديث بأنه: حسن غريب، واللفظ لأبي داود، وحسنه الألباني وصححه).

అనస్ బిన్ మాలిక్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: "నమాజుకు ముందు కొన్ని తాజా ఖర్జూరాలతో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ఉపవాసాన్ని విరమించేవారు, ఆవిలేకుంటే కొన్ని ఎండు ఖర్జూరాలతో విరమించేవారు, అవికూడా లేకుంటే ఒకటీ రెండు సార్లు నోటినిండా నీళ్ళు నింపుకొని త్రాగేవారు". (సునన్ అబూ దావూద్, హదీసు నెంబరు 2356, జామే తిర్మిజీ హదీసు నెంబరు 696, ఇమామ్ తిర్మిజీ వారు ఈ

హదీసును హసన్, గరీబ్'గా పేర్కొన్నారు. ఈ హదీసులోని పదాలు అబూ దావూద్'కు చెందినవి. ఈ హదీసును షేక్ నాసిరుద్దీన్ అల్బానీ వారు హసన్ మరియు సహీహ్'గా నిర్ధారించారు).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. కొన్ని తాజా ఖర్జూరాలతో ఉపవాసాన్ని విరమించవచ్చు, అదీలేకుంటే ఏది అందుబాటులో ఉంటే దానితో విరమించవచ్చు, అసలేమీ లేకపోతే గుక్కెడు మంచి నీటితో కూడా ఉపవాసాన్ని విరమించవచ్చు.
2. అల్లా యొక్క ఆరాధనా సంకల్పంతో సూర్యోదయం ముందు నుండి సూర్యాస్తమం అయిపోయేవరకు ఏమీ తినకుండా ఉండడాన్ని ఉపవాసం అంటారు .

## 43

عَنْ عَبْدِاللهِ بْنِ عَبَّاسٍ ﵄ قَالَ: قَالَ النَّبِيُّ ﷺ: «أُمِرْتُ أَنْ أَسْجُدَ عَلَى سَبْعَةِ أَعْظُم عَلَى الْجَبْهَةِ وَأَشَارَ بِيَدِهِ عَلَى أَنْفِهِ وَالْيَدَيْنِ وَالرُّكْبَتَيْنِ وَأَطْرَافِ الْقَدَمَيْنِ، وَلاَ نَكْفِتَ الثِّيَابَ وَالشَّعَرَ». (صحيح البخاري، رقم الحديث ٨١٢، وصحيح مسلم، رقم الحديث ٢٣٠- (٤٩٠)، واللفظ للبخاري).

అబ్దుల్లా బిన్ అబ్బాస్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: ఏడు అంగాలపై సాష్టాంగం చేయాలని నన్ను ఆదేశించడం జరిగింది. నుదురు మరియు ముక్కు(ఈ రెండూ కలిపి ఒకటి) రెండు చేతులు, రెండు మోకాళ్ళు మరియు రెండుకాళ్ళ అంచుల వైపు సంజ్ఞ చేస్తూ చూపించారు,(సాష్టాంగ సమయంలో) వెంట్రుకలను లేదా దుస్తులను దగ్గరకు లాక్కోకూడదు". (సహీహ్ బుఖారీ, హదీసు నెంబరు 812, సహీహ్ ముస్లిం, హదీసు నెంబరు 230-(490), ఈ హదీసులోని పదాలు బుఖారీలోనివి).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. సజ్దా (సాష్టాంగం) సమయంలో కేవలం ఈ ఏడు అంగాలు మాత్రమే నేలను తాకాలని ఈ హదీసు ద్వారా తెలుస్తున్నది, ఇందులో ముక్కు మరియు నుదురు కలిపి ఒకటిగా పరిగణించబడింది
2. ఇవి తప్ప వేరే అంగాలు నేలను తాకాకుండా చూసుకోవాలి. ఉదాహరణకు చేతులలో అరచేతులు వేళ్ళు తప్ప మోచేతులు ఆనకూడదు వగైరా.
3. ఈ ఆదేశం ఆడా, మగా ఇద్దరికీ సమానము.

# 44

عَنْ عَبْدِاللَّهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ ﵄ يَقُوْلُ: إِنَّهُ سَمِعَ رَسُوْلَ اللهِ ﷺ يَقُوْلُ: «**إِنَّ قُلُوْبَ بَنِيْ آدمَ كُلَّهَا بَيْنَ إِصْبَعَيْنِ مِنْ أَصَابِعِ الرَّحْمَنِ كَقَلْبٍ وَاحِدٍ، يَصْرِفُهُ حَيْثُ يَشَاءُ**»، **ثُمَّ قَالَ رَسُوْلُ اللهِ** ﷺ: «**اللَّهُمَّ مُصَرِّفَ الْقُلُوْبِ صَرِّفْ قُلُوْبَنَا عَلَى طَاعَتِكَ**». (صحيح مسلم، رقم الحديث ١٧ – (٢٦٥٤)).

అబ్దుల్లా బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ఉపదేశించడాన్ని వారు ఆలకించారు: "ఆదం సంతానం యొక్క మనసులన్నీ అనంత కరుణామయుడి రెండు వెళ్ళ మధ్య ఒకే మనస్సు రూపంలో ఉన్నాయి, తను కోరినట్లుగా అతను వాటిని మార్చుతాడు" ఆ తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు: " ఓ మనస్సులను మరల్చేవాడా ! మా మనస్సులను నీ విధేయత వైపునకు మరల్చు". (సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 17-(2654),).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. అల్లా యొక్క ధర్మం పై నడవడానికి కావలసిన కారకాలను మనం మరువకూడదు, మన సంకల్పాలను బట్టే మన క్రియలు, అల్లా యొక్క తోడ్పాటు ఉంటుంది.
2. మంచైనా, చెడైనా మనం బలంగా ఏదైతే కోరుకుంటామో దాని ప్రకారమే అల్లా మనకు మార్గాలు తెరుస్తాడు.
3. దాసుని యొక్క సంకల్పంతోపాటే అల్లా ఉంటాడని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు పేర్కొన్నారు.

# 45

عَنْ حُذَيْفَةَ ﵁ أَنَّ النَّبِيَّ ﷺ كَانَ يَقُوْلُ بَيْنَ السَّجْدَتَيْنِ: «**رَبِّ اغْفِرْ لِي، رَبِّ اغْفِرْ لِي**». (سنن ابن ماجه، رقم الحديث ٨٩٧، وسنن أبي داود، رقم الحديث ٨٧٤ ، وسنن النسائي، رقم الحديث ١١٤٥، واللفظ لابن ماجه، وصححه الألباني).

హుజైఫా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: రెండు సాష్టాంగాల(సజ్దాల) మధ్య ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం (ఈ దుఆను) చదివేవారు" రబ్బిగ్'ఫిర్లీ, రబ్బిగ్'ఫిర్లీ" (ఓ నా ప్రభువా నన్ను క్షమించు, ఓ నా ప్రభువా నన్ను క్షమించు). (సునన్ ఇబ్నె మాజా, హదీసు నెంబరు 897, మరియు సునన్ అబూ దావూద్, హదీసు నెంబరు

874, మరియు సునన్ నాసాయి, హదీసు నెంబరు 1145, ఈ హదీసులోని పదాలు ఇబ్నె మాజాలోనివి, ఈ హదీసును షేక్ నాసిరుద్దీన్ అల్బానీ వారు సహీహ్'గా నిర్ధారించారు).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. రెండు సజ్దాల మధ్య ఈ దుఆ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి నుండి నిరూపితమై వుంది, ఇదే కాకుండా వేరే దుఆలు కూడా ఉన్నాయి.

# 46

عَنْ عَبْدِاللهِ بْنِ عَبَّاسٍ ﷺ قَالَ: كَانَ رَسُولُ اللهِ ﷺ يَقُولُ بَيْنَ السَّجْدَتَيْنِ فِي صَلَاةِ اللَّيْلِ: «رَبِّ اغْفِرْ لِي وَارْحَمْنِي وَاجْبُرْنِي وَارْزُقْنِي وَارْفَعْنِي». (سنن ابن ماجه، رقم الحديث ٨٩٨، وسنن أبي داود، رقم الحديث ٨٥٠ وجامع الترمذي، رقم الحديث ٢٨٤، واللفظ لابن ماجه، قَالَ الإمام الترمذي: هذا حديث غريب، وصحح الألباني حديث ابن ماجه والترمذي).

ఇబ్నె అబ్బాస్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఉల్లేఖనం : రాత్రి పూట (తహజ్జుద్) నమాజు చదివేటప్పుడు (ఈ దుఆ) పఠించేవారు " రబ్బిగ్'ఫిర్లీ వర్'హంనీ, వజ్'బుర్'నీ ,వర్'జుక్'నీ, వరఫానీ". (సునన్ ఇబ్నే మాజా, హదీసు నెంబరు 898. మరియు సునన్ అబూ దావూద్, హదీసు నెంబరు 850, జామే తిర్మిజీ, హదీసు నెంబరు 284, ఈ హదీసులోని పదాలు ఇబ్నే మాజాలోనివి. ఇమామ్ తిర్మిజీ ఈ హదీసును హాసన్, గరీబ్,గా పెర్కున్నారు. షేక్ నాసిరుద్దీన్ అల్బానీ వారు దీనిని సహీహ్'గా నిర్ధారించారు).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఇహపర లోకాలలో మనిషికి సాఫల్యానికి అవసరమైనవి ఈ దుఆలో ప్రస్తావించబడ్డాయి.
2. ఇస్లాం యొక్క బోధనలన్నీ సుభాలతో కూడుకున్నవి, దురదృష్టవంతుడు మాత్రమే వీటిని తిరస్కరిస్తాడు.

# 47

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ قَالَ: كَانَ النَّبِيُّ ﷺ بَارِزًا يَوْمًا لِلنَّاسِ؛ فَأَتَاهُ جِبْرِيلُ عليه السلام؛ فَقَالَ: مَا الْإِيمَانُ؟ قَالَ: «الْإِيمَانُ: أَنْ تُؤْمِنَ بِاللَّهِ وَمَلَائِكَتِهِ وَكُتُبِهِ، وَبِلِقَائِهِ وَرُسُلِهِ، وَتُؤْمِنَ بِالْبَعْثِ»، قَالَ:

مَا الْإِسْلَامُ؟ قَالَ: «الْإِسْلَامُ: أَنْ تَعْبُدَ اللَّهَ وَلاَ تُشْرِكَ بِهِ، وَتُقِيمَ الصَّلَاةَ، وَتُؤَدِّيَ الزَّكَاةَ الْمَفْرُوضَةَ، وَتَصُومَ رَمَضَانَ، قَالَ: مَا الْإِحْسَانُ؟ قَالَ: «أَنْ تَعْبُدَ اللَّهَ كَأَنَّكَ تَرَاهُ، فَإِنْ لَمْ تَكُنْ تَرَاهُ؛ فَإِنَّهُ يَرَاكَ»، قَالَ: مَتَى السَّاعَةُ؟ قَالَ: «مَا الْمَسْئُولُ عَنْهَا بِأَعْلَمَ مِنَ السَّائِلِ، وَسَأُخْبِرُكَ عَنْ أَشْرَاطِهَا: إِذَا وَلَدَتِ الْأَمَةُ رَبَّهَا، وَإِذَا تَطَاوَلَ رُعَاةُ الْإِبِلِ الْبُهْمُ فِي الْبُنْيَانِ، فِي خَمْسٍ لاَ يَعْلَمُهُنَّ إِلاَّ اللَّهُ، ثُمَّ تَلَا النَّبِيُّ ﷺ: ﴿إِنَّ ٱللَّهَ عِندَهُۥ عِلْمُ ٱلسَّاعَةِ﴾ [لقمان: ٣٤]، ثُمَّ أَدْبَرَ، فَقَالَ: «رُدُّوهُ»؛ فَلَمْ يَرَوْا شَيْئًا؛ فَقَالَ: «هَذَا جِبْرِيلُ، جَاءَ يُعَلِّمُ النَّاسَ دِينَهُمْ». (صحيح البخاري، رقم الحديث ٥٠، وصحيح مسلم، رقم الحديث ١ – (٩)، واللفظ للبخاري).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ఒకరోజు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అందరితో కలసి కూర్చొని ఉన్నారు, అంతలో జీబ్రఈల్ అలైహిస్సలాం వచ్చి ఈమాన్ గురించి తెలుపండి అని ప్రశ్నించారు. ఈమాన్ అంటే నీవు దైవాన్ని, ఆయన ప్రవక్తలను, అంతిమ దినం యధార్ధమని విశ్వసించడం అలాగే మంచయినా చెడయినా అదృష్టాన్ని విశ్వసించడం, అని సెలవిచ్చారు. ఇస్లాం అంటే ఏమిటో చెప్పండి అని అడిగారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాం అంటే నీవు అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడని, ముహమ్మద్ సలల్లాహు అలైహి వసల్లం దైవసందేశహరుడని సాక్ష్యం పలకడం, నమాజుస్థాపించడం, జకాత్ చెల్లించడం, రమజాన్ మాసంలో ఉపవాస వ్రతం పాఠించడం, ప్రయాణ స్థోమత ఉంటే హజ్ చేయడం అని సెలవిచ్చారు. ఇహ్సాన్ అంటే ఏమిటో చెప్పండి అని అడిగారు, ప్రవక్త సలల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: ఇహ్సాన్ అంటే నువ్వు దైవారాధన ఆయన(అల్లా)ను నీ కళ్ళతో చూస్తున్నట్లుగా చెయ్యి, ఎందుకంటే నువ్వు ఆయనను చూడలేకపోయినా ఆయన మాత్రం నిన్ను చూస్తూనే ఉన్నాడు. ఆ తరువాత ప్రళయం గురించి(అదెప్పుడొస్తుందని) తెలపండి అని అడిగారు. ప్రశ్నించే వాడికంటే ప్రశ్నింపబడేవాడికే ఎక్కువగా ఏమీ తెలియదు అని బదులిచ్చారు. నేను మీకు ప్రళయానికి సంబంధించి కొన్ని గుర్తులు తెలుపుతాను అన్నారు, అవేమంటే : సేవిక (బానిస స్త్రీ) తన యాజమానురాలిని, యజమానినీ కంటుంది, మరో గుర్తు ఏమిటంటే, ఒంటెల కాపరులు పెద్ద పెద్ద భవంతుల నిర్మాణంలో పోటీ పడుతూ ఒకర్ని మించి మరొకరు మించిపోవాడానికి ప్రయత్నిస్తూ ఉంటారు, అల్లాకు మాత్రమే తెలిసిన ఐదింటిలో ప్రళయం వచ్చే సమయం ఒకటి. ఆ తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఈ ఆయతు చదివారు: (నిస్సందేహంగా ప్రళయ దినానికి సంబందించిన జ్ఞానం అల్లాహ్ వద్ద మాత్రమే ఉంది (31:34). తరువాత వారు (జిబ్రఈల్' అలైహిస్సలాం) వెళ్ళిపోయారు. (ఆ వెంటనే) ప్రవక్త

సల్లల్లాహు అలైహి వసల్లం వారిని (జిబ్రఈల్) తీసుకు రమ్మని తన సహచరులను అడిగారు, కానీ వారికి అక్కడ ఎవరూ కనిపించలేదు. పిదప ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు "ఇప్పుడొచ్చిన వారు జిబ్రఈలు, జనులకు ధర్మం గురించి నేర్పించడానికి వచ్చారు". (సహీహ్ బుఖారీ హదీసు నెంబరు 50, సహీహ్ ముస్లిం, హదీసు నెంబరు 1 –(9). ఈ హదీసులోని పదాలు బుఖారీలోనివి).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. విశ్వాసం మరియు అమలు ఈ రేటి కలయికయే ఇస్లాం. విశ్వాసం లేని క్రియలు స్వీకరించబడవు అలాగే అమలు లేకుండా కేవలం విశ్వాసం స్వీకరింపబడదు.
2. విశ్వాసం ఏదైతే ఉంటుందో అది క్రియల రూపంలో బహిర్గతమవుతుంది.
3. 'సంకల్పం, మాట మరియు క్రియ' ఈ మూడింటి కలయికయే విశ్వాసం (ఈమాన్), విశ్వాసం అనేది మనస్సుతో సంకల్పించాలి, నోటితో ఉచ్చరించాలి మరియు క్రియారూపంలో వెలువడాలి.

## 48

عَنْ أَبِيْ طَلْحَةَ ﷺ أَنَّ رَسُوْلَ اللهِ ﷺ جَاءَ ذَاتَ يَوْمٍ وَالْبُشْرَى فِيْ وَجْهِهِ؛ فَقُلْنَا: إِنَّا لَنَرَى الْبُشْرَى فِيْ وَجْهِكَ!؛ فَقَالَ: إِنَّهُ أَتَانِيَ الْمَلَكُ؛ فَقَالَ يَا مُحَمَّدُ! إِنَّ رَبَّكَ يَقُوْلُ: أَمَا يُرْضِيْكَ؟ أَنَّهُ لاَ يُصَلِّيْ عَلَيْكَ أَحَدٌ إِلاَّ صَلَّيْتُ عَلَيْهِ عَشْرًا، وَلاَ يُسَلِّمُ عَلَيْكَ أَحَدٌ إِلاَّ سَلَّمْتُ عَلَيْهِ عَشْرًا». (سنن النسائي، رقم الحديث ١٢٨٣، وحسنه الألباني).

అబూ తల్'హా వారి ఉల్లేఖనం: ఒక రోజు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం (మా సమక్షంలో) వచ్చారు, వారు ఎంతో సంతోషంతో కనిపించారు, అప్పుడు మేము వారితో ఇలా అన్నాము : సంతోషకరమైన మీ ముఖములో మేము ఏదో శుభవార్తను చూస్తున్నాము. (దానికి) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానం ఇచ్చారు: "నా వద్దకు ఒక దైవదూత వచ్చి ఇలా సెలవిచ్చాడు: ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) నీ ప్రభువు ఇలా అనడం మీకు సంతోషం కలిగించదా?(అదేమంటే) ఎవరైతే మీపై ఒకసారి దీవెనలు(దరూద్) పంపిస్తాడో అతడిపై నేను పది సార్లు దీవెనలు పంపిస్తాను, ఎవరైతే మీపై ఒక సారి సలాం పంపిస్తాడో అతడిపై నేను పది సార్లు సలాం పంపిస్తాను". (సునన్ నసాయి, హదీసు నెంబరు 1283, షేక్ నాసిరుద్దీన్ అల్బానీ వారు ఈ హదీసును హసన్'గా నిర్ధారించారు).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. అయినంత ఎక్కువగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై దరూద్ (దీవెనలు) పంపాలని ఈ హదీసు ద్వారా తెలుస్తున్నది.
2. దరూద్ పంపడంలో దరూదే ఇబ్రాహీమి ఉత్తమమైనది "అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్ త అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్"

   (ఓ అల్లాహ్! ముహమ్మద్ ( సల్లల్లాహు అలైహి వసల్లం ) పై కరుణ చూపించు మరియు ఆయన పరివారం పై కూడా ఏ విధంగానైతే నీవు ఇబ్రాహీం అలైహిస్సలాం పై మరియు ఆయన పరివారం పై కరుణ చూపించావో, నిశ్చయంగా నీవు ప్రశంనీయుడవూ, విధాతవూనూ.

   ఓ అల్లాహ్! ముహమ్మద్ ( సల్లల్లాహు అలైహి వసల్లం ) పై శుభాలు కురిపించు మరియు ఆయన పరివారం పై కూడా ,ఏ విధంగానైతే నీవు ఇబ్రాహీం అలైహిస్సలాం పై మరియు ఆయన పరివారం పై శుభాలు కురిపించావో, నిశ్చయంగా నీవు ప్రశంసనీయుడవూ, విధాతవూనూ).
3. మనం పంపే ఈ దరూద్ దైవదూతల ద్వారా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి చేర్చబడుతుంది.
4. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై సలాము పంపించే విధానం: "అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు వ రహ్మతుల్లాహి వ బరకాతుహు"( ఓ ప్రవక్తా! మీ పై అల్లా యొక్క శాంతి మరియు కరుణ కురువుగాక !).
5. 'అస్సలాము అలైక యా రసూలల్లాహ్' లేదా 'అస్సలాము అలైక యా నబీయల్లా' అని కూడా సలాము పంపవచ్చు.

## 49

عَنْ عَائِشَةَ ﵂، قَالَتْ: **كَانَتْ يَدُ رَسُولِ اللَّهِ ﷺ الْيُمْنَى لِطَهُورِهِ وَطَعَامِهِ، وَكَانَتْ يَدُهُ الْيُسْرَى لِخَلَائِهِ، وَمَا كَانَ مِنْ أَذًى**». (سنن أبي داود، رقم الحديث ٣٣، وصحيح البخاري، رقم الحديث ١٦٨، وصحيح مسلم، رقم الحديث ٦٦- (٢٦٨)، وجامع الترمذي، رقم الحديث ١٨٨٨، وسنن ابن ماجه، رقم الحديث ٣٢٨٨، واللفظ لأبي داود، وصححه الألباني).

ఆయెషా (రదియల్లాహు అన్'హా) వారి ఉల్లేఖనం: (సాధారణంగా) శుభ్రపరచుకోవడానికీ, అన్నం తినడానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు తన కుడిచేతిని ఉపయోగించేవారు, మరియు బహిర్భూమికి వెళ్ళినప్పుడు శుభ్రపరచుకోవడానికి లేదా ఇతర అపరిశుభ్రమైన వాటికి ఎడమ చేతిని ఉపయోగించేవారు. (సునన్ అబూదావూద్ హదీసు నెంబరు 33, సహీహ్ బుఖారీ హదీసు నెంబరు 168, సహీహ్ ముస్లిం, హదీసు నెంబరు 66-(268). జామే తిర్మిజీ హదీసు నెంబరు 1888, సునన్ ఇబ్న్ మాజా హదీసు నెంబరు 3288. ఈ హదీసులోని పదాలు అబూదావూద్'లోనివి. ఇమామ్ నాసిరుద్దీన్ అల్బానీ దీనిని సహీహ్'గా నిర్ధారించారు).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ప్రతి గౌరవనీయ పనిని కుడి చేతితోనే చేయాలని ఇస్లాం బోధిస్తోంది.
2. మాలిన్యాన్ని శుభ్రపరచుకోవడం వంటివి ఎడమ చేతితో చేయాలి.
3. ఒక విశ్వాసి తన ప్రతి పనిలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అనుసరించాలి.

## 50

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ، قَالَ : قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «مَنْ سَأَلَ النَّاسَ أَمْوَالَهُمْ تَكَثُّرًا؛ فَإِنَّمَا يَسْأَلُ جَمْرًا؛ فَلْيَسْتَقِلَّ أَوْ لِيَسْتَكْثِرْ». (صحيح مسلم، رقم الحديث ١٠٥ - (١٠٤١)

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: కేవలం తన ధనాన్ని వృద్ధి చేసుకోవాలనే ఆకాంక్షతో ఇతరుల నుండి ధనాన్ని అడిగేవాడు వాస్తవానికి అతడు నిప్పు కణికలను అడుగుతున్నాడు, అది కొంతైనా, ఎక్కువైనా సరే. (సహీహ్ ముస్లిం, హదీసు నెంబరు 79- (719)).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. అనవసరంగా జనాల నుండి డబ్బు అడగడాన్ని ఈ హదీసులో వారించబడింది, ఇలా అనవసరంగా డబ్బు అడగడం కూడా పాపకార్యమే అవుతుంది.
2. మనిషి తన అవసరాలను స్వయంగా తీర్చుకోకుండా ఇతరులపైనే ఆధారపడడం అలవర్చుకుంటే అతని అవసరాలు ఎప్పటికీ తీరవు, అలాగే ఇతరుల ముందు చేయి చాపడం అనేది కూడా ఆగదు, ఎవరైతే సృష్టికర్తను

వేడుకొని తన కష్టాన్ని నమ్ముకుంటాడో, సహనం వహించవలసిన చోట సహనం వహిస్తాడో అతడికి ఆ సృష్టికర్త తప్పకుండా అతనియొక్క అవసరాలను తీర్చడంతోపాటు గౌరవనీయమైన జీవితాన్ని ప్రసాదిస్తాడు.

# 51

عَنْ عَائِشَةَ ﵂، قَالَتْ: كَانَ رَسُوْلُ اللّهِ ﷺ يُصَلّي الضّحَى أَرْبَعًا، وَيَزِيدُ مَا شَاءَ اللّهُ. (صحيح مسلم، رقم الحديث ٧٩- (٧١٩))

ఆయెషా (రదియల్లాహు అన్'హ) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు (కనీసం) నాలుగు రెకాతులు 'దుహా' (ఇష్'రాక్) నమాజు చెదివేవారు, ఆ పై వారు కోరుకున్నన్ని రెకాతులు చదివేవారు. (సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 79- (719),)

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. దుహా(ఈప్రాక్) నమాజు యొక్క సమయం సూర్యోదయం తరువాత సూర్యుడు కొంత పైకి (పేటకు ఉపయోగించే బల్లేమంత) వచ్చిన తరువాత నుండి మిట్టమధ్యాహ్నం మొదలవ్వడానికి ముందు వరకూ ఉంటుంది. ఈ నమాజును 'దైవం వైపు మరలేవారి' నమాజు అని కూడా అంటారు.
2. ఈప్రాక్ నమాజు రెండు నుండి ఎనిమిది రెకాతుల వరకూ చదవవచ్చు, కొందరు ధర్మ పండితులు కనీసం రెండు ఆపై ఎన్నయినా చదవవచ్చని అన్నారు. రెండు రెండు రెకాతులుగా ఎన్నయినా చదవవచ్చు.

# 52

عَنْ عُثْمَانَ بْنِ عَفَّانَ ﵁ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «مَنْ أَتَمَّ الْوُضُوْءَ، كَمَا أَمَرَهُ اللَّهُ تَعَالَى؛ فَالصَّلَوَاتُ الْمَكْتُوْبَاتُ، كَفَّارَاتٌ لِمَا بَيْنَهُنَّ». (صحيح مسلم، رقم الحديث ١١ - (٢٣١)).

ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: ఎవరైతే అల్లా ఆదేశించిన విధంగా వజూ చేసి ఐదు పూట్ల నమాజులు ఆచరిస్తాడో అతడి ఈ నమాజుల మధ్య సమయం అతని(పాపాలకు) ప్రాయాశ్చితమవుతుంది. (సునన్ అబూ దావూద్, హదీసు నెంబరు 2345, ఇమామ్ అల్బానీ వారు దీనిని సహీహ్'గా నిర్ధారించారు).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. వదూ కూడా ప్రత్యేకమైన ఆరాధనే, దీనివల్ల కూడా పాపాలు కడిగివేయబడతాయి, వదూ లేకుండా నమాజు అవ్వదనే విషయం అందరికీ తెలిసిందే. కావున ప్రతి ఒక్కరూ వదూకు సంబందించిన అంశాలన్నిటి గురించి అవగాహన కలిగి ఉండాలి.
2. వదూను పరిపూర్ణంగా, ఆరాధనా భావంతో మనసు లగ్నం చేసి చేయాలి.
3. ఈ హదీసులో పేర్కొన్నట్లు ఐదు పూట్ల నమాజుల ద్వారా పాపాలు క్షమింపబడతాయి, అయితే పెద్ద పాపాలు మాత్రం పూర్తిస్థాయి ప్రశ్చాత్తాపం ద్వారానే క్షమింప బడతాయి.

## 53

عَنْ أَبِيْ هُرَيْرَةَ ﷺ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «نِعْمَ سُحُوْرُ الْمُؤْمِنِ: اَلتَّمْرُ». (سنن أبي داود، رقم الحديث ٢٣٤٥، وصححه الألباني).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: "(ఉపవాసం కోసం) సహర్ సమయంలో ఖర్జూరపు పండ్లు విశ్వాసికి ఎంత మంచి ఆహారం !" (సునన్ అబూ దావూద్, హదీసు నెంబరు 2345, ఇమామ్ నాసిరుద్దీన్ అల్బాని వారు దీనిని సహీహ్'గా నిర్ధారించారు).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఉపవాసముండడానికి సహరీ సమయంలో కూడా ఖర్జూరాలను తినడం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఆదర్శం. చాలా మంది కేవలం ఉపవాసం విరమించే సమయంలోనే వీటిని తినాలనుకుంటారు.
2. ఖర్జూరం ఒక శుభప్రధమైన ఆహారం, సహ్'రీలో కూడా దీనిని తినడం శుభప్రదం.
3. సహరీ చేయడం వల్ల పగలు ఫరజ్ నమాజులు చేయడానికి శక్తి లభిస్తుంది, కావున సహరీలో కొంచమైనా తినాలి, ప్రత్యేకించి ఖర్జూరాలు.

# 54

عَنْ أَبِيْ هُرَيْرَةَ ﷺ أَنَّ رَسُوْلَ اللهِ ﷺ قَالَ: «إِذَا قَالَ أَحَدُكُمْ: آمِينَ، وَقَالَتِ الْمَلَائِكَةُ فِي السَّمَاءِ: آمِينَ؛ فَوَافَقَتْ إِحْدَاهُمَا الْأُخْرَى؛ غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ».

(صحيح البخاري، رقم الحديث ٧٨١، وصحيح مسلم، رقم الحديث ٧٢- (٤١٠)، واللفظ للبخاري).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: మీలో ఎవరైనా ఆమీన్ అన్నప్పుడు ఆకాశంలో దైవదూతలు కూడా ఆమీన్ అంటాయి, ఈ రెండిట్లో ఒకటి మరోదానితో సరిపోలితే అతని గత పాపాలన్నీ క్షమించబడతాయి". (సహీహ్ బుఖారీ, హదీసు నెంబరు 781, మరియు సహీహ్ ముస్లిం, హదీసు నెంబరు 72-(410), ఈ హదీసులోని పదాలు బుఖారీలోనివి).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఆమీన్ అనగా ఓ అల్లా స్వీకరించు అని అర్థం. ప్రత్యేకించి సూరా ఫాతిహా చదివినప్పుడు ఇది చెప్పబడుతుంది.
2. సమూహంగా నమాజు చదువుతున్నపుడు ఇమాముతోపాటు అందరూ, అలాగే ఒంటరిగా చదివేటప్పుడు ఆ వ్యక్తి అమీన్ చెప్పాలి.
3. దైవదూతల ఉనికిని విశ్వసించాలని ఈ హదీసు ద్వారా తెలుస్తున్నది.

# 55

عَنْ أَبِيْ هُرَيْرَةَ ﷺ عَنْ رَسُوْلِ اللهِ ﷺ قَالَ: «الْمُسْلِمُ مَنْ سَلِمَ النَّاسُ مِنْ لِسَانِهِ وَيَدِهِ، وَالْمُؤْمِنُ مَنْ أَمِنَهُ النَّاسُ عَلَى دِمَائِهِمْ وَأَمْوَالِهِمْ». (سنن النسائي، رقم الحديث ٤٩٩٥، وصحيح مسلم، رقم الحديث ٦٥ - (٤١)، واللفظ للنسائي، وحسنه الألباني).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: "ఎవరి నోరు మరియు చేతితో జనులు సురక్షితంగా ఉంటారో అతడే ముస్లిము, మరియు ఎవరి నుంచైతే జనుల ప్రాణాలు, ధనం సురక్షితంగా ఉంటాయో అతడే మోమిన్(విశ్వాసి)". (సునన్ నాసాయి, హదీసు నెంబరు 4995, మరియు సహీహ్ ముస్లిం, హదీసు నెంబరు 65-(41). ఈ హదీసులోని వాఖ్యాలు

నాసాయి లోనివి. ఇమామ్ నాసిరుద్దీన్ అల్బానీ వారు ఈ హదీసును హసన్ మరియు సహీహ్'గా నిర్ధారించారు).

## 56

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: لَا تَجْعَلُوا بُيُوتَكُمْ مَقَابِرَ؛ إِنَّ الشَّيْطَانَ يَنْفِرُ مِنَ الْبَيْتِ الَّذِي تُقْرَأُ فِيهِ سُورَةُ الْبَقَرَةِ». (صحيح مسلم، رقم الحديث ٢١٢ – (٧٨٠)).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ఉపదేశించారు: మీ ఇళ్లను సమాధులుగా మార్చకండి, ఏ ఇంట్లో అయితే "సూరా బక్రా" చదవబడుతూ ఉంటదో ఆ ఇంటిని షైతాను అసహ్యించుకుని దూరంగా ఉంటాడు. (సహీహ్ ముస్లిం, హదీసు నెంబరు 212, - (780),)

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఆరాధన, దైవస్మరణ చేస్తుండడంతోపాటు సూరాబక్రా ఇళ్ళల్లో చదువుతుండాలని ఈ హదీసు ద్వారా తెలుస్తున్నది, దీని ద్వారా షైతాన్ ఆ ఇంటి నుండి దూరంగా పారిపోతాడని తెలుస్తున్నది.
2. ఇంటిని ఆరాధన, దైవస్మరణ మరియు ఖురాన్ యొక్క పారాయంనుండి దూరంగా ఉంచడం ఒక ముస్లిముకు తగదు, ఇలా చేయడం ద్వారా ఆ గృహము దైవ శుభాలు నోచుకోకుండా శ్మశాన నిర్మానుష్యతను తలపిస్తుంది.

## 57

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِذَا قَالَ الْإِمَامُ: سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ؛ فَقُولُوا: اللَّهُمَّ رَبَّنَا لَكَ الْحَمْدُ؛ فَإِنَّهُ مَنْ وَافَقَ قَوْلُهُ قَوْلَ الْمَلَائِكَةِ؛ غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ». (صحيح البخاري، رقم الحديث ٧٩٦، وأيضاً صحيح مسلم، رقم الحديث ٧١– (٤٠٩)).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ఉపదేశించారు: ఇమాము "సమీయల్లాహు లిమన్ హమిదహ్" అన్నప్పుడు మీరు " అల్లాహుమ్మ రబ్బనా లకల్'హంద్" అనండి. ఎవరి ఈ వాఖ్యమైతే దైవదూతల వాక్యంతో సరిపోలుతుందో అతని గత పాపాలన్నీ క్షమింపబడతాయి". (సహీహ్ బుఖారీ, హదీసు నెంబరు 796, మరియు సహీహ్ ముస్లిం, హదీసు నెంబరు 71-(406),).

1. అల్లాయొక్క అనంత కరుణ ఎలా ఉంటుందో మనకు ఈ హదీసుతో తెలుస్తోంది.
2. ఇందులో ఏ మాత్రం కష్టం లేని అతి చిన్న క్రియతో ఎంతో ప్రతిఫలాన్ని పొందే ఆస్కారముంది, రుకూ తరువాత ఆ చిరు సమయంలో 'రబ్బనా వ లకల్ హమ్ద్' అనే వాక్యం దైవదూతల యొక్క ఇదే వాక్యంతో సరిపోలితే అల్లా దాసుని యొక్క గత పాపాలన్నీ క్షమించి వేస్తాడు.

# 58

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ قَالَ: ذَكَرَ رَسُوْلُ اللهِ ﷺ اَلْهِلَالَ؛ فَقَالَ: «إِذَا رَأَيْتُمُوْهُ فَصُوْمُوْا، وَإِذَا رَأَيْتُمُوْهُ؛ فَأَفْطِرُوا؛ فَإِنْ أُغْمِيَ عَلَيْكُمْ فَعُدُّوْا ثَلَاثِيْنَ». (صحيح مسلم، رقم الحديث ٢٠- (١٠٨١)).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు నెలవంక గురించి ఇలా ఉపదేశించారు: మీరు దానిని (నెలవంక) చూసి (రమదాన్) ఉపవాసాలు ఆరంభించండి, మరియు దానిని చూసి ఉపవాసాలు ముగించండి, ఒకవేళ ఆకాశం మేఘావృతం అయి ఉంటే ముప్పై రోజులు పూర్తి చేయండి". (సహీహ్ ముస్లిం , హదీసు నెంబరు 20- (1081),).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. రమదాన్ నెల ప్రారంభం మరియు ముగింపు సమయం విషయంలో ఎటువంటి అనుమానానికి ఆస్కారం ఉండకూడదు, అనగా ఆకాశం మేఘావృతం అయిఉండి నెలవంక కనిపించకపోతే ఆ రోజు వదిలివేయాలి, అంటే షాబాన్ 29 న నెలవక కనిపించకపోతే మరో రోజు పూర్తిచేసుకొని రమదాన్ ఉపవాసం మొదలుపెట్టాలి, రమదాన్ నెల ముగింపులో 29 న నెలవంక కనిపించకపోతే ఆ నెల 30 వ రోజు కూడా పూర్తిచేసుకొని ఈదుల్ ఫిత్ర్ (రమదాన్ పండుగ) జరుపుకోవాలి.
2. రమదాన్ నెల ఆరంభం అవకముందునుంచే ఉపవాసాలు మొదలుపెట్టకూడదు.

# 59

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ، عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «إِذَا قَامَ أَحَدُكُمْ عَنْ مَجْلِسِهِ، ثُمَّ رَجَعَ إِلَيْهِ؛ فَهُوَ أَحَقُّ بِهِ». (سنن ابن ماجه، رقم الحديث ٣٧١٧، وصحيح مسلم، رقم الحديث٣١ - (٢١٧٩) واللفظ لابن ماجه، وصححه الألباني).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ఉపదేశించారు: “కూర్చున్న చోటినుండి ఎవరైనా లేచివెళ్లి తిరిగివస్తే అతనే ఆ చోటుకు (మరలా కూర్చోవడానికి) హక్కుదారుడు”. (సునన్ ఇబ్నెమాజా, హదీసు నెంబరు 3717, సహీహ్ ముస్లిం, హదీసు నెంబరు 31-(2179). ఈ హదీసులోని పదాలు ఇబ్నెమాజాలోనివి, షేక్ నాసిరుద్దీన్ అల్బానీ వారు దీనిని సహీహ్'గా నిర్ధారించారు).

1. నలుగురు కలిసి కూర్చున్నచోట అక్కడ పాఠించవలసిన కొన్ని మర్యాదలు ఉంటాయి, ఒకరికి ఇబ్బంది కలిగించే ఎటువంటి పని అక్కడ చేయకూడదు.
2. కలసి కూర్చున్నప్పుడు ఒక వ్యకి ఏదైనా పని మీద బయటకు వెళ్ళి వస్తే ఆదేచోట అతను మరలా కూర్చునే హక్కు అతనికి ఉంటుంది, ఇతరులు దానిని తిరస్కరించలేరు.

# 60

**عَنْ أَبِي مَسْعُودٍ الْبَدْرِيِّ ﷺ عَنِ النَّبِيِّ ﷺ، قَالَ: «إِنَّ الْمُسْلِمَ إِذَا أَنْفَقَ عَلَى أَهْلِهِ نَفَقَةً وَهُوَ يَحْتَسِبُهَا كَانَتْ لَهُ صَدَقَةً».** (صحيح مسلم، رقم الحديث ٤٨- (١٠٠٢)، وصحيح البخاري، رقم الحديث ٥٥، واللفظ لمسلم).

అబూ మస్'ఊద్ అల్'బద్రి (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ఉపదేశించారు: ఒక ముస్లిము(దైవం నుండి ప్రతిఫలాన్ని ఆశిస్తూ) తన కుటుంబం పై ఖర్చు చేసే డబ్బు కూడా సదకా(దైవ మార్గంలో ఖర్చు చేయడం) కింద లెక్క కట్టబడుతుంది. (సహీహ్ ముస్లిం, హదీసు నెంబరు 48-(1002), సహీహ్ బుఖారీ హదీసు నెంబరు 55, ఈ హదీసులోని వాఖ్యాలు ముస్లిం లోనివి).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. భార్యా బిడ్డలపై ఖర్చు చేసే ప్రాముఖ్యత గురించి ఈ హదీసులో తెలుపబడింది, దైవమార్గం మరియు బీదలకన్నా ముందు తన సొంత కుటుంబానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఇస్లాం బోధిస్తుంది, వీరిపై చేసే ఖర్చు కూడా సదాకా(దైవ మార్గంలో ఖర్చుచేయడం) కోవలోకే వస్తుంది.
2. తన కుటుంబం కోసం అవసరమైన మేరా అల్లాహ్ యొక్క సంతుష్ఠత కోసం ఖర్చుచేయడం అనుమతించబడింది, ఎటువంటి లెక్క లేకుండా

అనవసరవాటిలో దుబారాగా ఖర్చు చేయడం, దైవ సంతుష్టతకు విరుద్ధంగా వెళ్ళడం మాత్రం నిషేదించడమైనది.

# 61

عَنْ عَدِيِّ بْنِ حَاتِمٍ ، قَالَ: سَمِعْتُ النَّبِيَّ ﷺ، يَقُولُ: «مَنِ اسْتَطَاعَ مِنْكُمْ أَنْ يَسْتَتِرَ مِنَ النَّارِ، وَلَوْ بِشِقِّ تَمْرَةٍ؛ فَلْيَفْعَلْ». (صحيح مسلم، رقم الحديث ٦٦- (١٠١٦)، وصحيح البخاري، رقم الحديث ١٤١٣، واللفظ لمسلم).

అదీ బిన్ హాతిమ్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: "ఒక చిన్న ఖర్జూరపు ముక్క ద్వారా (దానిని దానం చేయడం ద్వారా) అయినా సరే మిమ్మల్ని మీరు నరకాగ్ని నుండి కాపాడుకోగలిగితే కాపాడుకోండి". (సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 66-(10-16), సహీహ్ బుఖారీ హదీసు నెంబరు 1413, ఈ హదీసులోని పదాలు ముస్లింలోనివి).

## హదీసు ఉల్లేఖకుని క్లుప్త పరిచయం:

అదీ బిన్ హాతిమ్ (రదియల్లాహు అన్'హు) : వీరి ఇంటి పేరు అబూతరీఫ్ లేదా అబూ వహీబ్, వీరి వంశిక పేరు అదీ బిన్ హాతిమ్ బిన్ అబ్దుల్లా అత్తాయీ, వీరు ధాతృత్వంలో చాలా ప్రసిద్ధులు, ఎంతో వివేకవంతులు మరియు మంచి నాయకులు, వీరు ఇస్లాంకు మునుపు అజ్ఞాన సమయంలో మరియు ఆ తరువాత తమవారికి నాయకునిగా ఉన్నారు, నిర్భయంగా, ప్రభావితంగా ప్రసంగం చేయడంలో మంచి సమర్ధత కలిగిఉండేవారు

వీరు ఇస్లాం స్వీకరించి తమకు తోడుగా ఉంటే ఎంతో బాగుంటుందనీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు తలచేవారు, ఒక సారి ఇస్లాం మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి గురించి తెలుసుకోవడానికి మదీనా వచ్చారు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి మసీదు అయిన మస్జిద్ ఎ నబవిలో వారి సమావేశం జరిగింది.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇదంతా కేవలం నాయకత్వం కోసం, రాజ్యం కోసం చేస్తున్నారేమోననే అపోహ వారిలో ఉండేది, కానీ ఎప్పుడైతే వారి సమావేశం మసీదులో జరిగిందో కొద్ది సమయంలోనే వారికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గురించి అర్థం అయిపోయింది, ఇదంతా రాజ్యం కోసంకాదు వీరొక ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) అని అర్థం అయిపోయింది. వారిని

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ఇంటికి తెసుకెళ్ళి ఆతిధ్యం ఇచ్చారు, ఇస్లాం యొక్క సందేశాన్ని అందజేశారు, వెంటనే అదీ బిన్ హాతిం వారు ఇస్లాం స్వీకరించారు

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరణాంతరం కొంతమంది ఇస్లాం వీడి వెళ్ళడం దానికి కొంతమంది అవిశ్వాసులు రెచ్చగొట్టడంతో కల్లోలం తలెత్తింది, ఆ సమయంలో అదీ బిన్ హాతిమ్ (రదియల్లాహు అన్'హు) వారు ఎంతో చాకచౌక్యంతో దీనిని ఎదుర్కున్నారు, తనవారిని దీనిలో చిక్కుకోకుండా కాపాడారు, కొత్తగా ఇస్లాం స్వీకరించి అపరిపక్వతతో ఉన్న కొంత మందిలో ఇటువంటి క్లిష్ఠ పరిస్థితులు తలెత్తాయి.

ఇస్లాం తరుపున కూడా వీరు అనేక యుద్ధాలలో పాల్గొన్నారు, ఇరాక్, మదాయెన్, ఖాదీసియా లాంటి పెద్దపెద్ద యుద్ధాలలో పాల్గొన్నారు

వీరి ద్వారా మొత్తం 66 హదీసులు ఉల్లేఖించబడినవి.

చివరిలో వీరు కూఫాలో నివాసమున్నారు, అల్లా వీరికి శతాధిక జీవితాన్ని ప్రసాదించాడు తన 120 వ ఏట హిజ్రీ శఖం 67 లో కూఫాలో మరణించారు.

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. దాన ధర్మాలు చేయాలని ఈ హదీసులో ప్రోత్సహించబడినది, మీరు దానం చేసే డబ్బు లేదా ఏదైనా వస్తువు అత్యంత తక్కువగా ఉన్నా కూడా దానిని తేలికగా తీసుకోకూడదు, విలువలేనిదిగా భావించకూడదు. ఎందుకంటే ఆ అతిచిన్నదే నరకాగ్ని నుండి విముక్తికి దోహదం చేయవచ్చు.
2. నరకం నుండి తమను తాము కాపాడుకోండి అని ఈ హదీసులో పేర్కొనబడింది, అనగా మీరు ఒకరికి చేసే సహాయం మీకు మరియు నరకాగ్నికి మధ్య ఒక అడ్డు తెరగా పనిచేస్తుంది. ఒక చిన్న ఖర్జూరపు ముక్క అయినా సరే ఎదుటివారికి దాని అవసరం ఉంటే తప్పకుండా దానం చేయండి, ఇంతేకదా అనుకోవద్దు, సందర్భాన్ని బట్టి దానికి ఎంతో విలువ ఉండవచ్చు.

# 62

**عَنْ أَبيْ هُرَيْرَةَ ﵁ أَنَّ رَسُوْلَ اللهِ ﷺ قَالَ: «الْعُمْرَةُ إِلَى الْعُمْرَةِ كَفَّارَةٌ لِمَا بَيْنَهُمَا، وَالْحَجُّ الْمَبْرُوْرُ لَيْسَ لَهُ جَزَاءٌ إِلاَّ الْجَنَّةُ».** (صحيح البخاري، رقم الحديث ١٧٧٣، وأيضاً صحيح مسلم، رقم الحديث ٤٣٧- (١٣٤٩)، واللفظ للبخاري).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: "ఒక ఉమ్రా తరువాత మరో ఉమ్రా చేసినప్పుడు ఈ రెంటి మధ్య జరిగిన పాపాలన్నీ క్షమింపబడతాయి, పరిపూర్ణతతో చేయబడి అల్లాహ్ ద్వారా స్వీకరింపబడిన హజ్' యొక్క ప్రతిఫలం స్వర్గం తప్ప మరేమీ కాదు". (సహీహ్ బుఖారీ హదీసు నెంబరు 1773, సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 437-(1349), ఈ హదీసు యొక్క పదాలు బుఖారీలోనివి).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఎక్కువసార్లు ఉమ్రా చేయవచ్చని ఈ హదీసు ద్వారా తెలుస్తున్నది, ఒక ఉమ్రా నుండి మరొక ఉమ్రా మధ్యలోని పాపాలన్నీ క్షమించబడతాయి, అయితే ఇవి చిన్న పాపాలే, పెద్ద పెద్ద పాపాలు క్షమింపబడాలంటే పూర్తిస్థాయి ప్రశ్చాత్తాపంతో వేడుకోవడం అవసరం.
2. ఈ హదీసు ద్వారా హజ్ మరియు ఉమ్రా యొక్క ప్రాముఖ్యత తెలుస్తోంది, రెండు ఉమ్రాల మధ్య పాపాలు క్షమింపబడతాయి అలాగే అల్లాహ్ అంగీకరించిన హజ్ వల్ల దొరికే ప్రతిఫలం స్వర్గం.
3. ఏ హజ్'లో అయితే అల్లా యొక్క ఆదేశాలు తు.చ. తప్పకుండా పాటించడం మరియు దీనికి సంబంధించిన బాధ్యతలు దైవాభీష్టానికి అనుగుణంగా జాగ్రత్తగా, సక్రమంగా నిర్వర్తించడం జరిగిందో దానినే హజ్'ఎ మబ్'రూర్ అంటారు, హజ్'ఎ మబ్రూర్ యొక్క ప్రతిఫలం స్వర్గం తప్ప మరేమీ కాదని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు సెలవిచ్చారు.

# 63

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ يَقُوْلُ: قَالَ رَسُولُ اللَّهِ ﷺ: «**إِذَا دَخَلَ رَمَضَانُ فُتِّحَتْ أَبْوَابُ الْجَنَّةِ، وَغُلِّقَتْ أَبْوَابُ جَهَنَّمَ، وَسُلْسِلَتِ الشَّيَاطِيْنُ**». (صحيح البخاري، رقم الحديث ٣٢٧٧، وصحيح مسلم، رقم الحديث ١ – (١٠٧٩)، واللفظ للبخاري).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: "రమదాన్ మాసము వచ్చినప్పుడు స్వర్గ ద్వారాలు తెరచివేయబడతాయి, నరక ద్వారాలు మూసివేయ బడతాయి మరియు షైతానులు బేడీలలో బంధీ అవుతాయి". (సహీహ్ బుఖారీ హదీసు నెంబరు 3277, సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 1-(10-79), ఈ హదీసులోని పదాలు బుఖారీలోనివి).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. రమదాన్ నెల ప్రత్యేకతలలో ముఖ్యమైన విషయమేమంటే ఈ మాసంలో స్వర్గద్వారాలు తెరవబడి నరకద్వారాలు మూయబడతాయి, నరకం నుండి విముక్తి పొంది స్వర్గానికి వెళ్లదలచుకునేవారు ఈ నెలలో స్వచ్ఛమైన సంకల్పంతో తమ సృష్టికర్తను ఆరాధించాలి, మనస్ఫూర్తిగా తమ పాపాల క్షమాపణ కోసం అతని ముందు వేడుకోవాలి, తమ జీవితాలను ఇదివరకటికన్నా ఎక్కువగా పుణ్యాత్మకంగా మార్చుకోవాలి.
2. ఈ నెలలో షైతానులు బందీ చేయబడతాయి, సాధారణ రోజుల్లో ఉండే వారి ప్రభావం ఈ నెలలో ఉండదు. అయితే చెడు వైపు లాగే మనస్సు, చెడుఅలవాట్లు మాత్రం తోడుగానే ఉంటాయి, ఈ నెలలో ఆరాధనలు చేయడం తేలిక కాబట్టి మనస్సును సంస్కరించడానికి ప్రయత్నించాలి, ఈ విషయంలో సంకల్ప శుద్ధి ఉంటే అల్లా తప్పకుండా సహకరిస్తాడు.

# 64

عَنْ حَفْصَةَ أم المؤمنين ﷺ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «**مَنْ لَمْ يُجْمِعِ الصِّيَامَ قَبْلَ الْفَجْرِ؛ فَلاَ صِيَامَ لَهُ**». (جامع الترمذي، رقم الحديث ٧٣٠، وسنن أبي داود، رقم الحديث ٢٤٥٤، وسنن النسائي، رقم الحديث ٢٣٣٤ ، واللفظ للترمذي، وصححه الألباني).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి భార్య అయిన హఫ్సా (రదియల్లాహు అన్'హా) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: "వేకువజాము(ఫజర్)కు ముందే ఉపవాస సంకల్పం చేయనిదే ఆ ఉపవాసం పరిగణలోకి రాదు". (జామే తిర్మిజీ హదీసు నెంబరు 730, సునన్ అబూ దావూద్ హదీసు నెంబరు 2454, మరియు సునన్ నాసాయి హదీసు నెంబరు, 2334, ఈ హదీసులోని పదాలు తిర్మిజీకి చెందినవి, ఇమామ్ నాసిరుద్దీన్ అల్బానీ వారు ఈ హదీసును సహీహ్'గా నిర్ధారించారు).

## హదీసు ఉల్లేఖకురాలి క్లుప్త పరిచయం:

విశ్వాసుల మాతృమూర్తి హఫ్సా బింతె ఉమర్ (రదియల్లాహు అన్హా) : ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు జన్మించడానికి ఐదు సంవత్సరాల ముందు మక్కాలో జన్మించారు, వీరు ప్రముఖ సహాబీ అయిన ఉమర్ బిన్ ఖత్తాబ్ (రదియల్లాహు అన్'హు) వారి కుమార్తె, వీరు ఖునైస్ బిన్ హుజాఫా

వారి భార్యగా ఉన్నారు, హబ్'షా వైపు హిజ్రత్ చేసినప్పుడు వారితో ఉన్నారు, ఆ తరువాత కొన్నాళ్ళకు మదీనా తిరిగి వచ్చారు. అప్పుడు బద్ర్ యుద్ధం జరిగినప్పుడు ఖునైస్ బిన్ హుజాఫా వారు కూడా ఈ బద్ర్ యుద్ధంలో పాల్గొన్నారు, యుద్ధంలో తీవ్ర గాయమై చనిపోయారు, అప్పుడు హఫ్సా వారి వయస్సు ఇరవై సంవత్సరాలు ఉండింది, భర్తను కోల్పోయిన తన కుమార్తె విషయంలో ఉమర్ (రదియల్లాహు అన్'హు) వారు చాలా బాధలో ఉండేవారు, ఈ సంధర్బంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు వీరి కోసం పెళ్లి సంబంధం పంపించారు, ఉమర్ (రదియల్లాహు అన్'హు) వెంటనే ఒప్పుకున్నారు, హిజ్రీ శకం 3 లో వీరి పెళ్లి జరిగింది.

హఫ్సా (రదియల్లాహు అన్'హ) ద్వారా మొత్తం 60 హదీసులు ఉల్లేఖించబడినవి.

ఖురాన్'ను కంఠస్థం చేసివున్న (హాఫిజే ఖురాన్) వారు కాలక్రమంలో కొందరు చనిపోవుతుండడంతో ఖలీఫా అబూ బక్ర్ సిద్దీక్ (రదియల్లాహు అన్'హు) ఖురాన్ ప్రతిని రాయించారు, దానిని హఫ్సా (రదియల్లాహు అన్'హ) మొత్తం కంఠస్తం చేసుకున్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి వచ్చే వహీను రాసేవారిలో హఫ్సా (రదియల్లాహు అన్'హ) కూడా ఒకరు. ఖలీఫా ఉస్మాన్ (రదియల్లాహు అన్'హు) వారి హాయం వరకూ ఈ ప్రతి వీరిదగ్గరే ఉంది, ఉస్మాన్ (రదియల్లాహు అన్'హు) వారు వీరి నుండి ఈ ప్రతిని అడిగి తీసుకొని దానికి మరికొన్ని నకళ్లను తయారు చేయించి దేశంలోని విభిన్న ప్రాంతాలకు పంపించారు, ఆ తరువాత ఆ ప్రతిని హఫ్సా వారికే తిరిగి ఇచ్చేశారు. వీరు మరణించే వరకు ఈ ప్రతి వీరి దగ్గరే ఉండింది, తాను మరణించిన తరువాత ఈ ప్రతి తన సోదరుడైన అబ్దుల్లా వారికి చెందాలని చెప్పి ఉంచారు.

ఉమ్మల్ మూమినీన్ హఫ్సా (రదియల్లాహు అన్'హ) వారు ఎక్కువగా దైవారాధనలో ఉండేవారు, రాత్రుళ్లు కూడా ఎక్కువ సమయం ఆరాధనలోనే గడుపుతుండేవారు, హిజ్రీ శాఖం 41 లేదా 45 లో వీరు మదీనా పట్టణంలో మరణించారు, అప్పటి మదీనా గవర్నర్ అయిన మర్వాన్ వారు వీరి జనాజా నమాజు చదివించారు.

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. రమదాన్ యొక్క విధి ఉపవాసాలు, లేదా ఇతర ఉపవాసాలు ఉండడానికి నియ్యత్(సంకల్పం) ఫజర్ సమయం మొదలవడానికి ముందే చేసుకోవాలి.
2. నియ్యత్ మనస్సులో చేసుకోవాలి నోటితో ఉచ్చరించి కాదు. ఉచ్చరించి నియ్యత్ చేయడం అనేది బిద్'అత్ (కొత్త పోకడ) అవుతుంది.

## 65

عَنْ أَبِيْ بَرْزَةَ ﷺ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ ﷺ يَقْرَأُ فِي الْغَدَاةِ مَا بَيْنَ السِّتِّيْنَ إِلَى الْمِائَةِ آيَةً. (صحيح مسلم، رقم الحديث ١٧٢ – (٤٦١)، وصحيح البخاري، رقم الحديث ٥٤١، واللفظ لمسلم).

అబూ బర్'జా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: "ఫజర్ నమాజులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు పారాయణం చేసే ఆయతుల సంఖ్య డెబ్భై నుండి వందకు మధ్య ఉండేది". (సహీహ్ ముస్లిం హదీసు నెంబరు, 172-(461) మరియు సహీహ్ బుఖారీ హదీసు నెంబరు 541, ఈ హదీసులోని పదాలు ముస్లింలోనివి).

### అబూ బర్'జా (రదియల్లాహు అన్'హు):

వీరి పూర్తి పేరు అబూ బర్'జా నద్'లా బిన్ ఉబైద్ అస్లమీ, మక్కా నగరం పై విజయం సాధించినప్పుడు వీరు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతోపాటు ఉన్నారు, తరువాతి కాలంలో వీరు 'బస్రా', 'ఖురాసాన్' మరియు 'మరు' అనే ప్రాంతాలలో నివాసముండి చివరన మరలా బస్రాకు తిరిగివచ్చేశారు.

వీరి నుండి మొత్తం 40 హదీసులు ఉల్లేఖించబడినవి. వీరు హిజ్రీ శఖం 60 లేదా 64 లో బస్రాలోనే తుది శ్వాస విడిచారు, అప్పటి అమీర్ ముఆవియా కన్నా వీరు ముందు చనిపోయారు.

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. హదీసులో పేర్కొనబడిన సలాతుల్ "గదా" అనగా ఫజర్ నమాజు, ఫజర్ నమాజులో ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం వారు అరవై నుండి వంద ఆయతుల పారాయణం చేసేవారు.
2. సామూహికంగా(జమాత్) నమాజు చదివేటప్పుడు బలహీనులను దృష్టిలో ఉంచుకొని చదివించాలి, వారికి ఎటువంటి బాధ కలగ కూడదని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఉపదేశించారు.

## 66

عَنْ أَبِيْ هُرَيْرَةَ ﷺ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «تَأْكُلُ النَّارُ ابْنَ آدَمَ إِلاَّ أَثَرَ السُّجُوْدِ؛ حَرَّمَ اللَّهُ عَلَى النَّارِ أَنْ تَأْكُلَ أَثَرَ السُّجُوْدِ». (سنن ابن ماجه، رقم الحديث ٤٣٢٦، وصحيح البخاري، جزء من رقم الحديث ٧٤٣٧، وصحيح مسلم، جزء من رقم الحديث ٢٩٩ – (١٨٢)، واللفظ لابن ماجه، وصححه الألباني).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: "ఆదం సంతానమైన మనిషికి నరకాగ్ని సాష్టాంగ గుర్తులున్న చోట తప్ప అన్ని చోట్ల కాల్చుతుంది, సాష్టాంగ గుర్తులు నరకాగ్ని ద్వారా కాలకుండా అల్లాహ్ నిషేధించాడు". (సునన్ ఇబ్నె మాజా హదీసు నెంబరు 4326, సహీహ్ బుఖారీ హదీసు నెంబరు 7437, సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 299 –(182), ఈ హదీసులోని వాఖ్యాలు ఇబ్నె మాజాలోనివి, నాసిరుద్దీన్ అల్బానీ వారూ దీనిని సహీహ్'గా నిర్ధారించారు)

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. అల్లాహ్ ముందు సాష్టాంగం యొక్క ప్రాముఖ్యతను ఈ హదీసు తెలుపుతుంది, సాష్టాంగం చేయడం ద్వారా నుదుటిపై ఏర్పడే గుర్తును నరకాగ్ని కాల్చదు అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు సెలవిస్తున్నారు.
2. దైవ సంతుష్టత కోసం చేసే ఎక్కువ సాష్టాంగాల ద్వారా మనిషి స్వర్గానికి అర్హుడవుతాదని వేరొక హదీసుతో తెలుపబడింది.

## 67

عَنْ جَابِرٍ ﷺ قَالَ: كَانَ النَّبِيُّ ﷺ، إِذَا كَانَ يَوْمُ عِيدٍ، خَالَفَ الطَّرِيْقَ. (صحيح البخاري، رقم الحديث ٩٨٦).

జాబిర్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం : ఈద్ రోజున ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు సాధారణ మార్గం కాకుండా వేరే మార్గం గుండా వెళ్ళేవారు. (సహీహ్ బుఖారీ హదీసు నెంబరు 986).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఈద్ నాడు నమాజు నుండి తిరిగి వెళ్ళేటప్పుడు వేరొక మార్గం నుండి వెళ్లాలని సూచించడం జరిగింది, దైవారాధనకు వెలుతున్నప్పుడు ఆ వెళ్ళిన మార్గం కూడా ప్రళయదినాన సాక్ష్యం ఇస్తుంది కాబట్టి మరో మార్గాన్ని ఎంచుకోమని సూచించి ఉండవచ్చు.
2. విశ్వాసులు తమ ఆధిక్యాన్ని అందరికీ ప్రదర్శించడంవల్ల ఎల్లప్పుడూ నిరోధించడానికి ప్రయత్నించే అవిశ్వాసుల మనసుల్లో వీరి శక్తి గురించి భయం కలిగించడానికి కూడా ఇలా సూచించి ఉండవచ్చు.

# 68

**عَنْ عَلِيٍّ ﷺ قَالَ: قَالَ رَسُولُ اللَّهِ ﷺ: «مِفْتَاحُ الصَّلَاةِ الطُّهُورُ، وَتَحْرِيمُهَا التَّكْبِيرُ، وَتَحْلِيلُهَا التَّسْلِيمُ».** (سنن أبي داود، رقم الحديث ٦١، وجامع الترمذي، رقم الحديث ٣، وسنن ابن ماجه، رقم الحديث ٢٧٥، قَالَ الإمام الترمذي: هذا حديث بأنه: أصح شيءٍ في هذا الباب أحسن، وحسنه الألباني وصححه).

అలీ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: వదూ నమాజు యొక్క తాళంచెవి, (నమాజు ప్రారంభించడానికి) అల్లాహు అక్బర్ చెప్పగానే మిగితా పనులన్నీ నిషిద్ధమయిపోతాయి, (నమాజు ముగింపు సమయంలో) అస్సాలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహ్ అనగానే నిషిద్ధమైనవన్నీ హలాల్ అయిపోతాయి. (సునన్ అబీ దావూద్ హదీసు నెంబరు 61, జామే తిర్మిజీ హదీసు నెంబరు 3, మరియు సునన్ ఇబ్నె మాజా హదీసు నెంబరు 275, ఈ హదీసును ఇమామ్ తిర్మిజీ వారు సహీహ్, హసన్'గా పేర్కొన్నారు, నాసిరుద్దీన్ అల్బానీవారు దీనిని సహీహ్'గా నిర్ధారించారు).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఎటువంటి నమాజు అయినా వదూచేయడం తప్పనిసరి. వదూ లేనిదే ఏ నామాజూ అవ్వదు.
2. ఒక సారి అల్లాహు అక్'బర్ అని నమాజు మొదలు పెట్టిన తరువాత నమాజుకు ముందు హలాల్ ఉన్న అన్నీ హరామ్(నిషిద్ధం) అయిపోతాయి, అనగా మాట్లాడడం, తినడం, త్రాగడం వగైరా అన్ని రకాల పనులు.

# 69

**عَنْ أَبِيْ قَتَادَةَ ﷺ، أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «صِيَامُ يَوْمِ عَاشُوْرَاءَ، إِنِّيْ أَحْتَسِبُ عَلَى اللَّهِ أَنْ يُكَفِّرَ السَّنَةَ الَّتِيْ قَبْلَهُ».** (جامع الترمذي، رقم الحديث ٧٥٢، وصحيح مسلم، جزء من رقم الحديث ١٩٦– (١١٦٢)، وسنن أبي داود، جزء من رقم الحديث ٢٤٢٥، واللفظ للترمذي، ولم يحكم الإمام الترمذي هذا الحديث بشيءٍ، وصححه الألباني).

అబూ కదాదా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ఉల్లేఖించారు: ఆషూరా రోజున(ముహర్రం నెల పదవ తారీకు) ఉండే ఉపవాసానికి బదులుగా అల్లా క్రిత సంవత్సరపు పాపాలు (చిన్న

పాపాలు) మన్నిస్తాడని నేను ఆశిస్తున్నాను". (జామే తిర్మిజీ , హదీసు నెంబరు 752, సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 196- (1162), సునన్ అబూదావూద్ హదీసు నెంబరు 2425. ఈ హదీసులోని వాఖ్యాలు తిర్మిజీ లోనివి, ఈ హదీసు గురించి ఇమామ్ తిర్మిజీ ఏమీ పేర్కొనలేదు, షేక్ నాసిరుద్దీన్ అల్బానీ వారు దీనిని సహీహ్'గా నిర్ధారించారు)

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఈ హదీసులో మొహర్రం నెల పదో తారీకున ఉపవాసం ఉండాలని ప్రోత్సహించబడింది. ఈ ఒక్క ఉపవాసం కారణంగా అల్లాహ్ మన గత సంవత్సరపు పాపాలన్నీ క్షమించి వేస్తాడు. ఇక్కడ కూడా చిన్న పాపాలే క్షమించ బడతాయి, పెద్ద పెద్ద పాపాలకు పూర్తి స్థాయి ప్రశ్చాత్తాపం అవసరం.
2. మొహర్రంన 'తొమ్మిదీ పది' లేదా 'పది పడకుండు' తారీకుల్లో రెండు రోజులు ఉపవాసం ఉండాలి, ఇందులో తొమ్మిదీ పది తారీకుల్లో ఉండడం ఉత్తమం. కేవలం పదవ తారీకు మాత్రమే ఉపవాసమున్నా పరువాలేదు.
3. 'ఆషూరా' అనగా 'పడవది' అని అర్ధం, అనగా పదవ తారీకున ఉండే ఉపవాసం.

## 70

عَنْ أَبِيْ ذَرٍّ ﷺ قَالَ: قَالَ لِيَ النبيُّ ﷺ: «لاَ تَحْقِرَنَّ مِنْ الْمَعْرُوفِ شَيْئًا، وَلَوْ أَنْ تَلْقَى أَخَاكَ بِوَجْهٍ طَلْقٍ». (صحيح مسلم، رقم الحديث ١٤٤ – (٢٦٢٦)).

అబూ జర్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: "ఏ చిన్న సత్కార్యాన్ని కూడా హీనంగా చూడకండి, అది చిరునవ్వుతో ఒక సోదరుడిని పలకరించడమైనా సరే". (సహీహ్ ముస్లిం హదీసు నెంబరు, 144 –(2626)).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. తోటి వ్యక్తితో కలిసినప్పుడు చిరునవ్వుతో పలకరించాలని ఈ హదీసు చెబుతున్నది.
2. కుటుంబ సభ్యులు, బయట వారు ఎవరు కలిసినా కూడా ఎంతో ప్రేమతో, చిరునవ్వుతో, వారి మనసులను గెలుగుచుకునే విధంగా మన ప్రవర్తన ఉండాలి.

3. ఒకరితో మంచి ప్రవర్తన కలిగి ఉండడం కూడా దైవారాధన కోవలోకే వస్తుంది.

## 71

عَنْ زَيْدِ بْنِ ثَابِتٍ ﵁، أَنَّ النَّبِيَّ ﷺ، قَالَ: «**صَلاةُ الْمَرْءِ فِيْ بَيْتِهِ أَفْضَلُ مِنْ صَلاتِهِ فِيْ مَسْجِدِيْ هَذَا إِلاَّ الْمَكْتُوبَةَ**». (سنن أبي داود، رقم الحديث ١٠٤٤، وصحيح البخاري، جزء من رقم الحديث ٧٣١، واللفظ لأبي داود، وصححه الألباني).

జైద్ బిన్ సాబిత్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: "ఒక వ్యక్తి తన ఫరజ్' నమాజులు తప్ప మిగితా నమాజులు నా ఈ మసీదులో చదవడం కన్నా తన ఇంట్లో చదవడం ఉత్తమం". (సునన్ అబూ దావూద్, హదీసు నెంబరు 1044, సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 731, ఈ హదీసులోని వాఖ్యాలు అబూదావూద్'లోనివి, షేక్ నాసిరుద్దీన్ అల్బానీ వారు దీనిని సహీహ్'గా నిర్ధారించారు)

### హదీసు ఉల్లేఖకుని క్లుప్త పరిచయం :

జైద్ బిన్ సాబిత్: వీరి పూర్తి పేరు జైద్ బిన్ సాబిత్ బిన్ దహ్హాక్, వీరు అన్'సార్ యొక్క గొప్ప సహాబీల్లో ఒకరు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై అవతరించే ఖురాన్'ను వ్రాసేవారిలో వీరు కూడా ఒకరు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు తన సందేశాన్ని ఎవరైనా చక్రవర్తులకు పంపించాలని, ఉత్తరాలు పంపించాలని తలచినప్పుడు వారు సంబంధిత భాషణకు నేర్చుకోమని వీరికి ఆదేశించేవారు, ఆ ఆదేశానికి శిరసా వహించి అనతికాలంలోనే దానిని నేర్చుకొనేవారు, ఈ విధంగా జైద్ (రదియల్లాహు అన్'హు) కొన్ని భాషలను నేర్చుకున్నారు. ఉదాహరణకు: సుర్యానీ, ఫారసీ వగైరా.

జైద్ (రదియల్లాహు అన్'హు) వారు ఎంతో జ్ఞానం మరియు మేధో సంపద కలిగి మదీనా నగరంలో అత్యంత గౌరవనీయమైన వ్యక్తులలో ఒకరిగా ఉన్నారు. ఖురాన్'ను పూర్తిగా కంఠస్తం చేసుకోవడంతో పాటు, మంచి మేధావిగా కొలవబడేవారు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారితో హదీసులు ఉల్లేఖించారు, అంటే కాకుండా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి దగ్గర ఖురాన్ నేర్చుకున్నారు. ఖలీఫా ఉమర్ (రదియల్లాహు అన్'హు) వారు హజ్ చేయడానికి బయలుదేరినప్పుడు తన తన స్థానంలో వారిని కూర్చోపెట్టి వెళ్లారు

అంటే కాకుండా న్యాయమూర్తిగా కూడా నియమించి వారికి ప్రత్యేక జీతం కూడా నిర్ణయించారు.

ఖలీఫా ఉస్మాన్ (రదియల్లాహు అన్'హు) వారి హాయంలో ఖురాన్'ను వ్యాపింపజేయడంలో కీలక పాత్ర పోషించారు, వీరి ద్వారా మొత్తం 92 హదీసులు ఉల్లేఖించబడినవి, తన 56 వ యేట హిజ్రీ శఖం 45 లో వీరు గతించారు.

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. నఫిల్(ఐచ్ఛిక) నమాజులు ఇంట్లో చదవడం ఉత్తమం. దీనివల్ల ఇంటిని కూడా ఆరాధనా ప్రదేశంగా చేసినట్లవుతుంది, దానివల్ల దైవ శుభాలు కలుగుతాయి, అలాగే నలుగురి ముందు ప్రదర్శనా బుద్ధికి(రియాకారీ) లొంగ కుండా ఉండడానికి ఈ నమాజులను ఇంట్లో చదవడమే ఉత్తమం.
2. సూర్య, చంద్ర గ్రహనాల సమయంలో చదివే నఫిల్' నమాజులు మసీదులలో సామూహికంగా చదవడమే ఉత్తమమైనది.

## 72

عَنْ أَبِيْ هُرَيْرَةَ رضي الله عنه، قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «لأَنْ أَقُوْلَ: سُبْحَانَ اللهِ، وَالْحَمْدُ للهِ، وَلاَ إِلَهَ إِلاَّ اللهُ، وَاللهُ أَكْبَرُ، أَحَبُّ إِلَيَّ مِمَّا طَلَعَتْ عَلَيْهِ الشَّمْسُ». (صحيح مسلم، رقم الحديث ٣٢ - (٢٦٩٥))

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: "సుబ్'హానల్లాహి వల్'హందులిల్లాహి వాలాయిలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్" (సర్వ స్తుతులతో కూడుకున్న పరమ పవిత్రత(అన్ని రకాల బలహీనతలకు అతీతుడు) అల్లాకే చెందును, అల్లా తప్ప మరే ఆరాధ్య దైవం లేదు మరియు అల్లా అత్యున్నతుడు) అని చెప్పడం నాకు సూర్య కాంతి ప్రసరించేవాటన్నిటిలోకెల్ల అత్యంత ప్రియమైనది". (సహీహ్ ముస్లిం, హదీసు నెంబరు 32 – (2695),)

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఈ నాలుగు వాఖ్యాలు అల్లాహ్ వద్ద ఎంతో ప్రాముఖ్యం కలవి, వీటిలో అల్లాహ్ యొక్క ఔన్నత్యం గురించి తెలుపబడింది.
2. ఈ వాఖ్యాలతో అల్లాహ్ యొక్క స్మరణ చేయడం ద్వారా చాలా ఎక్కువ పుణ్యాన్ని గడించవచ్చు.

# 73

عَنْ عَبْدِاللهِ ابن مسعود ﷺ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «**لاَ تَقُوْمُ السَّاعَةُ إِلاَّ عَلَى شِرَارِ النَّاسِ**». (صحيح مسلم، رقم الحديث ١٣١ – (٢٩٤٩)).

అబ్దుల్లా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: " ప్రళయం సంభవించేటప్పుడు(ఈ భూమిపై) అత్యంత చెడ్డవారు నివాసమై ఉంటారు". (సహీహ్ ముస్లిం, హదీసు నెంబరు 131- (2949).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ప్రళయం సంభవించేటప్పుడు ఈ భూమిపై అత్యంత చెడ్డ వ్యక్తులు ఉంటారని ఈ హదీసు ద్వారా తెలుస్తున్నది, వారు అన్నిరకాల చెడు కార్యాలు కలిగి ఉంటారు.
2. ప్రళయం సంభవించేతప్పుడు విశ్వాసులేవ్వరూ బ్రతికి ఉండరు, ప్రళయం రావడానికి ముందు అల్లాహ్ ఒక చల్లటి గాలిని పంపిస్తాడు, దాని కారణంగా విశ్వాసులందరూ చనిపోతారు, ఆ తరువాత ఈ ధరణి పై అవిశ్వాసులు తప్ప విశ్వాసులు మిగిలి ఉండరు.
3. ఆ గాలి రాక ముందు వరకూ కూడా ఈ భూమి పై విశ్వాసులనేవారు ఉంటారు.

# 74

عَنْ عَبْدِاللهِ بْنِ عُمَرَ ﷺ، أَنَّ رَسُوْلَ اللهِ ﷺ قَالَ: «**الْمُسْلِمُ أَخُو الْمُسْلِمِ لاَ يَظْلِمُهُ وَلاَ يُسْلِمُهُ، وَمَنْ كَانَ فِيْ حَاجَةِ أَخِيْهِ، كَانَ اللهُ فِيْ حَاجَتِهِ**». (صحيح البخاري، رقم الحديث ٦٩٥١، وصحيح مسلم، رقم الحديث ٥٨– (٢٥٨٠)، واللفظ للبخاري).

ఒక ముస్లిము తన తోటి ముస్లిముకు సోదరుడు. అతడిపై దౌర్జన్యం చేయడం, అణచడం వంటివి చేయడు, ఎవరైతే తన తోటి సహోదరుడి సహాయంలో ఉంటాడో అల్లాహ్ కూడా అతని సహాయంలో ఉంటాడు. (సహీహ్ బుఖారీ హదీసు నెంబరు 6951, సహీహ్ ముస్లిం హదీసు నెంబరు హదీసు నెంబరు 58 – (2580). ఈ హదీసులోని పదాలు బుఖారీ లోనివి).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఒక విశ్వాసి అయిన ముస్లిము మరో ముస్లిము పై దౌర్జన్యం చేయడం, బాధించడం తగదు, అయినంత మేరా తోటి ముస్లిమును ఆదుకోవడానికి, సహాయం చేయడానికి ప్రయత్నించాలి.
2. ఒకరినొకరు మనస్సులను గాయ పరచుకోవడం అనేది అల్లాకు ఆగ్రహం కలిగించే విషయం.

# 75

عَنْ أَبِيْ سَعِيْدٍ الْخُدْرِيِّ ﷺ قَالَ سَمِعْتُ رَسُوْلَ اللّٰهِ ﷺ يَقُوْلُ: «**خَيْرُ الْمَجَالِسِ أَوْسَعُهَا**». (سنن أبي داود، رقم الحديث ٤٨٢٠، وصححه الألباني).

అబూ సయీద్ ఖుద్రీ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ఉపదేశించడం నేను విన్నాను: "(ఏదైనా) సమావేశానికి విశాలమైన ప్రదేశం ఉత్తమం". (సునన్ అబూ దావూద్, హదీసు నెంబరు 4820, షేక్ నాసిరుద్దీన్ అల్బానీ వారు ఈ హదీసును సహీహ్'గా నిర్ధారించారు)

### హదీసును ఉల్లేఖించిన వారి పరిచయము:

అబూ సయీద్ ఖుద్రీ: వీరి పూర్తి పేరు , సాద్ బిన్ మాలిక్ బిన్ సనాన్ అల్ అన్సారి అల్ ఖజ్'రజీ. ప్రముఖులైన మరియు విద్వాంసులైన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) అనుచరుల్లో ఒకరు. వీరు పాల్గొన్న మొదటి ధర్మ యుద్ధం 'ఖన్ దక్', ప్రవక్త (స)వారితో కలసి 12 యుద్ధాలలో పాల్గొన్నారు, హదీసు పుస్తకాలలో వీరి ద్వారా 1170 ప్రవచనాలు ఉల్లెఖించబడ్డాయి.

తన 86 వ ఏట హిజ్రీ శఖం 74 లో మరణించిన పిదప జన్నతుల్ బకీలో ఖననం చేయబడ్డారు.

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఏదైనా పనిమీద నలుగురు కూర్చొని మాట్లాడుకునేటప్పుడు ప్రదేశం విశాలంగా ఉండేటట్లు చూసుకోవాలి, దీనివల్ల ఒకరి నుండి మరొకరికి ఇబ్బంది కలుగకుండా ఉంటుంది.
2. ప్రదేశం ఇరుకుగా ఉంటే అక్కడి ఇబ్బందుల వల్ల ఒకరినుండి మరొకరికి

ఇబ్బంది లేదా ఇతర కారణాల వల్ల మనస్పర్ధాలు కలిగే అవకాశం కూడా ఉండవచ్చు.

## 76

عَنْ عَائِشَةَ ﷺ أَنَّ رَسُوْلَ اللهِ ﷺ كَانَ يَقُولُ فِيْ رُكُوْعِهِ و سُجُوْدِهِ: «سُبُّوْحٌ قُدُّوْسٌ، رَبُّ الْمَلَائِكَةِ وَالرُّوحِ». (صحيح مسلم، رقم الحديث ٢٢٣ - (٤٨٧)).

ఆయెషా (రదియల్లాహు అన్'హ) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు రుకూ మరియు సజ్దాలో ఈ దుఆ చదివేవారు "సుబ్బూహున్ ఖుద్దూసున్ రబ్బుల్ మలాయికతి వర్రూహ్ ". (అత్యంత దివ్యమైనవాడు, అత్యంత పరిశుద్ధుడు, దైవదూతలకు మరియు ఆత్మ(జిబ్రఈల్ అలైహిస్సలాం) కు ప్రభువు). (సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 223-(487) ).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఈ దుఆను కూడా ప్రవక్తవారు రుకూలో చదివారు కాబట్టి తరచుగా ఈ దుఆ కూడా రుకూలో చదువుతూ ఉండాలి.
2. ఈ హదీసులో పేర్కొనబడిన 'రూహ్' అంటే దాని సాధారణ అర్థం 'ఆత్మ'. అయితే జీబ్రఈల్ అలైహిస్సలాంను కూడా రూహ్ అనే నామంతో పిలవబడింది, ఈ హదీసులో రూహ్ అంటే జీబ్రఈల్ అలైహిస్సలాం అయి ఉండవచ్చు ఎందుకంటే ఈ పేరుతో వీరి ప్రస్తావన మలాయికాతో (దైవదూతలు)తో కలసి వస్తూ ఉంటుంది. సూరా కద్ర్ లో ఇలా ప్రస్తావించబడింది " తనజ్జలుల్ మలాయికతు వర్రూహు బి ఇజ్'ని రబ్బిహిమ్ మిన్' కుల్లి అమ్ర్". (ఆ రాత్రియందు దైవ దూతలు, ఆత్మ(జిబ్రయీల్) తమ ప్రభువు ఉత్తర్వుపై సమస్త విషయాల (నిర్వహణ) నిమిత్తం (దివి నుండి భువికి)దిగి వస్తారు).
3. నమాజులోని రుకూ స్థితిలో అల్లాహ్ యొక్క ఔన్నత్యాన్ని తలచడం మరియు సజ్దాలో స్మరణంతోపాటు దుఆ చేయడం ఉత్తమం.

## 77

عَنْ أَبِيْ هُرَيْرَةَ ﷺ أَنَّ رَسُوْلَ اللهِ ﷺ قَالَ: «مَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الْآخِرِ؛ فَلْيَقُلْ: خَيْرًا أَوْ لِيَصْمُتْ، وَمَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الْآخِرِ؛ فَلَا يُؤْذِ جَارَهُ، وَمَنْ كَانَ يُؤْمِنُ بِاللّٰهِ وَالْيَوْمِ الْآخِرِ؛

فَلْيُكْرِمْ ضَيْفَهُ». (صحيح البخاري، رقم الحديث ٦٤٧٥، وصحيح مسلم، رقم الحديث ٧٤- (٤٧)، واللفظ للبخاري).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు, ఎవరైతే అల్లాహ్ మరియు ప్రళయదినం పై విశ్వాసముంచుతారో వారు ఏమైనా మాట్లాడితే మంచే మాట్లాడాలి లేకుంటే మౌనంగా ఉండాలి. ఎవరైతే అల్లాహ్ మరియు ప్రళయదినం పై విశ్వాసముంచుతారో వారు తమ పొరుగువారిని బాధించ కూడదు, ఎవరైతే అల్లాహ్ మరియు ప్రళయదినం పై విశ్వాసముంచుతారో వారు తమ ఇంట వచ్చిన అతిధిని గౌరవించాలి". (సహీహ్ బుఖారీ హదీసు నెంబరు 6475, సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 74-(47), ఈ హదీసులోని పదాలు బుఖారీలోనివి).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. కేవలం మంచిని మాత్రమే మాట్లాడాలని, అయినంత మేరా ఇతరులకు తోడ్పాటుగా ఉండాలని ఈ హదీసు తెలుపుతున్నది.
2. అల్లా మరియు ప్రళయదినం పై విశ్వాసం మంచి కార్యాలన్నిటికీ పునాదివంటిది. దైవ సంతుష్టత మరియు ప్రళయ దినాన మంచి ఫలితం పొందడానికి సత్కార్యాలు చేయాలి.
3. పొరుగువారితో మంచి సంబందాలు కలిగిఉండాలని, ఎల్లప్పుడూ సహకారానికి సిద్ధంగా ఉండాలని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు చాలా నొక్కి చెబుతుండేవారు. తమ పొరుగువారితో ఎల్లపుడూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఇస్లాం విశ్వాసులకు ఆదేశిస్తుంది.
4. పొరుగువారితో మంచి సంబందాలు, సహాయ సహకారాల గురించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎంత సీరియస్'గా ఉండేవారంటే ఒక సహాబీ మాటల్లో చెప్పాలంటే "బహుశా ఏదో ఒక నాడు పొరుగువారికి కూడా ఆస్తి హక్కు కల్పిస్తారేమోనాన్న అనుమానం కలిగేది."
5. ఎందుకంటే సామాజిక సంబందాలు చాలావరకు దీని మీదే ఆధారపడి ఉంటాయి.
6. అతిధుల పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండడం అనేది విశ్వాస సంబందిత విషయం, అతిధులను విలువివ్వడం ఎప్పుడూ మరువకూడదు.
7. మాటను అదుపులో ఉంచుకోవడం, పొరుగువారితో మంచి సంబంధాలు

కలిగి ఉండడం మరియు అతిథుల పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండడం ఇస్లామీయ విశ్వాసంలో ఒక భాగం.

# 78

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ عَنِ النَّبِيِّ ﷺ أَنَّهُ قَالَ: «**لاَ يُلْدَغُ الْمُؤْمِنُ مِنْ جُحْرٍ وَاحِدٍ مَرَّتَيْنِ**». (صحيح البخاري، رقم الحديث ٦١٣٣، وصحيح مسلم، رقم الحديث ٦٣- (٢٩٩٨)، واللفظ للبخاري).

అబూ హురైరా (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ఉపదేశించారు: "ఒక విశ్వాసి ఒకే రంధ్రం(పాము, తేలు వంటి విషతుల్యమైన జీవులు ఉండే పుట్ట) నుండి రెండు సార్లు కాటువేయబడడు". (సహీహ్ బుఖారీ హదీసు నెంబరు, 6133, సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 63-(2998), ఈ హదీసులోని వాఖ్యాలు బుఖారీకు చెందినవి).

## ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. విశ్వాసి ఎప్పుడూ ముందుచూపుతో, దార్శనికంతో ఉండాలని ఈ హదీసు తెలుపుతున్నది. మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలి.
2. మాటిమాటికి మోసపోయే పరిస్తితి తలెత్తనీయకూడదు.
3. చేసే ప్రతిపనిలో తెలివితేటలు, వివేకం ఉపయోగించాలి.

# 79

عَنْ أُسَامَةَ بْنِ زَيْدٍ ﷺ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «**مَنْ صُنِعَ إِلَيْهِ مَعْرُوْفٌ؛ فَقَالَ لِفَاعِلِه: جَزَاكَ اللهُ خَيْرًا؛ فَقَدْ أَبْلَغَ فِي الثَّنَاءِ**». (جامع الترمذي، رقم الحديث ٢٠٣٥، قال الإمام الترمذي عن هذا الحديث بأنه: حسن جيد غريب، وصححه الألباني).

ఉసామా బిన్ జైద్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ప్రవచించారు: "తనపట్ల మేలుచేసిన వానికి 'జజాకల్లాహు ఖైర్' (అల్లాహ్ నీకు మంచి ప్రతిఫలం నొసంగుగాక) అని చెప్పడం అతని కోసం అత్యుత్తమ ప్రశంస అవుతుంది". (జామే తిర్మిజీ, హదీసు నెంబరు 2035. ఈ హదీసు గురించి ఇమామ్ తిర్మిజీ వారు హసన్,జయ్యిద్,గరీబ్ అన్నారు, షేక్ నాసిరుద్దీన్ అల్బానీ వారు దీనిని సహీహ్'గా నిర్ధారించారు).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. మీకు ఎవరైనా ఏదైనా మేలు చేస్తే అతనికి మీరు ఇచ్చే అత్యంత విలువైన బదులు ఏమిటంటే "జజాకల్లాహు ఖైర్"(అల్లా మీకు అత్యంత మంచి ప్రతిఫలం నోసంగుగాక) అని అనడం.
2. ఇలా చెప్పడం కృతజ్ఞత యొక్క అత్యున్నత స్థితి అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు సెలవిచ్చారు..
3. ఇది కేవలం కృతజ్ఞత మాత్రమే కాదు ఇది మీరు అతని కోసం చేస్తున్న దుఆ (వేడుకోలు) కూడా అవుతుంది.
4. మీరు ఇవ్వగలిగే బదులు కన్నా అల్లాహ్'తో మీ వేడుకోలు ద్వారా ఇన్'షాఅల్లా వారికి అందేదీ అత్యున్నతంగా ఉంటుంది. ఉదాహరణకు ఒక పెద్ద ధనికుడు మీకు ధన సాయం చేస్తే తిరిగి మీరు అతనికి సరిపడా ఉన్నతమైన బదులు బహుశా ఇవ్వలేరు, అల్లా మాత్రమే అతనికి సరిపడా బదులు ఇవ్వగలడు.

## 80

عَنْ عَبْدِاللهِ بْنِ عُمَرَ ﵄، قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «**يَا أَيُّهَا النَّاسُ تُوْبُوْا إِلَى اللهِ؛ فَإِنِّيْ أَتُوْبُ فِي الْيَوْمِ إِلَيْهِ مِائَةَ مَرَّةٍ**». (صحيح مسلم، رقم الحديث ٤٢ – (٢٧٠٢)).

అబ్దుల్లా బిన్ ఉమర్ (రదియల్లాహు అన్'హు) వారి ఉల్లేఖనం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా ఉపదేశించారు: "ఓ జనులారా అల్లాహ్ వైపు ప్రశ్చాత్తాప భావంతో మరలండి, నేను ఒక రోజులో అతనికి వంద సార్లు క్షమాపణ వేడుకుంటాను". (సహీహ్ ముస్లిం హదీసు నెంబరు 42-(2702)).

### ఈ హదీసు యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. ఇస్లాంలో ప్రశ్చాత్తాపం(తౌబా) అనేది చాలా కీలకమైనది, అల్లాహ్'కు మనం చేసే ఆరాధనలలో అల్లాకు ఇష్టమైన వాటిలో ఈ ప్రశ్చాత్తాపం కూడా ఒకటి, కావున తప్పు జరిగినప్పుడు ప్రశ్చాత్తాప పడడం తప్పనిసరి.
2. తౌబా పాపాలను కడిగివేస్తుంది, మనస్సును పరిశుద్ధపరుస్తుంది, అల్లా అభీష్టాన్ని బట్టి పాపాలుకూడా పుణ్యాలుగా మార్చబడతాయి.
3. ఎవరూకూడా అల్లాహ్ యొక్క కరుణా, కటాక్షాల విషయంలో నిరాశ

చెందకూడదు, స్వచ్ఛమైన సంకల్పంతో చేసిన తౌబాను అల్లాహ్ తప్పకుండా స్వీకరిస్తాడు.

4. పాపాలు ఎన్ని ఉన్నా కూడా అల్లాహ్ ముందు ప్రశ్చాత్తాప పొడడానికి వెనుకాడకూడదు, ఈ తౌబా అనేది అల్లాహ్ వద్ద అంగీకరింపబడాలంటే దానికి కొన్ని షరతులున్నాయి.

6. అల్లాహ్ యొక్క సంతుష్ఠత పొందడానికే మాత్రమే తౌబా చేయాలి.

7. దైవ వ్యతిరేఖ కార్యాలను పూర్తిగా విడనాడాలి.

8. చేసిన తప్పులపై బాధ కలిగి ఉండాలి.

9. మరలా ఆ తప్పు జరగకూడదనే ధృఢ సంకల్పం కలిగి ఉండాలి.

10. మానవ హక్కుల ఉల్లంఘున జరిగి ఉంటే ఆ హక్కులను తిరిగి ఇవ్వగలిగితే వెంటనే ఇవ్వాలి, ఇవ్వలేని పరిస్తితి ఉంటే వారిని క్షమాపణ కోరాలి. ఎందుకంటే అల్లాహ్ హక్కులను ఉల్లంఘిస్తే బహుశా అతను క్షమించవచ్చు, కానీ మనుషుల హక్కుల విషయంలో వారు క్షమించనతవరకూ అల్లా కూడా క్షమించడు.

11. ప్రశ్చాత్తాపం అనేది సూర్యుడు పడమర నుండి ఉదయించక ముందే (ప్రళయం రాకముందు) మరియు మరణ సంకేతాలు మొదలవక మునుపే జరగాలి.

సర్వ మంచి కార్యాలు అల్లాహ్ ద్వారానే పూర్తి అవుతాయి

అల్'హందులిల్లాహ్

IslamHouse.com

IslamHouseTe Telugu.IslamHouse/ islamhouse.com/te/

islamhousete/ IslamHouseTe/

For more details visit
www.GuideToIslam.com

GUIDE TO ISLAM

contact us :Books@guidetoislam.com

Guidetolslam.org Guidetoislam1 Guidetoislam www.Guidetoislam.com

جمعية الدعوة والإرشاد وتوعية الجاليات بالربوة


هاتف : ٠٠٩٦٦١١٤٤٥٤٩٠٠+ فاكس : ٠٠٩٦٦١١٤٩٧٠١٢٦+ ص ب : ٢٩٤٦٥ الرياض : ١١٤٥٧

P.O.BOX 29465 RIYADH 11457 TEL: +966 11 4454900 FAX: +966 11 4970126

OFFICERABWAH

# 80 హదీసుల వివరణ మరియు హదీసు ఉల్లేఖకుల క్లుప్త పరిచయం

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఎనభై హదీసులు కలిగిన ఈ పుస్తకంలో విశ్వాసాలు, ఆదేశాలు, నైతికత తదితర అంశాలపై హదీసులు పొందుపరచబడినవి. ప్రతి హదీసు యొక్క ప్రయోజనాలు కూడా ఇందులో వివరించడం దీని ప్రత్యేకత.




IslamHouse.com
Osoul Center
www.osoulcenter.com